www.peoplesnews.in

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 250 గురువారం, జూన్ 04, 2026 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

# తెలంగాణ, తూరంగియా మధ్య కీలక ఒప్పందం

## - టెక్నాలజీ తదితర రంగాల్లో పరస్పర సహకారం





## - యువతలో నైపుణ్యాలను తీర్చిదిద్దాలన్న సిఎం రేవంత్

**హైదరాబాద్,జూన్ 03 :** తెలంగాణ, జర్మనీలోని తూరంగియా రాష్ట్రాల మధ్య కీలక ఒప్పందం కుదిరింది. టెక్నాలజీ, నైపుణ్యాభివృద్ధి, స్టార్టప్‌లు, లైఫ్ సైన్సెస్ రంగాల్లో పరస్పర సహకారం కోసం తెలంగాణ ప్రభుత్వం, థురింగియా రాష్ట్ర ప్రభుత్వం మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. జర్మనీ తురింగియా రాష్ట్ర సీఎం మారియో వోయిట్ నేతృత్వంలోని ఉన్నతస్థాయి ప్రతినిధి బృందం హైదరాబాద్‌లో సీఎం ఎ. రేవంత్ రెడ్డితో బుధవారం ప్రత్యేకంగా సమావేశం కాగా, ఈ భేటీలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖల దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, కార్మిక శాఖ మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... ప్రపంచవ్యాప్తంగా ఉపాధి రంగంలో మిగతా2లో...




# హైదరాబాద్‌లో మా ఇంటికి కూడా వెళ్లకూడదా..?

## తెలంగాణలో పోటీచేసేది అక్కడి భూమి పుత్రులే

## పవన్ కళ్యాణ్ మరోమారు స్పష్టీకరణ

**అమరావతి,జూన్ 03 :** మా ఇల్లు ఉన్న తెలంగాణకు నేను వెళ్లకూడదా అని జనసేన అధినేత పవన్ కల్యాణ్ నిలదీశారు. అమరావతిలో మాట్లాడిన సందర్భంలో పవన్ ఈ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ జనసేన నేతలు పోరుపెడితే అక్కడికి వెళ్లానని.. పుష్కర కాలం తర్వాత కూడా అంత ద్వేషం ఊహించలేదని జనసేన అధినేత వాపోయారు. తాను తెలంగాణ ప్రజలను ఉద్దేశించి చెడుగా మాట్లాడ లేదని, తెలంగాణ ముమ్మాటికీ ఆ ప్రాంత భూమిపుత్రులదేనని పవన్ స్పష్టం చేశారు. దేశంలో బతకడం మన హక్కు అని, కాలరాసే హక్కు ఎవరికీ లేదని చెప్పుకొచ్చారు. 2014 నుంచి 2024 వరకు ఎంతమంది తెలంగాణ కాంట్రాక్టర్లు ఏపీకి రాలేదని పవన్ ప్రశ్నించారు. కేటీఆర్ తనకు సోదరుడు లాంటివారని పవన్ కల్యాణ్ తెలిపారు. ఏపీ నుంచి వెళ్లి తెలంగాణలో ఎవరూ పోటీ చేయడం లేదని.. జనసేనలోని తెలంగాణ భూమిపుత్రులే అక్కడ పోటీ చేస్తామంటున్నారని -పవన్ కల్యాణ్ చెప్పారు. విభజించుకుంటూ వెళ్తే ఎక్కడికి మిగతా2లో...




# అత్యధిక కాలం ప్రధానిగా మోడీ

## - నెహ్రూ రికార్డుకు మోడీ బ్రేక్

**న్యూఢిల్లీ,జూన్ 03 :** నరేంద్ర మోదీ దేశ ప్రధానిగా సరికొత్త రికార్డు సృష్టించబోతున్నారు. ఈ నెల 10న ఇండియాకు అత్యధిక కాలం పని చేసిన ప్రధానిగా నిలవబోతున్నారు. అది కూడా ఎన్నికల్లో గెలిచి, అత్యధిక రోజులు ప్రధానిగా కొనసాగిన జవహర్ లాల్ నెహ్రూను దాటేయబోతున్నారు. దేశ తొలి ప్రధాని నెహ్రూ మే 13, 1952న పదవీ బాధ్యతలు చేపట్టారు. మే 27, 1964న ఆయన మరణించేవరకు ప్రధానిగానే ఉన్నారు. అలా మొత్తం 4,398 రోజులు ప్రధానిగా కొనసాగారు. ఇంతకాలం పదిలంగా ఉన్న ఈ రికార్డును మోదీ జూన్ 10న చెరిపేయబోతున్నారు. ఈ నెల 10తో మోదీ ప్రధానిగా 4,399 రోజులు పూర్తి చేసుకుంటారు. మోదీ మొదటిసారిగా మే 26, 2014న ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. అప్పటినుంచి ఇప్పటివరకు మిగతా2లో...

# ఢిల్లీ హోటల్‌లో ఘోర అగ్నిప్రమాదం

## - 21మంది దుర్మరణం చెందినట్లు గుర్తింపు
## - ప్రమాద ఘటనపై ప్రధాని మోడీ దిగ్భ్రాంతి



**న్యూఢిల్లీ,జూన్ 03 :**దేశ రాజధాని ఢిల్లీలోని ఓ హోటల్‌లో ఘోర అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. అగ్నిప్రమాదం కారణంగా 21 మంది చనిపోగా.. 20 మందికిపైగా తీవ్రంగా మిగతా2లో...

# ఆన్‌లైన్ బెట్టింగ్‌కు రాజ్యాంగ రక్షణ లేదు

## - సుప్రీంకోర్టు ధర్మాసనం స్పష్టీకరణ



**న్యూఢిల్లీ,జూన్ 03 :**ఆన్‌లైన్ బెట్టింగ్ అనేది నైపుణ్యానికి సంబంధించిన ఆట అయినప్పటికీ దానికి రాజ్యాంగ రక్షణ ఉండబోదని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. వివిధ క్రీడలపై ఆన్‌లైన్ బెట్టింగ్‌లను నిషేధిస్తూ మిగతా2లో...

# పలు జిల్లాల్లో మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం

## తెలంగాణకు వాతావరణ శాఖ వర్ష హెచ్చరిక

## ఆరెంజ్ అలర్ట్ జారీ చేసిన అధికారులు




## తెలంగాణ ఏర్పాటుపై

# ఎందుకీ అక్కసు

- రాష్ట్ర ఏర్పాటుతో 11 రోజులు అన్నం తినలేదన్నావ్
- మా ఇంటికి వస్తే సోదరుడిగా ఆదరిస్తా..బిర్యానీ పెడతా...
- మా సచివాలయంలో వేలు పెడతానంటే ఊరుకుంటామా...
- పవన్ కళ్యాణ్‌కు కెటిఆర్ ఘాటు హెచ్చరిక




**హైదరాబాద్,జూన్ 03:** తెలంగాణ కచ్చితంగా ఇక్కడి భూమి పుత్రుల జాగీరే అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. ఏపీ డిప్యూటీ సీఎంగా పవన్‌ను గౌరవిస్తామని.. సోదరుడిగా ఇంటికి వస్తే.. హైదరాబాద్ బిర్యానీ పెడతామన్నారు. అంతే కానీ.. తమ సచివాల యంలో కూర్చుంటామంటే కుదరదన్నారు. ఈ మేరకు ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు కేటీఆర్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చా రు. బుధవారం సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో కేటీఆ ర్ మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణలో జనసేన కొత్తగా చేసేదేముందని కేటీఆర్ అన్నా రు. దేశభక్తి గురించి పాఠాలు నేర్చుకోవాల్సిన అవసరం తమకు లేదన్నారు. మిగతా2లో...

# నైజీరియా యువతకు శిక్షణ

## - రాష్ట్ర విత్తన రంగం ఉపకరిస్తుందన్న తుమ్మల

వివరాలు 2లో



# తెలంగాణలో భూముల విలువల్లో సవరణ

## జూన్ 5నుంచి అమల్లోకి రానున్న ఆదేశాలు

## మార్కెట్ రేట్ల మేరకు సవరణలు చేశామన్న పొంగులేటి

**హైదరాబాద్,జూన్ 03 :** తెలంగాణ ప్రభుత్వం భూములు, ప్లాట్లు, ప్లాట్ల మార్కెట్ విలువల సవరణకు ఆమోదం తెలిపింది. కొత్త మార్కెట్ విలువలు ఈ నెల 5వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా అమల్లోకి రానున్నాయి. క్షేత్రస్థాయి అధ్యయనం, మార్కెట్ ధరలు, రిజిస్ట్రేషన్ల ధోరణి, డిమాండ్ వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. రాష్ట్రంలోని 144 సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిలో భూముల మార్కెట్ విలువలు పెరిగాయి. ఔటర్ రింగ్ రోడ్ , రీజినల్ రింగ్ రోడ్ , అభివృద్ధి కారిడార్లు వంటి ప్రాజెక్టుల ప్రభావాన్ని కూడా ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుంది. మిగతా2లో...

# కర్నాటక సిఎంగా డికె ప్రమాణం

- ఉపముఖ్యమంత్రిగా జి. పరమేశ్వర్
- మొత్తం 13 మంది మంత్రుల ప్రమాణం
- సిద్దరామయ్య, ఖర్గేల తనయులకు కేబినేట్‌లో చోటు
- కార్యక్రమానికి హాజరైన రాహుల్, ఖర్గే, వేణుగోపాల్ , రేవంత్ రెడ్డి



**బెంగళూరు,జూన్ 03 :** కర్ణాటక ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ సీనియర్ నేత డీకే శివకుమార్ ప్రమాణస్వీకారం చేశారు. లోక్‌భవన్‌లో బుధవారం సాయంత్రం 4.05 గంటలకు ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. డీకే శివకుమార్‌తో గవర్నర్ తావర్‌చంద్ గెహ్లాట్ ప్రమాణస్వీకారం చేయించారు. ఆయనతో పాటు మరో 13 మంది ఎమ్మెల్యేలు మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. సిద్ధరామయ్య ప్రభుత్వంలో హోం మంత్రిగా ఉన్న జి.పరమేశ్వర కర్ణాటక ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. రాజ్యాంగం మినీబుక్‌ను చేతబట్టి డీకే ప్రమాణస్వీకారం చేశారు. అంతకుముందు వేదికపై నుంచి ప్రజలకు సాష్టాంగ నమస్కారం చేశారు. తన సీనియర్ అయిన సిద్ధరామయ్యను వేదికపైనే డీకే సత్కరించారు.జి. పరమేశ్వర ఉప ముఖ్యమంత్రిగా, మరో 12 మంది మంత్రులుగా ప్రమాణం చేశారు. మిగతా2లో...

## కర్నాటక సిఎంగా డికె ప్రమాణం

(మొదటి పేజీ తరువాయి)

మాజీ సీఎం సిద్ధరామయ్య కుమారుడు యతీంద్ర, కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తనయుడు ప్రియాంక్ ఖర్గేకు మంత్రివర్గంలో చోటుదక్కింది. డీకే శివకుమార్ క్యాబినెట్ మంత్రులు 13 మంది చేత గవర్నర్ గెహ్లాట్ తావర్‌చందర్ గెహ్లాట్ ప్రమాణస్వీకారం చేయించారు. వీరిలో కేజీ జార్జ్, జి.పరమేశ్వర, రామలింగా రెడ్డి, కృష్ణ బైరే గౌడ, యూటీ ఖాదెర్, ఎంబీ పాటిల్, సతీశ్ జార్కిహోళి, ప్రియాంక ఖర్గే, యతీంద్ర సిద్ధరామ్యయ, లక్ష్మీ హెబ్బాల్కర్ ఉన్నారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, ఆపద్ధర్మ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు వీడీ సతీశన్, ఎ.రేవంత్ రెడ్డి, సుఖ్వీందర్ సింగ్ సుఖు, డీకే శివకుమార్ భార్య ఉషా శివకుమార్, కుమార్తె, పలువురు ఆధ్యాత్మిక నేతలు, విద్యార్థి, పౌరకార్మిక, రైతు ప్రతినిధులు, దళిత నేతలు, కన్నడ కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ, తూరంగియా మధ్య కీలక ఒప్పందం

(మొదటి పేజీ తరువాయి)

భారీ మార్పులు చోటుచేసుకుంటున్నాయని... ముఖ్యంగా ఏఐ ప్రభావంతో సంప్రదాయ ఉద్యోగాల స్థానంలో కొత్త అవకాశాలు వస్తున్నాయని అన్నారు. జర్మనీ, జపాన్, దక్షిణ కొరియా వంటి దేశాలకు అవసరమైన నైపుణ్యాలతో తెలంగాణ యువతను తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. అందుకోసం యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు(ఏటీసీలు), పాలిటెక్నిక్ కళాశాలల్లో బోధన విధానాలను మార్చేందుకు తురింగియా సహకారం కావాలని కోరారు. సీఎం రేవంత్వ్యాఖ్యలకు స్పందించిన... తురింగియా సీఎం మారియో వోయిట్... తెలంగాణ అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు రూపొందించేందుకు తమ పరిశ్రమలు, విద్యాసంస్థలు సంసిద్ధంగా ఉన్నాయని తెలిపారు. జర్మనీలో పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు ఏమిటో గుర్తించి, వాటికి అనుగుణంగా తెలంగాణ యువతకు శిక్షణ ఇవ్వాల్సిన అవసరం ఉందని చెప్పారు. తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ (టామ్‌కామ్) ద్వారా ఇప్పటికే జర్మన్ భాషా శిక్షణ కార్యక్రమాలు విజయవంతంగా సాగుతున్నాయని తెలిపారు. అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లలో యువతకు అత్యాధునిక నైపుణ్యాలు అందిస్తున్నామని, తురింగియా ప్రతినిధులు ఈ కార్యక్రమాలను ప్రత్యేకంగా వెళ్లి పరిశీలించవచ్చని సూచించారు. పెట్టుబడులు, సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి రంగాల్లో తెలంగాణకు కొత్త అవకాశాలు అందజేయనున్న ఈ ఒప్పందం రాష్ట్ర యువతకు అంతర్జాతీయ స్థాయి అవకాశాలను అందించే దిశగా కీలక అడుగుగా మారనుందని... సీఎం రేవంత్ నాయకత్వంలో తెలంగాణ ప్రపంచ పెట్టుబడిదారుల దృష్టిని ఆకర్షిస్తుండగా, జర్మనీ వంటి అభివృద్ధి చెందిన దేశాల రాష్ట్రాలు తెలంగాణతో భాగస్వామ్యం కోసం ముందుకు రావడం రాష్ట్ర ప్రతిష్టను మరింత పెంచిందనే అభిప్రాయం వ్యక్తమవుతోందని అన్నారు. తురింగియా సీఎం మాట్లాడుతూ సెమీకండక్టర్ రంగానికి చెందిన జర్మన్ కంపెనీల ప్రత్యేక బృందాన్ని తెలంగాణకు పంపేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఇక్కడి అవకాశాలను పరిశీలించి పెట్టుబడులపై చర్చలు జరుపుతామన్నారు. అయితే, ఈ ప్రతిపాదనను మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్వాగతిస్తూ ఇప్పటికే హైదరాబాద్‌లో అనేక అంతర్జాతీయ సెమీ కండక్టర్ కంపెనీలు కార్యకలాపాలు నిర్వహిస్తున్నా యని చెప్పారు. త్వరలోనే తయారీ రంగంలో కూడా తెలంగాణ ముందంజలో నిలుస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రగతిశీల పనులను జర్మనీ ప్రతినిధులు ప్రశంసించారు. ఈ సమావేశంలో తురింగియా సీఎం మారియో వోయిట్ తెలంగాణను భారతదేశంలో అభివృద్ధి, ఆవిష్కరణలకు కేంద్రబిం దువుగా అభివర్ణించారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రకటిం చిన 'తెలంగాణ రైజింగ్ – 2047' విజన్‌పై ప్రశంసల వర్షం కురిపించారు. తెలంగాణ సాధించిన అభివృద్ధి ప్రత్యేకమైనదిగా వ్యాఖ్యానించారు. భారత–జర్మనీ సంబంధాల్లో తెలంగాణకు ప్రత్యేక స్థానం ఉందని... ఇంతటి వృద్ధి సాధించిన రాష్ట్రంతో భాగస్వామ్యం కావడం తమకు గౌరవంగా ఉందని వివరించారు. రెండు ప్రాంతాలకు ప్రయోజనం చేకూరేలా కలిసి పనిచేయాలని ఆకాంక్షిస్తున్నానని అన్నారు.

## తెలంగాణ ఏర్పాటుపై ఎందుకీ అక్కసు

(మొదటి పేజీ తరువాయి)

పవన్ మీటింగ్‌ను అడ్డుకున్నది కాంగ్రెస్ ప్రభుత్వం' అని తెలిపారు. తెలంగాణకు దిక్సూచి కేసీఆర్ అని.. వేరే ఎవరూ అవసరం లేదన్నారు. 'పవన్ కళ్యాణ్.. మీరు ఇక్కడకి రండి.. మీ కుటుంబాలు, వ్యాపారాలు ఇక్కడే ఉన్నాయి. ప్రాంతాలుగా విడిపోయినా.. ప్రజలుగా కలిసి ఉండాలని కోరుకున్నాం. ప్రాంతీయవాదం ఉగ్రవాదంతో సమానమని పవన్ అన్నారు. మద్రాసు నుంచి ఆంధ్ర వేరు పడాలని పొట్టి శ్రీరాములు పోరాడారు. అది కూడా ప్రాంతీయవాదమే అంటారా? మోదీ తన ప్రాంతీయవాదంతో.. తెలంగాణకు వచ్చిన పరిశ్రమలను తరలించుకుపోతున్నారు. జాతీయవాదం ముసుగులో ఆర్థిక పాంత్రీయవాదం చేయటం సరైందేనా? దీనికి పవన్ కల్యాణ్ సమాధానం చెప్తారా' అని కేటీఆర్ ప్రశ్నించారు. వందల మంది బలిదానాల రక్తంతో తడిసిన నేల తెలంగాణ అని మాజీ మంత్రి అన్నారు. ఒకటికి రెండు సార్లు ఆలోచించి పవన్ మాట్లాడాలని హితవు పలికారు. ఈ దేశంలో ఎవరైనా ఎక్కడైనా పోటీ చేయొచ్చని తెలిపారు. ఎక్కడైతే పోటీ చేయాలను కుంటున్నారో ఆ ప్రాంత ప్రజల మనోభావాలు తెలుసుకోవాలని కేటీఆర్ సూచించారు. పోరాటాలు, త్యాగాలు, బలిదానాలతో తెలంగాణ సాకారమైందని కేటీఆర్ అన్నారు. 1956లో బలవంతంగా ఆంధ్ర, తెలంగాణను కలిపింది కాంగ్రెస్ అని విమర్శించారు. 1969 ఉద్యమంలో 379 మంది ప్రాణాలను బలిగొన్నది కాంగ్రెస్సే అని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమాలను కర్కశంగా అణిచివేసింది కాంగ్రెస్ అని విరుచుకుపడ్డారు. మలిదశ ఉద్యమంలో వేలాది మంది ప్రాణాలను బలిగొన్నది కాంగ్రెస్సే అని అన్నారు. తెలంగాణ కథలో నెంబర్ వన్ విలన్ కాంగ్రెస్సే అని.. తప్పని పరిస్థితుల్లో కాంగ్రెస్ తెలంగాణ ఇచ్చిందని వ్యాఖ్యానించారు. కేసీఆర్ పోరాటం, దీక్ష లేకపోతే.. తెలంగాణ వచ్చేది కాదన్నారు. కేసీఆర్ హయాంలో శాంతిభద్రతలు అద్భుతంగా ఉన్నాయని చెప్పుకొచ్చారు. తెలంగాణ కంటే ఎక్కువ అభివృద్ధి ఏ రాష్ట్రంలోనూ జరగలేదని మాజీ మంత్రి అన్నారు. కాంగ్రెస్, బీజేపీ నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటా అని సవాల్ విసిరారు. అమలుకాని హామీలతో కాంగ్రెస్ అధికారం లోకి వచ్చిందన్నారు. రెండున్నరేళ్లలో కాంగ్రెస్ చేసిందేంటి అని ప్రశ్నించారు. అప్పులు చేయడంలో రేవంత్ ప్రభుత్వం రికార్డ్ సృష్టిస్తోందని అన్నారు. రెండున్నరేళ్లలో రేవంత్ ప్రభుత్వం రూ.4లక్షల కోట్ల అప్పులు చేసిందని తెలిపారు. అప్పులపై ఒక్కో మంత్రి.. ఒక్కో లెక్క చెబుతున్నారన్నారు. కరోనా కంటే కాంగ్రెస్ ప్రమాదమని ప్రజలకు అర్థమైందని కేటీఆర్ పేర్కొన్నారు.

## తెలంగాణలో భూముల విలువల్లో సవరణ

(మొదటి పేజీ తరువాయి)

ఈ ప్రాంతాల్లో భూముల విలువలు గణనీయంగా పెరిగిన నేపథ్యంలో మార్కెట్ విలువలను సవరించింది. ప్లాట్ల మార్కెట్ విలువల్లో ఉన్న అసమానతలను తొలగించేందుకు హేతుబద్ధీకరణ చేపట్టింది. కొన్ని ప్రాంతాల్లో అన్ని అంతస్తుల ప్లాట్లకు ఒకే మార్కెట్ విలువను అమలు చేయాలని నిర్ణయించింది. అలాగే హెచ్ఎండిఎ, క్యూర్ ఇతర ప్రాంతాలకు కనీస ప్రాథమిక మార్కెట్ రేట్లను నిర్ణయించింది. వ్యవసాయ భూములు, ప్లాట్లు, ప్లాట్లకు కొత్త కనీస మార్కెట్ విలువలను ఖరారు చేయడంతో పాటు నిర్మాణ సామగ్రి ధరల పెరుగుదలను దృష్టిలో ఉంచుకుని నిర్మాణ రేట్లను కూడా సవరించింది. ఆర్‌సీసీ, నాన్–ఆర్‌సీసీ నిర్మాణాలకు సంబంధించిన విలువల్లో మార్పులు చేసింది. భూ లావాదేవీల్లో పారదర్శకతను పెంచడం, మార్కెట్ ధరలకు అనుగుణంగా రిజిస్ట్రేషన్ విలువలను నిర్ణయించడం ఈ సవరణల ప్రధాన లక్ష్యమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. తెలంగాణలో సవరించిన భూముల మార్కెట్ విలువలు జూన్ 5 నుంచి అమల్లోకి వస్తాయని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. భూముల విలువల సవరణ శాస్త్రీయంగా, హేతుబద్ధంగా చేపట్టామన్నారు. క్షేత్రస్థాయి అధ్యయనం, మార్కెట్ పరిస్థితుల మేరకు కొత్త విలువలు ఉన్నాయన్నారు. నిపుణుల సూచనలు, అధికారుల సలహాలతో నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ప్రాంతాలవారీగా మార్కెట్ ధరలు, రిజిస్ట్రేషన్లు పరిశీలించామన్నారు. భూలావాదేవీల్లో సమస్య పరిష్కారానికి రాష్ట్రవ్యాప్తంగా పునఃపరిశీలన చేశాం. 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిలో మార్కెట్ విలువలపై సమీక్ష జరిపాం. గ్రామీణ, పట్టణ మార్కెట్ విలువల సవరణ కమిటీలు అధ్యయనం చేశాయి. అభివృద్ధి, భూముల డిమాండ్, మార్కెట్ పరిస్థితులు, ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్, కొత్త రోడ్లు, పారిశ్రామికాభివృద్ధి, మౌలిక వసతుల విస్తరణను ప్రమాణాలుగా తీసుకున్నాం. ఎ÷–లాట్ల విషయంలో అసమానతలు తొలగిస్తూ కొన్ని చోట్ల అన్ని అంతస్తులకు ఒకే ధర ఉంటుంది. ఇప్పటికే అధిక ధర ఉన్నచోట పెంపు ప్రతిపాదనలు లేవు. హెచ్ఎండీఏ, క్యూర్, ఇతర ప్రాంతాలకు ప్రాథమిక మార్కెట్ రేట్లు నిర్ణయించాం. 2021 తర్వాత నిర్మాణ వ్యయాలు సవరించడంతో కొత్త ధరల అవసరం ఏర్పడింది. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పారదర్శకతతో సవరణలు చేపట్టాంఅని మంత్రి తెలిపారు.

## పలు జిల్లాల్లో మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం

### తెలంగాణకు వాతావరణ శాఖ వర్ష హెచ్చరిక

### ఆరెంజ్ అలర్ట్ జారీ చేసిన అధికారులు

**హైదరాబాద్,జూన్ 03 :** తెలంగాణ ప్రజలకు వాతావరణ శాఖ కీలక హెచ్చరికలు జారీ చేసింది. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ముఖ్యంగా ఉత్తర, తూర్పు, దక్షిణ తెలంగాణ జిల్లాలపై ఈ వర్షాల ప్రభావం ఉండనుందని పేర్కొంది. ఈ నేపథ్యంలో ఆదిలాబాద్, కుమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండతో కలిపి మొత్తం 18 జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో అధికారులు 'ఆరెంజ్' అలర్ట్



ప్రకటించారు. తెలంగాణ ప్రజలకు వాతావరణ శాఖ కీలక హెచ్చరికలు జారీ చేసింది. ఈ రోజు, రేపు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ముఖ్యంగా ఉత్తర, తూర్పు, దక్షిణ తెలంగాణ జిల్లాలపై ఈ వర్షాల ప్రభావం ఉండనుందని పేర్కొంది. ఈ నేపథ్యంలో ఆదిలాబాద్, కుమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండతో కలిపి మొత్తం 18 జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో అధికారులు 'ఆరెంజ్' అలర్ట్ ప్రకటించారు. ఈ భారీ వర్షాలతోపాటు బలమైన ఈదురు గాలులు వీస్తాయని, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. మరోవైపు దేశవ్యాప్తంగా ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న నైరుతి రుతుపవనాలు రేపటిలోగా కేరళ, తమిళనాడు తీరాలను తాకనున్నాయి. ఈ నేపథ్యంలో నిన్న రాత్రి నుంచే పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ముఖ్యంగా ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో రాత్రంతా ఎడతెరిపి లేకుండా వాన కురిసింది. రాబోయే రెండు రోజులు మరిన్ని భారీ వర్షాలు పడనున్నందున, ముఖ్యంగా రైతులు, గ్రామీణ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

## ఢిల్లీ హోటల్‌లో ఘోర అగ్నిప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల్లోకి వెళితే.. మల్వియా నగర్‌లోని, హౌజ్ రాణీ లైన్‌లో ఐదంతస్తుల భవనం ఉంది. భవనం బేస్‌మెంట్‌లో 'లెమన్ గ్రీన్ రెస్టారెంట్' ఉంది. బుధవారం ఉదయం 8 గంటల ప్రాంతంలో రెస్టారెంట్‌లో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. మంటల్లో చిక్కుకుని 21 మంది ప్రాణాలు కోల్పోయారు. 20 మందికిపైగా తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదం జరిగిన సమయంలో హోటల్‌లో 40 మందికి పైగా జనం ఉన్నట్లు తెలుస్తోంది. వీరిలో ఎక్కువ మంది మధ్య ఆసియా, ఆఫ్రికాకు చెందిన వారు ఉన్నట్లు సమాచారం. ప్రమాదం జరగడానికి గల కారణాలు తెలియరావాల్సి ఉంది. హోటల్‌లో జరిగిన అగ్నిప్రమాదంపై ప్రధాని నరేంద్ర మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ. 2లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. క్షతగాత్రులకు రూ.50 వేల చొప్పున ఇస్తామని తెలిపారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

## ఆన్‌లైన్ బెట్టింగ్‌కు రాజ్యాంగ రక్షణ లేదు

(మొదటి పేజీ తరువాయి)

తమిళనాడు, కర్ణాటక చేసిన చట్టాల రాజ్యాంగబద్ధతను సమర్థించింది. ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ అంశాలపై చట్టాలు రూపొందించేందుకు రాష్ట్రాలకు పూర్తి అధికారం ఉందని జస్టిస్ పార్థివాలా, జస్టిస్ ఆర్.మహదేవన్ లతో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది. సమాజ హితం, శాంతి భద్రతల దృష్ట్యా ఆన్‌లైన్ గేమింగ్ ఎలాట్‌ఫామ్‌లపై నిషేధం విధించడాన్ని సమర్థిస్తున్నట్లు తెలిపింది. ఈ తీర్పుతో దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లోనూ ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల నిషేధానికి మార్గం సుగమమైంది. ఆన్‌లైన్ రమ్మీ, పోకర్ వంటి యాప్‌లలో డబ్బులు పందెంగా పెట్టడాన్ని సుప్రీంకోర్టు తీవ్రంగా తప్పుపట్టింది. అటువంటి ఆటలు ఆడడానికి నైపుణ్యం అవసరమైనా...

వాటిపై డబ్బులు పందేలు కాస్తే అది 'జూదం' కిందకే వస్తుందని పేర్కొంది. ఆన్‌లైన్ వ్యసనాల వల్ల యువత అప్పుల పాలై, ఆత్మహత్యలు చేసుకుంటున్న సామాజిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని ఈ తీర్పు వెలువరిస్తున్నట్లు తెలిపింది.

## అత్యధిక కాలం ప్రధానిగా మోడీ

(మొదటి పేజీ తరువాయి)

ఆయన ప్రధానిగా కొనసాగుతున్నారు. మోదీ ఇంతకుముందు కూడా ప్రధానిగా మరో రికార్డును బద్దలుకొట్టారు. వరుసగా, అత్యధిక కాలం ప్రధానిగా ఉన్న ఇందిరా గాంధీ రికార్డును జూలై 5, 2025న దాటేశారు. ఇందిరాగాంధీ జనవరి 24, 1966న ప్రధానిగా పదవీ బాధ్యతలు చేపట్టి, వరుసగా 4,077 రోజులపాటు కొనసాగారు. ఆమె మార్చి 24, 1977లో వరకు ప్రధానిగా కొనసాగారు. అలా, ఇందిరా గాంధీ కంటే ఎక్కువ రోజులు వరుసగా ప్రధానిగా మోదీ కొనసాగుతున్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలో నెహ్రూ ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. అప్పటి దేశ జనాభా దాదాపు 34 కోట్లు. కానీ, మోదీ 2014లో పదవి చేపట్టే సమయానికి దేశ జనాభా 131 కోట్లు. ప్రస్తుతం 146 కోట్లు అని అంచనా. ఇన్నేళ్లలో దేశంలో ప్రజాస్వామ్యం, రాజకీయ పార్టీల భాగస్వామ్యం కూడా పెరిగింది. దేశంలో తొలి ఎన్నికలు జరిగిన 1951?52లో 53 రాజకీయ పార్టీలు పోటీ చేశాయి. 2014 లోక్‌సభ ఎన్నికల సమయానికి దేశంలో 464 పార్టీలు పోటీచేయగా, 2024 ఎన్నికల సమయానికి 744 పార్టీలు పోటీ చేశాయి. దేశ తొలి ఎన్నికల సమయంలో 17 కోట్ల మంది ఓటు వేయగా, 2014 నాటికి దాదాపు 84 కోట్ల మంది ఓటు వేశారు. నెహ్రూ హయాంలో కాంగ్రెస్ ఆధిపత్యమే ఎక్కువగా ఉండేది. అప్పట్లో 489 లోక్‌సభ స్థానాలుంటే అందులో 364 సీట్లు కాంగ్రెస్ దక్కించుకుంది.

## హైదరాబాద్‌లో మా ఇంటికి కూడా వెళ్లకూడదా..?

(మొదటి పేజీ తరువాయి)

వెళ్తామని, భూమికి సరిహద్దులు ఉంటాయని, మనసుకు ఉండవని పవన్ వ్యాఖ్యానించారు. మహారాష్ట్ర, తమిళనాడు వెళ్తే ఎక్కడా ఇబ్బందులు లేవని.. ఇదంతా సీఎం రేవంత్‌కు తెలిసి జరిగిందని అనుకోవడం లేదని పవన్ అభిప్రాయపడ్డారు. 'రాహుల్, ప్రియాంక వయనాడ్ వెళ్లి పోటీ చేయొచ్చా' అని పవన్ నిలదీశారు. దేశ సమగ్రతను దెబ్బతీసేలా ఎవరూ వ్యవహరించొద్దని హితవు పలికారు.

## నైజీరియా యువతకు శిక్షణ

### - రాష్ట్ర విత్తన రంగం ఉపకరిస్తుందన్న తుమ్మల



**హైదరాబాద్,జూన్ 03 :** తెలంగాణ రాష్ట్ర విత్తన రంగ విశిష్ట అనుభవం, సాధించిన ప్రగతి నైజీరియా దేశపు యువతకు ఎంతగానో ఉపయోగపడాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆకాంక్షించారు. శామీర్‌పేట్‌లోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్‌ప్రైజ్ వేదికగా జరిగిన అంతర్జాతీయ విత్తన శిక్షణ ముగింపు కార్యక్రమానికి మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నైజీరియాలోని టరాబా రాష్ట్రానికి చెందిన యువతకు వారు శిక్షణా సర్టిఫికెట్లను అందజేశారు. అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన ఈ శిక్షణలో భాగంగా నైజీరియా యువతకు విత్తన ఉత్పత్తి, హైబ్రిడ్ సీడ్ టెక్నాలజీ వంటి కీలకమైన అంశాలపై ప్రత్యేక అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం ద్వారా వ్యవసాయం, విత్తన రంగాల్లో తెలంగాణ, రాబా రాష్ట్రాల మధ్య భాగస్వామ్యం మరింత బలోపేతం కానుందని మంత్రి తుమ్మల ఈ సందర్భంగా స్పష్టం చేశారు. కేవలం శిక్షణకే పరిమితం కాకుండా, రాబోయే రోజుల్లో రైతులకు శిక్షణ ఇవ్వడం, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలను అభివృద్ధి చేయడం వంటి రంగాలలో కూడా పరస్పర సహకారాన్ని విస్తరించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన ప్రకటించారు. ఇందులో భాగంగానే తెలంగాణ టరాబా రాష్ట్రాల మధ్య 'స్టర్ స్టేట్'ఒప్పందంపై ప్రాథమిక చర్చలు జరిగాయని వివరించారు. ప్రస్తుతం తెలంగాణ విత్తన రంగం సాధించిన ప్రగతితో యావత్ భారతదేశానికే ఆదర్శంగా నిలుస్తోందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. ఇక్కడి అంతర్జాతీయ స్థాయి శిక్షణ ద్వారా నైజీరియా యువత ఎంతో విలువైన సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకున్నారని అభినందించారు.

# ప్రైవేట్ స్కూల్స్‌లో పుస్తకాలు, యూనిఫాంల పేరుతో దోపిడీ ఆపాలి.

**-- కూకట్‌పల్లి ఎంఈఓకు ఆర్ఎస్‌యు వినతి పత్రం**

**-- ముందస్తు అడ్మిషన్లు, అధిక ఫీజులు, బలవంతపు కొనుగోళ్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్**



బాలానగర్ జూన్ 04 ( పీపుల్స్ న్యూస్) ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో పుస్తకాలు, యూనిఫాంల పేరుతో జరుగుతున్న దోపిడీని తక్షణమే అరికట్టాలని డిమాండ్ చేస్తూ రెవల్యూషనరీ స్టూడెంట్ యూనియన్ ఆధ్వర్యంలో నాయకులు కూకట్‌పల్లి మండల విద్యాధికారి (ఎంఈఓ)కు బుధవారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆర్ఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు గరుగుల రాజు, జిల్లా కార్యదర్శి పార్శి నరేష్ మాట్లాడుతూ విద్యను సేవగా కాకుండా వ్యాపారంగా మార్చిన కొన్ని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలు తల్లిదండ్రులను తీవ్ర ఆర్థిక భారంమోపుతున్నాయని ఆరోపించారు. విద్యాశాఖ నిబంధనలను ఉల్లంఘిస్తూ పాఠశాలలు ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్నాయని, విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే భారీ మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్నాయని వారు పేర్కొన్నారు. అంతేకాకుండా పుస్తకాలు, యూనిఫాంలను తప్పని సరిగా పాఠశాలల నుంచే కొనుగోలు చేయాలని ఒత్తిడి తెస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను దోచుకుంటున్నారని విమర్శించారు. పాఠశాలల ప్రాంగణాల్లోనే పుస్తకాలు, యూనిఫాంల విక్రయాలు నిర్వహించడం ద్వారా విద్యాసంస్థలను వాణిజ్య కేంద్రాలుగా మార్చుతున్నారని, ఇది విద్యా వ్యవస్థకు మచ్చ తెచ్చే చర్య అని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం ప్రధాన బాధ్యతగా ఉన్న పాఠశాలలు లాభాపేక్షతో వ్యవహరించడం దురదృష్టకరమని అన్నారు. అనుమతులు లేకుండా నడుస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఆయా యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేసి బాధ్యులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న పాఠశాలలను వెంటనే మూసివేయాలని, విద్యాశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని కోరారు. అలాగే ప్రతి ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలో విద్యాహక్కు చట్టంను సమర్థంగా అమలు చేయాలని, ఫీజుల నియంత్రణ కోసం ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. విద్య వ్యాపార వస్తువుగా కాకుండా ప్రతి విద్యార్థికి అందుబాటులో ఉండే ప్రాథమిక హక్కుగా ఉండాలని వారు స్పష్టం చేశారు. ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి ప్రైవేట్ విద్యాసంస్థల్లో జరుగుతున్న అక్రమాలను అరికట్టి విద్యార్థులు, తల్లిదండ్రులకు న్యాయం చేయాలని ఆర్ఎస్‌యూ నాయకులు విజ్ఞప్తి చేశారు.

# జమ్మికుంట రూరల్ సిఐ గా బాధ్యతలు స్వీకరించిన పులి వెంకట్ గౌడ్


జమ్మికుంట ప్రతినిధి జూన్ 03 (పీపుల్స్ న్యూస్)



యంగ్ డైనమిక్ పోలీస్ ఆఫీసర్‌నా సోదర సమానుడుమా గౌడ జాతి ముద్దుబిడ్డపులి వెంకట్ గౌడ్

# గుండెపోటుతో ఏపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిత్తారి అశోక్ కుమార్ మృతి

**-- పీడిత ప్రజల హక్కుల కోసం పోరాడిన నాయకుడి కన్నుమూత.. రాష్ట్రవ్యాప్తంగా సంతాపం**



బాలానగర్ జూన్ 04 ( పీపుల్స్ న్యూస్) అంబేద్కర్ ప్రజా సంఘం (ఏపీఎస్) రాష్ట్ర ఉపాధ్యక్షులు, సీనియర్ జర్నలిస్టు, సామాజిక కార్యకర్త చిత్తారి అశోక్ కుమార్ గుండెపోటుతో మృతి చెందారు. ఆయన ఆకస్మిక మరణం సామాజిక ఉద్యమ వర్గాలు, జర్నలిస్టు సంఘాలు, అంబేద్కర్ భావజాలాన్ని అనుసరించే కార్యకర్తలను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం, కరీంనగర్ జిల్లాకు చెందిన అశోక్ కుమార్ గతంలో సింగరేణి సంస్థలో ఉద్యోగిగా పనిచేశారు. అనంతరం స్వచ్ఛంద పదవీ విరమణ (వీఆర్ఎస్) తీసుకుని బాలానగర్ పారిశ్రామిక వాడలో చిన్న పరిశ్రమను స్థాపించి నిర్వహిస్తున్నారు. పరిశ్రమను మెదక్ జిల్లా కొండాపూర్ పారిశ్రామిక వాడకు విస్తరించే ప్రయత్నాల్లో భాగంగా మంగళవారం అక్కడికి వెళ్లారు. ఈమేరకు కొండాపూర్‌లో ఉన్న సమయంలో ఆయనకు అకస్మాత్తుగా తీవ్ర గుండెపోటు రావడంతో అక్కడి పరిశ్రమ యజమానుల సంఘం నాయకులు వెంటనే స్పందించి మేడ్చల్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు అత్యవసర చికిత్స అందించినప్పటికీ పరిస్థితి విషమించడంతో మంగళవారం సాయంత్రం ఆయన తుదిశ్వాస విడిచారు. చిత్తారి అశోక్ కుమార్ జర్నలిస్టుగా, సామాజిక ఉద్యమకారుడిగా, అంబేద్కర్ ప్రజా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పీడిత, బడుగు బలహీన వర్గాల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేశారు. సామాజిక న్యాయం, సమానత్వం, రాజ్యాంగ విలువల పరిరక్షణ కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని సహచరులు పేర్కొంటున్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కట్టెల మల్లేశం మాట్లాడుతూ, అశోక్ కుమార్ మరణం రాష్ట్రంలోని పీడిత ప్రజలకు తీరని లోటని అన్నారు. సమాజ సేవలో ఆయన చూపిన నిబద్ధత, అంకితభావం ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆయన మృతికి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు సంఘం తరఫున సానుభూతి తెలిపారు. ఇదిలా ఉండగా, అశోక్ కుమార్ కుమారుడు దుబాయ్ నుంచి చేరుకున్న అనంతరం అంత్యక్రియలు గురువారం ఉదయం 10 గంటలకు బోయిన్‌పల్లిలో నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు."సమాజం కోసం జీవించిన వ్యక్తి... ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారు" చిత్తారి అశోక్ కుమార్ మరణంతో సామాజిక ఉద్యమాలు, జర్నలిజం రంగం, అంబేద్కర్ భావజాల వర్గాలు ఓ నిబద్ధత కలిగిన నాయకుడిని కోల్పోయాయని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఆయన సేవలు, పోరాట స్ఫూర్తి తరతరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని నివాళులర్పిస్తున్నారు.

# నకిలీ పోలీస్ ముఠా అరెస్టు

**- 158 కిలోల ఎండు గంజాయి పట్టివేత**



హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో,జూన్ 3 (పీపుల్స్ న్యూస్) : నిషేధిత మత్తుపదార్థమైన ఎండు గంజాయిని అక్రమంగా కలిగి ఉన్న ఒక నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... సిటీ కమిషనర్స్ టాస్క్‌ఫోర్స్ (జూబ్లీహిల్స్ జోన్ టీమ్), ఎస్.ఆర్. నగర్ పోలీసులతో కలిసి జరిపిన సంయుక్త దాడిలో, విజయవంతంగా అదుపులోకి తీసుకున్నారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మూంగోడు పోస్ట్, ఒట్టూర్ గ్రామానికి చెందిన పనగూడు శివకృష్ణ (39) సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ (12-09-2025 నుండి సస్పెన్షన్‌లో ఉన్నారు). నిషేధిత మత్తుపదార్థమైన ఎండు గంజాయిని అక్రమంగా కలిగి ఉన్నాడు. గమనించిన పోలీసులు అతనిని తనిఖీ చేయగా 158 కిలోల ఎండు గంజాయి లభించింది. నిందితుడైన పనగూడు శివకృష్ణ ఆంధ్రప్రదేశ్‌లోని అల్లూరి సీతారామరాజు జిల్లా, చింతూరు మండలం, మొతుగూడెం గ్రామానికి చెందినవాడు. ప్రస్తుతం కేరళలోని త్రివేంద్రం జిల్లాలో నివసిస్తున్నాడు. ఇతను 2009లో సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (CISF)లో కానిస్టేబుల్‌గా చేరాడు. ఆ తర్వాత డెప్యుటేషన్‌పై నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (NDRF)లో పనిచేశాడు.వివిధ రాష్ట్రాల్లో గంజాయికి ఉన్న భారీ డిమాండ్‌ను గమనించిన నిందితుడు, తనకున్న ఆర్థిక అప్పుల నుండి బయటపడటానికి కమిషన్ ప్రాతిపదికన గంజాయి అక్రమ రవాణా వ్యాపారంలోకి దిగాడు. ఒడిశా రాష్ట్రానికి చెందిన ఒక సాగుదారుడి నుండి భారీ మొత్తంలో గంజాయిని సేకరించి, దానిని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్రల్లోని అంతర్రాష్ట్ర డ్రగ్ పెడ్లర్లకు సరఫరా చేసేవాడు. ఈ అక్రమ రవాణా సమయంలో నిందితుడు తన సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ అధికారిక హోదాను దుర్వినియోగం చేశాడు. పోలీస్ చెక్‌పోస్టుల వద్ద వాహనాలను తనిఖీ చేసినప్పుడల్లా, తన సీఐఎస్ఎఫ్ గుర్తింపు కార్డును , చూపించి తనిఖీల నుండి తప్పించుకుంటూ పోలీసుల కళ్లు కప్పేవాడు. గతంలో 2025 సంవత్సరంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, దమ్మపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఎన్‌డిపిఎస్ యాక్ట్ కింద నమోదైన కేసులో ఇతను అరెస్ట్ అయ్యాడు. ఆ సమయంలో ఖమ్మం జైలులో శిక్ష అనుభవించడమే కాకుండా, విధి నిర్వహణ నుండి సస్పెండ్ చేయబడ్డాడు. అయినప్పటికీ, జైలు నుండి విడుదలైన తర్వాత కూడా తన ప్రవర్తన మార్చుకోకుండా, నిరంతరాయంగా అంతర్రాష్ట్ర ముఠాలకు గంజాయిని సరఫరా చేస్తూ ఈ అక్రమ రవాణా కార్యకలాపాలను కొనసాగిస్తున్నాడు.పోలీసుల హెచ్చరిక మత్తుపదార్థాలు సమాజానికి పెద్ద ముప్పుగా పరిణమించాయని, ఇవి యువత కెరీర్‌ను, కుటుంబాలను, భవిష్యత్తును నాశనం చేస్తున్నాయని హైదరాబాద్ సిటీ టాస్క్‌ఫోర్స్ ఆందోళన వ్యక్తం చేసింది. సులభంగా డబ్బు సంపాదించాలనే దురాశతో లేదా వ్యసనాలకు బానిసలై యువత డ్రగ్స్ ఉచ్చులో పడకూడదని పోలీసులు గట్టిగా హెచ్చరిస్తున్నారు. మత్తుపదార్థాల వినియోగం వల్ల ఉద్యోగాలు కోల్పోవడం, మానసిక, శారీరక ఆరోగ్య సమస్యలు తలెత్తడమే కాకుండా క్రిమినల్ రికార్డుల వల్ల భవిష్యత్తు పూర్తిగా అంధకారమవుతుందని పేర్కొన్నారు. నగర ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి, తమ పరిసరాల్లో మత్తుపదార్థాల విక్రయాలు లేదా ఎలాంటి అనుమానాస్పద కార్యకలాపాలు గమ నించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. హైదరాబాద్ నగరాన్ని డ్రగ్స్ రహిత నగరంగా మార్చడంలో ప్రజల సహకారం ఎంతో కీలకమని విజ్ఞప్తి చేశారు.కమిషనర్స్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ సిహెచ్. యదేందర్, సబ్-ఇన్‌స్పెక్టర్ డి. రవిరాజ్ , వారి సిబ్బంది, ఎస్.ఆర్. నగర్ పోలీసులతో కలిసి ఈ విజయవంతమైన దాడిని నిర్వహించి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.అతని నుంచి 158 కిలోల ఎండు గంజాయి,. చేవ్రొలెట్ సెయిల్ కారు, 3 స్మార్ట్‌ఫోన్లు రూ. 79,00,000 ల విలువ గల స్వాధీనం చేసుకుని అరెస్టు చేసి రిమాండ్కు తరలించారు.

# తెలంగాణ ఉద్యమ చరిత్రను వక్రీకరించొద్దు:

**- నితిన్ నబిన్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ తీవ్ర విమర్శలు**

**-- టీపీసీసీ అధికార ప్రతినిధి మదన్ మోహన్**



బాలానగర్ జూన్ 04 ( పీపుల్స్ న్యూస్) హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో పోరాట యోధుల కలలు ఇంకా నెరవేరలేదని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ చేసిన వ్యాఖ్యలను తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధికార ప్రతినిధి మదన్ మోహన్ తీవ్రంగా ఖండించారు. తెలంగాణ ఉద్యమంపై బీజేపీ నేతలు చేస్తున్న వ్యాఖ్యలు చరిత్రను వక్రీకరించే ప్రయత్నమని ఆయన విమర్శించారు. మదన్ మోహన్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 14 ఏళ్ల పాటు విద్యార్థులు, ఉద్యోగులు, మేధావులు, సామాన్య ప్రజలు అనేక త్యాగాలు చేశారని గుర్తు చేశారు. ఆ సమయంలో కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ తెలంగాణ ఏర్పాటుకు అనుకూలంగా వ్యవహరించలేదని, రాష్ట్ర సాధన కోసం ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదని ఆరోపించారు. ఇప్పుడు తెలంగాణ ఉద్యమంపై బీజేపీ నేతలు మాట్లాడటం రాజకీయ ప్రయోజనాల కోసమేనని అన్నారు.కాకినాడ తీర్మానం అమలు చేసి ఉంటే 1200 మంది ప్రాణాలు నిలిచేవి 1997లో కాకినాడలో జరిగిన బీజేపీ జాతీయ మహాసభల్లో "ఒక ఓటు – – రెండు రాష్ట్రాలు" అనే తీర్మానం ఆమోదించారని, ఆ తీర్మానాన్ని వెంటనే అమలు చేసి ఉంటే తెలంగాణ ఉద్యమంలో అమరులైన సుమారు 1200 మంది ప్రాణాలు నిలిచేవని మదన్ మోహన్ పేర్కొన్నారు. 2000 సంవత్సరంలో ఉత్తరాఖండ్, ఝార్ఖండ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలను ఏర్పాటు చేసినప్పటికీ తెలంగాణ రాష్ట్రాన్ని ఎందుకు ఏర్పాటు చేయలేదని ఆయన ప్రశ్నించారు. అప్పటి రాజకీయ అవసరాల కోసం సమైక్యాంధ్ర పాలకులకు బీజేపీ మద్దతు ఇచ్చిందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై బీజేపీకి ఇప్పటికీ అక్కసేతెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై బీజేపీ నాయకత్వానికి ఇప్పటికీ వ్యతిరేక ధోరణి కొనసాగుతోందని మదన్ మోహన్ ఆరోపించారు. గతంలో ప్రధాని నరేంద్ర మోదీ "తల్లిని చంపి బిడ్డను బతికించారు" అంటూ చేసిన వ్యాఖ్యలను గుర్తు చేశారు. అలాగే ఇటీవల లోక్‌సభలో ఒక బీజేపీ ఎంపీ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును భారత్--పాకిస్థాన్ విభజనతో పోల్చడం బీజేపీ అసలు వైఖరికి నిదర్శనమని అన్నారు.రైతుల సమస్యలపై కేంద్రాన్ని నిలదీసిన కాంగ్రెస్ తెలంగాణ రైతులు పండించిన ధాన్యాన్ని కేంద్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో కొనుగోలు చేయకపోవడం వల్ల రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మదన్ మోహన్ ఆరోపించారు. ఉత్తర తెలంగాణకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో ప్రతిపాదించిన తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణానికి కూడా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, మహారాష్ట్రలోని బీజేపీ పాలకులు సహకరించడం లేదని విమర్శించారు. ఉద్యమకారుల సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వ బాధ్యత ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులను గౌరవిస్తూ వారి సంక్షేమానికి కట్టుబడి ఉందని మదన్ మోహన్ తెలిపారు. ఉద్యమకారుల గుర్తింపు, ఉద్యోగ అవకాశాలు, ఉపాధి కల్పన, పింఛన్ల వంటి అంశాల్లో పారదర్శకంగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో ఉద్యమకారులను పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. ఇప్పుడు బీజేపీ ఉద్యమకారుల పట్ల ప్రేమ చూపించడం ప్రజలను మోసం చేయడమేనని వ్యాఖ్యానించారు. ప్రజా సంక్షేమ పథకాలతో ముందుకు సాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను మదన్ మోహన్ వివరించారు. రూ.2 లక్షల వరకు రైతు రుణమాఫీ, రైతు భరోసా, రైతు బీమా, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రూ.500 గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి, రేషన్ కార్డుల జారీ, సన్నబియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్ల పథకం, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు, ఇందిరమ్మ జీవిత బీమా వంటి పథకాల ద్వారా పేదల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తున్నామని తెలిపారు. అదేవిధంగా తుమ్మిడిహెట్టి బ్యారేజీ, ప్రాణహిత-చేవెళ్ల వంటి ప్రాజెక్టుల ద్వారా మెట్ట ప్రాంతాల రైతుల సాగునీటి కలలను సాకారం చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. తెలంగాణపై వివక్ష చూపుతున్న బీజేపీ: మదన్ మోహన్ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణకు రావాల్సిన నిధుల విషయంలో వివక్ష చూపుతోందని మదన్ మోహన్ ఆరోపించారు. రాష్ట్రానికి రావాల్సిన పరిశ్రమలను గుజరాత్‌కు తరలించడం, సెమీకండక్టర్ పరిశ్రమల కేటాయింపులో తెలంగాణకు అన్యాయం చేయడం వంటి చర్యలు రాష్ట్ర అభివృద్ధికి ఆటంకంగా మారాయని అన్నారు. ఒకవైపు తెలంగాణ అభివృద్ధికి అడ్డుపడుతూ, మరోవైపు తెలంగాణపై ప్రేమ ఉన్నట్లు నటించడం బీజేపీ ద్వంద్వ వైఖరికి నిదర్శనమని విమర్శించారు. అమరవీరుల ఆశయాల సాధనే కాంగ్రెస్ లక్ష్యం తెలంగాణ ప్రజలు ఇప్పటికే బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల రాజకీయాలను అర్థం చేసుకున్నారని, 2023 ఎన్నికల్లోనే వాటికి తగిన గుణపాఠం చెప్పారని మదన్ మోహన్ పేర్కొన్నారు. తెలంగాణ అమరవీరుల త్యాగాలకు తగిన గౌరవం ఇవ్వడం, వారి ఆశయాలను నెరవేర్చడం, రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.

# స్మార్ట్ మీటర్లతో ఉచిత విద్యుత్‌కు మంగళం



**కారేపల్లి, జూన్ 03 :** విద్యుత్ డిస్ట్రిబ్యూషన్ సంస్థలను తాకట్టు పెట్టి అప్పుతీసుకోవడానికి రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని తెలంగాణ రైతు సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు విమర్శించారు. కారేపల్లి మండలం ఎర్రబోడులో రైతు సంఘం సమావేశం మండల అధ్యక్షుడు ముండ్ల ఏకాంబరం అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో బొంతు రాంబాబు మాట్లాడుతూ విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరించే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం విద్యుత్ బిల్లును తీసుకురావడానికి చేసిన ప్రయతాన్ని దేశ వ్యాప్తంగా రైతాంగం గట్టిగా ప్రతిఘటించి తిప్పికొట్టిందన్నారు. ఆ బిల్లును సవరణ పేరుతో తిరిగి రాష్ట్రాలపై రుద్ది పక్రియను మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. దానికి ప్రతిఫలంగా రాష్ట్రానికి రూ.10 వేల కోట్లు ఇవ్వడానికి కేంద్రం సముఖంగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎత్తుగడలను రాష్ట్ర ప్రభుత్వం తలోగ్గి నడుచుకుంటుందన్నారు. రాష్ట్రంలో నార్తరన్, సౌత్‌రన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ సంస్థలు ఉండగా రైతుల కోసమంటూ రైతు పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ పేరుతో కొత్తగా మరో డిస్ట్రిబ్యూషన్ సంస్థలను ఏర్పాటుకు ప్రభుత్వం సిద్ధమవుతుందన్నారు.రైతుకు నాణ్యమైన ఉచిత విద్యుత్ ఇవ్వటం కోసమే రైతు పవర్ పంపిణి సంస్థ ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్రం చెప్పుతున్నా దానిలో యదార్థం లేదన్నారు. ప్రస్తుతం ఉన్న నార్తరన్, సౌత్‌రన్ కంపెనీల నుండి రైతు పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ పేరుతో రైతుల విద్యుత్ కనెక్షన్లను వేరుచేయటం ద్వారా నార్తరన్, సౌత్‌రన్ కంపెనీలకు లాభాలు చూపి వాటిని తాకట్టుపెట్టి అప్పుతీసుకోవటానికి రాష్ట్రం ఎత్తుగడలేస్తుందన్నారు.

# సిగ్నల్స్? వద్ద ఇంజిన్ ఆపేస్తే సరి - 25 శాతానికి పైగా కాలుష్యాన్ని తగ్గించినట్లే!




**హైదరాబాద్** రోజురోజుకూ పెరుగుతున్న వాహనాలు వాయుకాలుష్యానికి కారణంగా నిలుస్తున్నాయి. హైదరాబాద్ మహానగరంలో రోజుకు సుమారు 1500 నుంచి 2 వేల వరకు కొత్త వాహనాలు రోడ్డెక్కుతుంటాయి. మూడు జిల్లాల్లో మొత్తం దాదాపు 90 లక్షల వాహనాలు ఉన్నాయని ఆర్టీఏ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. రాజధాని నగరంలో రోజు రోజుకూ వాహనాల సంఖ్య పెరగడంతో ట్రాఫిక్ రద్దీ పెరుగుతూ వస్తోంది. దీనికి తగ్గట్టుగానే కాలుష్య ఉద్గారాలూ పెరుగుతున్నాయి.నగరంలో రద్దీ ప్రదేశాల్లోని కూడళ్ల వద్ద సిగ్నల్ కారణంగా వాహనాలను నిలపాల్సి వస్తుంది. ఇక్కడ అనేక మంది వాహనాలు ఇంజిన్ ఆఫ్ చేయకుండా అధిక సమయం ఉంటున్నారు. ట్రాఫిక్ వల్ల ప్రయాణించే సమయమూ పెరుగుతోంది. ఇలా అనేక కారణాల వలన ఉద్గారాలస్థాయి మరింతగా పెరుగుతోందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇలా అవుటర్ పరిధిలో రోజుకు 4097 కేజీలు, గ్రేటర్ పరిధిలో 3035 కేజీల ఉద్గారాలు వెలువడుతున్నాయి. ఈ విషయాలను 'సోర్స్ ఆఫ్ ఆపోర్షన్‌మెంట్ స్టడీ, ఎమిషన్ ఇన్వెంటరీ అండ్ క్యారియింగ్ కెపాసిటీ ఫర్ హైదరాబాద్ సిటీ' అధ్యయనం వెల్లడించింది.ఈ నియమాలు పాటిస్తే కాస్త ఉపశమనం : ట్రాఫిక్ కూడళ్లలో సిగ్నళ్ల వద్ద వేచి ఉండాల్సిన సమయం 10 నుంచి 15 సెకన్ల కంటే అధికంగా ఉంటే తక్షణమే ఇంజిన్‌ను ఆఫ్ చేయాలి. మల్టీడ్రైవ్ మోడ్స్ ఉన్న కార్లలో ఎకోమోడ్‌ను ఉపయోగించాలి. దీంతో ఇంధన వినియోగం చాలా వరకు తగ్గుతుంది. కొత్త మోడల్ బైక్‌లు, కార్లలో ఐడిల్ స్టార్ట్- స్టాప్ ఫీచర్ ఉంటుంది. వీటిని ఎప్పుడూ ఆన్‌లో ఉంచాలి. వాహనం ఆగగానే ఇది స్వయంగా ఇంజిన్‌ను ఆఫ్ చేస్తుంది.25 శాతానికి పైగా కాలుష్యం ఇక్కడే : హైదరాబాద్?లోని సాధారణ ప్రదేశాలతో పోల్చితే ఒక్కో సిగ్నల్ ప్రాంతం వద్ద 25 శాతానికి పైగా కాలుష్యం వెలువడుతోంది. ఇలా రోజుకు 1500 టన్నుల ఉద్గారాలు పోగవుతున్నాయి. అనవసరంగా ఇంజిన్ ఆన్‌లోనే ఉంచడంతో హైడ్రోకార్బన్లు, కార్బన్ డయాక్సైడ్, సీసం వంటి ఆరోగ్యానికి హానికరమైన పదార్థాలు గాలిలో కలుస్తున్నాయి. ఈ గాలి పీల్చడంతో క్యాన్సర్, శ్వాసకోశ సమస్యలు వంటి రోగాల బారి పడే ప్రమాదం పొంచి ఉంది.ప్రధాన కూడళ్లలో 3 నిమిషాల సమయం : గ్రేటర్ పరిధిలో దాదాపు 1400 పైగా జంక్షన్లు ఉన్నాయి. వాటిలో 30 సెకన్ల కంటే ఎక్కువ సమయం వేచి ఉండాల్సి వస్తోంది. నగరంలోని ప్రధాన కూడళ్లలో అయితే ఏకంగా 2 నుంచి 3 నిమిషాల సమయం పడుతోంది. ఇలా ఒక్క సిగ్నల్ వద్ద రోడ్డుకు నలువైపులా 300కి పైగా వాహనాలు నిలుస్తున్నాయి. ఒక్కో వాహనం 40 పీపీఎం చొప్పున కార్బన్?డయాక్సైడ్ వాయువును విడుదల చేస్తున్నాయి. వాయుకాలుష్యానికి కారణమవుతున్నాయి.ట్రాఫిక్‌కూ అంతరాయం : ఇలాంటి సమస్యలను తగ్గించుకునేందుకు ప్రభుత్వం పలు సూచనలు చేసింది. వాహనాలు అధిక సంఖ్యలో తిరగటంతో వాయు కాలుష్యంతో పాటు ట్రాఫిక్‌కూ అవాంతరాలు ఎదురవుతున్నాయి. ఈ నేపథ్యంలో ముఖ్యంగా హైటెక్ సిటీ, మాదాపూర్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, కొండాపూర్, గచ్చిబౌలి తదితర ప్రాంతాల్లో వాహనదారులు నరకయాతన అనుభవిస్తున్నారు. ఈ సమస్యకు పరిష్కారం చూపే దిశగా హైటెక్ సిటీ, సైబరాబాద్, గచ్చిబౌలి, మైండ్‌స్పేస్ ప్రాంతాల్లో బైక్‌షేరింగ్, కార్ పూలింగ్ లేదా ప్రజారవాణా వ్యవస్థలైన ఆర్టీసీ, మెట్రో సేవలను వినియోగించి ప్రయాణాలు సాగించాలని పోలీసులు సూచిస్తున్నారు.రోడ్లు విస్తరిస్తున్నా తగ్గని ట్రాఫిక్ : వాహన పూలింగ్? విధానాన్ని ప్రోత్సహించి ట్రాఫిక్? సమస్యకు చెక్? పెట్టేందుకు ప్రణాళికలు వేస్తున్నారు. ఇతర ప్రభుత్వ శాఖలతో కలిసి కార్యాచరణ రూపొందిస్తున్నారు. నగరవాసులు వ్యక్తిగతంగా వినియోగించే కార్లలో సుమారు 75 శాతం వరకు ఒకరిద్దరు మాత్రమే ఉంటున్నారు. రాజధానిలో ట్రాఫిక్ సమస్యల దృష్ట్యా రోడ్లు విస్తరిస్తున్నప్పటికీ రోజు రోజుకూ పెరుగుతున్న వాహన రద్దీకి మాత్రం సరిపోవడం లేదు. దీంతో కారు పూలింగ్ విధానంతో నగరంలోని ట్రాఫిక్? సమస్యతో పాటు కాలుష్యానికీ చెక్ పెట్టవచ్చున్నది ట్రాఫిక్ పోలీసుల ఆలోచనగా తెలుస్తోంది.

# పంట వ్యర్థాలు కాలుస్తున్నారా? - రైతులకు ఈ శిక్షలు పడే అవకాశం!

వ్యవసాయ పనులు వేగంగా పూర్తి చేసుకుని తదుపరి పంట సాగుకు భూమిని సిద్ధం చేసుకోవాలనే ఉద్దేశంతో చాలామంది రైతులు పంట కోత అనంతరం మిగిలిపోయిన గడ్డి, చెత్త, కట్టె పొరకలు వంటి పంట వ్యర్థాలను తగలబెడుతుంటారు. అయితే ఇది సులభమైన పరిష్కారంలా కనిపించినప్పటికీ పర్యావరణానికి, నేల సారవంతానికి తీవ్ర నష్టం కలిగిస్తుంది. అంతేకాకుండా పంట వ్యర్థాల దహనం చట్టరీత్యా శిక్షార్హమైన చర్యలు తీసుకునే అవకాశం ఉంది.పంట వ్యర్థాల దహనం వల్ల కలిగే నష్టాలు : పంట అవశేషాలను కాల్చడం వల్ల పెద్దఎత్తున పొగలు వెలువడి వాయు కాలుష్యం పెరుగుతుంది. ఈ పొగలలో ఉండే హానికర వాయువులు ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతాయి. ముఖ్యంగా శ్వాసకోశ సమస్యలు, కంటి మంటలు, అలర్జీలు పెరిగే అవకాశం ఉంటుంది. అదేవిధంగా నేలలోని సూక్ష్మజీవులు నశించి భూసారం తగ్గిపోతుంది. కార్బన్ డైఆక్సైడ్, మీథేన్ వంటి గ్రీన్‌హౌస్ వాయువులు విడుదల కావడం వల్ల వాతావరమార్పులకు కూడా ఇది దోహదపడుతుంది.ప్రభుత్వాల లక్ష్యం : పంట వ్యర్థాల దహనాన్ని నియంత్రించడం ద్వారా వాయు కాలుష్యాన్ని తగ్గించడం, నేల సారాన్ని కాపాడడం, గ్రీన్‌హౌస్ వాయువుల ఉద్గారాలను నియంత్రించడం మరియు సుస్థిర వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం ప్రభుత్వాల ప్రధాన లక్ష్యం. ఈ నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు చట్టాలు, నిబంధనలను అమలు చేస్తున్నాయి. అవసరాన్ని బట్టి జిల్లా కలెక్టర్లు, వ్యవసాయ శాఖ అధికారులు స్థానికంగా ప్రత్యేక ఆదేశాలు కూడా జారీ చేయవచ్చు.వాయు కాలుష్య నియంత్రణ చట్టం-1981 : ఈ చట్టం ప్రకారం పంట వ్యర్థాలను కాల్చడం వాయు కాలుష్యానికి కారణమయ్యే చర్యగా పరిగణించబడుతుంది. రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండళ్లు దీనిపై పర్యవేక్షణ నిర్వహించి ఉల్లంఘనలకు జరిమానాలు విధించవచ్చు. పరిస్థితులను బట్టి ఇతర చట్టపరమైన చర్యలు కూడా తీసుకునే అధికారం వారికి ఉంటుంది.పర్యావరణ పరిరక్షణ చట్టం-1986 : దేశంలో పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన ప్రధాన చట్టమైన ఈ చట్టం ప్రకారం కేంద్ర ప్రభుత్వం మఉద్గారాలను నియంత్రించడం మరియు సుస్థిర వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం ప్రభుత్వాల రియు కాలుష్య నియంత్రణ సంస్థలు పంట వ్యర్థాల దహనాన్ని నిఉద్గారాలను నియంత్రించడం మరియు సుస్థిర వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం ప్రభుత్వాల షధిస్తూ ప్రత్యేక ఆదేశాలు జారీ చేయవచ్చు. పర్యావరణానికి హాని కలిగించే చర్యలపై కఠిన చర్యలు తీసుకునేందుకు ఈ చట్టం అవకాశాన్ని కల్పిస్తుంది.


సీఏక్యూఎం చట్టం-2021 : దిల్లీ మరియు దాని పరిసర రాష్ట్రాల్లో వాయు నాణ్యతను మెరుగుపరచేందుకు రూపొందించిన వాయు నాణ్యత నిర్వహణ కమిషన్ (జాూవీ) చట్టం-2021 ప్రకారం పంట వ్యర్థాల దహనంపై కఠిన నిబంధనలు అమలులో ఉన్నాయి. ఈ చట్టంలోని సెక్షన్ 15 ప్రకారం నిబంధనలు ఉల్లంఘించిన వారిపై జరిమానాలు విధించవచ్చు.ఎన్‌జీటీ ఆదేశాలు : జాతీయ హరిత ట్రిబ్యునల్ (ఎన్?జీటీ) పంట వ్యర్థాల దహనాన్ని పర్యావరణానికి హానికరమైన చర్యగా గుర్తించింది. రైతులు పదేపదే ఈ చర్యలకు పాల్పడకుండా రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని సూచించింది. అవసరమైతే పర్యావరణ నష్టపరిహారం వసూలు చేయాలని కూడా ఆదేశాలు జారీ చేసింది.

# అగ్గితో ఆలయం బుగ్గి...

- పంట వ్యర్థాలకు నిప్పంటించడంతో దగ్ధం
- 80 ఏళ్లుగా పూజలందుకుంటున్న
- సమ్మక్క సారలమ్మ ఆలయం







**(వెంకటాపూర్ )ములుగు జిల్లా ప్రతినిధి జూన్ 03( పీపుల్స్ న్యూస్)**
గుర్తుతెలియని రైతులు పంట వ్యర్థాలకు నిప్పంటించడంతో ప్రమాదవశాత్తు మండలంలోని పట్వారిపల్లి గ్రామంలో ఉన్న సమ్మక్క సారలమ్మ ఆలయం పూర్తిగా దగ్ధమైన సంఘటన మంగళవారం జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం సుమారు 80 సంవత్సరాల క్రితం గ్రామ సమీపంలో సమ్మక్క సారలమ్మ గుడిని ఏర్పాటు చేశారు. నాలుగు తరాలుగా పూజలు అందుకుంటున్న సమ్మక్క సారలమ్మ తల్లుల ఆలయం గుర్తుతెలియని వ్యక్తులు చేసిన పని వల్ల పూర్తిగా దగ్ధమైంది. మంటలు బాగా వ్యాపించడంతో పాటు రాత్రి కావడంతో మంటలను అదుపు చేయలేకపోయామని స్థానికులు తెలిపారు. ప్రతి సంవత్సరం జాతర జరుగుతుందని, స్థానిక నాయకపోడు కులస్తుల తో పాటు గ్రామస్తులు పాల్గొంటారని తెలిపారు. అధికారులతో పాటు ప్రభుత్వం స్పందించి ఆలయ పునరుద్ధరణకు సహకరించాలని పెరిక రవి, సారయ్య, సాంబయ్య, ఊర పెద్ది సమ్మయ్య, తనుగుల రాజు, రత్న సురేందర్, నరేడ్ల మధుకర్, గుండ్ల రమేష్ లు కోరారు.

# దారిదోపిడీ కి పాల్పడిన నింధితుడు అరెస్టు

**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, జూన్ 3 (పీపుల్స్ న్యూస్):**
దారిదోపిడీ కి పాల్పడిన నింధితుడిని టోలిచౌకి పోలీసులు అరెస్ట్ చేయడంతో పాటు అతని వద్ద నుండి దొంగిలించబడిన మొబైల్ ఫోన్లు , ఆభరణాలను విజయవంతంగా స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ టోలిచౌకి పరిధిలోని ఆదిత్య నగర్‌కు చెందిన ఆశా సక్సేనా (77) భర్త డాక్టర్ ఆనంద్ స్వరూప్ సక్సేనాతో కలిసి నివసిస్తున్నారు. వీరి సంరక్షణ కొరకు 'శ్యామ్ హోమ్ కేర్ సర్వీసెస్' సంస్థ ద్వారా నాగిల్ల గ్రామం, మాడుగుల మండలం, కల్వకుర్తి తాలూకా, రంగారెడ్డి జిల్లాకు చెందిన పున్నా కుమారస్వామి (45) అనే వ్యక్తిని కేర్‌టేకర్‌గా నియమించుకున్నారు. గత మే 31, 2026 సాయంత్రం సుమారు 4:00 గంటల సమయంలో ఆశా సక్సేనా భర్త తన గదిలో విశ్రాంతి తీసుకుంటుండగా, నిందితుడు ఆమె గదిలోకి ప్రవేశించాడు. ఆమెపై ఒక్కసారిగా దాడి చేసి, బెడ్‌షీట్‌ను మెడకు చుట్టి ఊపిరాడకుండా చేయడానికి ప్రయత్నించాడు. బాధితురాలు తీవ్రంగా ప్రతిఘటించి, కేకలు వేయడంతో నిందితుడు ఆమె వెనుక భాగంలో, ఛాతీపై చేతులతో బలంగా కొట్టి శారీరకంగా గాయపరిచాడు. అనంతరం ఆమె వద్ద ఉన్న శామ్‌సంగ్ మొబైల్ ఫోన్, ఆమె భర్తకు చెందిన శామ్‌సంగ్ గెలాక్సీ ఫ్15 5+ మొబైల్ ఫోన్‌తో పాటు ఆమె ధరించిన నాలుగు నకిలీ (ఆర్టిఫిషియల్) గాజులు




మరియు నల్లపూసల బంగారు గొలుసును బలవంతంగా లాక్కొని పారిపోయాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు టోలిచౌకి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. నిందితుడైన పున్నా కుమారస్వామికి పాత నేర చరిత్ర ఉంది. గతంలో భార్యను వేధించిన కేసులో ఇతనికి 2017లో ఐదు సంవత్సరాల జైలు శిక్ష పడింది (ఆ వేధింపుల కారణంగానే ఆమె ఆత్మహత్య చేసుకుంది). జైలు నుండి విడుదలైన తర్వాత, శ్రీకాకుళానికి చెందిన రాధమ్మ అనే మహిళను వివాహం చేసుకుని, తన ఆధార్ కార్డ్ చిరునామాను శ్రీకాకుళానికి మార్చాడు. విలాసవంతమైన జీవితానికి, దైనందిన అవసరాలకు సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో మళ్లీ దొంగతనాలు మరియు ఆస్తుల సంబంధిత నేరాలకు పాల్పడటం ప్రారంభించాడు. నమ్మదగిన సమాచారం మేరకు, టోలిచౌకి పోలీసులు సికింద్రాబాద్‌లోని 'పాట్ మార్కెట్' వద్ద దాడి చేసి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. దోచుకున్న సొత్తును అక్కడ విక్రయించి, తన స్వస్థలమైన శ్రీకాకుళం పారిపోవడానికి ప్రణాళిక సిద్ధం చేసుకుంటుండగా పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు.సౌత్ వెస్ట్ జోన్ డిసిపి జి. చంద్రమోహన్ మార్గదర్శకత్వంలో, టోలిచౌకి డివిజన్ ఏసీపీ సయ్యద్ ఫయాజ్ పర్యవేక్షణలో.. టోలిచౌకి ఎస్‌హెచ్ఓ ఎల్. రమేష్ నాయక్, అడిషనల్ ఇన్‌స్పెక్టర్ జి. బలరాజ్, సబ్-ఇన్‌స్పెక్టర్ ఎస్. రవి కుమార్ , క్రైమ్ టీమ్ సిబ్బంది అత్యంత వృత్తిపరమైన నైపుణ్యంతో, వేగంగా స్పందించి నిందితుడిని అరెస్ట్ చేసి, చోరీకి గురైన సొత్తును రికవరీ చేశారు. సందర్భంగా ఉన్నతాధికారులు సదరు బృందాన్ని అభినందించారు.

# పోర్టల్ ద్వారా రికవరీ చేసిన 26 మొబైల్ ఫోన్లను బాధితులకు అందజేత

**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, జూన్ 3 (పీపుల్స్ న్యూస్):**
వివిధ సమయాల్లో పోగొట్టుకున్న లేదా దొంగతనానికి గురైన 26 మొబైల్ ఫోన్లను పోలీసులు విజయవంతంగా రికవరీ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం టోలిచౌకి డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ సయ్యద్ ఫయాజ్ పర్యవేక్షణలో, టోలిచౌకి పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ సమయాల్లో పోగొట్టుకున్న లేదా దొంగతనానికి గురైన 26 మొబైల్ ఫోన్లను పోలీసులు విజయవంతంగా రికవరీ చేశారు. వీటి అంచనా విలువ సుమారు రూ. 5,00,000 లక్షలు చట్టపరమైన ప్రక్రియల అనంతరం ఈ నెల 3న 26 మొబైల్ ఫోన్లు (విలువ సుమారు రూ. 5,00,000 లక్షలు ఉంటుందని తెలిపారు. సాంకేతిక దర్యాప్తులో సి.ఇ.ఐ.ఆర్ పోర్టల్ పోషించిన కీలక పాత్రను వివరించారు. బాధితులు తమ ఫోన్లు పోగొట్టుకున్నప్పుడు సి.ఇ.ఐ.ఆర్ పోర్టల్‌లో నమోదు చేసిన వివరాల ఆధారంగా, టోలిచౌకి క్రైమ్ టీమ్ సాంకేతిక దర్యాప్తును వేగవంతం చేసింది.ఈ ఫోన్లు దేశంలోని వివిధ రాష్ట్రాలైన బీహార్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, తమిళనాడు, ఛత్తీస్‌గఢ్, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర మరియు చెన్నైలలో ఉన్నట్లు గుర్తించి, అక్కడి నుండి వీటిని విజయవంతంగా రికవరీ చేశారు. చట్టపరమైన అన్ని ఫార్మాలిటీస్ పూర్తి చేసిన తర్వాత, ఈ రోజు బాధితులను పిలిపించి వారి సమక్షంలోనే ఫోన్లను సరిచూసి, సురక్షితంగా అందజేశారు. ఈ సందర్భంగా బాధితులు తమ ఫోన్లను త్వరితగతిన రికవరీ చేసినందుకు టోలిచౌకి పోలీసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

**పోలీసుల కీలక సూచన:**
ప్రజలు ఎవరైనా తమ మొబైల్ ఫోన్లను పోగొట్టుకుంటే లేదా దొంగతనానికి గురైతే, ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పాటు, కేంద్ర ప్రభుత్వ అధికారిక CEIR పోర్టల్ ద్వారా కూడా ఫిర్యాదు నమోదు చేయాలని ఏసీపీ గారు సూచించారు. దీనివల్ల ఫోన్లను త్వరగా ట్రాక్ చేసి, రికవరీ చేయడానికి వీలవుతుందని స్పష్టం చేశారు.టోలిచౌకి డివిజన్ ఏసీపీ సయ్యద్ ఫయాజ్ మార్గదర్శకత్వంలో.. టోలిచౌకి ఇన్‌స్పెక్టర్ ఎల్. రమేష్ నాయక్, అడిషనల్ ఇన్‌స్పెక్టర్ జి. బలరాజ్, డి.ఎస్.ఐ ఎస్. రవి కుమార్ , క్రైమ్ టీమ్ సిబ్బంది ఈ ఆపరేషన్‌లో అత్యంత ప్రతిభ కనబరిచి ఈ ఫోన్లను రికవరీ చేశారు.






# ఫుడ్ ప్లానెట్ ప్రైజ్--2026' ఏపీకి లభించడం గర్వకారణం



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ ప్రకృతి వ్యవసాయ కార్యక్రమానికి అంతర్జాతీయ స్థాయిలో అరు దైన గౌరవం లభించింది. ప్రతిష్ఠాత్మక 'ఫుడ్ ప్లానెట్ ప్రైజ్--2026' పురస్కారం ఆంధ్ర ప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయ కార్యక్రమం ఫ్రీ)కు దక్కింది. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. 'ఫుడ్ ప్లానెట్ ప్రైజ్--2026' రాష్ట్రానికి లభించడం గర్వకారణమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దార్శనికతతో రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయం విజయవంతంగా అమల వుతోందన్నారు. రైతులు, గ్రామీణ మహిళలు, వ్యవసాయ శాఖ అధికారులు, =ఋూ సంస్థ, శాస్త్రవేత్తల సమిష్టి కృషి ఫలితంగానే ఈ అంతర్జాతీయ గుర్తింపు లభించిందని తెలిపారు. ప్రపంచ స్థాయిలో లభించిన ఈ పురస్కారాన్ని రాష్ట్రంలోని లక్షలాది మంది రైతులకు అంకితం చేస్తున్నామని మంత్రి వెల్లడించారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతోందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో విజయవంతమైన ఈ నమూనాను దేశంలోని 21 రాష్ట్రాలతో పాటు విదేశాల్లో కూడా అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. సుస్థిర వ్యవసాయ రంగంలో ఆంధ్రప్రదేశ్ ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తోందని మంత్రి పేర్కొన్నారు. ఈ అంతర్జాతీయ గుర్తింపు రైతాంగ అభివృద్ధికి కొత్త అవకాశాలు తీసుకురావడంతో పాటు ప్రకృతి వ్యవసాయానికి మరింత ప్రోత్సాహాన్ని అందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# జులై నెలలోనే ముహూర్తం, విశాఖ, విజయవాడ సహా ఈ 11 నగరాలకు పండగే!

ఆంధ్రప్రదేశ్ రోడ్లపై కొత్త ఆర్టీసీ బస్సులు పరుగులు తీయనున్నాయి.. ప్రస్తుతం ఉన్న పాత బస్సులు స్థానంలో కొత్తగా విద్యుత్ బస్సులు రాబోతున్నాయి. రాష్ట్రంలో దశలవారీగా ఏకంగా 6వేల బస్సులు (5,500 ఎలక్ట్రిక్ బస్సులు, 500 సీఎన్‌జీ బస్సులు) తీసుకురాబోతున్నారు. ఆర్టీసీలో ప్రస్తుతం ఉన్న సిటీ బస్సులు, పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్, డీలక్స్ బస్సుల్లో కాలం చెల్లిన వాటి స్థానంలో ఈ విద్యుత్ బస్సులు రాబోతున్నాయి. ఏపీకి కేంద్రం ప్రధానమంత్రి ఈ-బస్ సేవ పథకం కింద కేటాయించిన 750 బస్సుల్లో 300 బస్సులు జులై నెలలో అందుబాటులోకి రానున్నాయి.. మిగిలిన 450 బస్సులు ఆగస్టులో రోడ్డెక్కుతాయి. ఈ బస్సులు 11 నగరాలకు కేటాయించారు. విశాఖపట్నం, కాకినాడ, రాజమహేంద్రవరం, విజయవాడ, గుంటూరు, అమరావతి, నెల్లూరు, తిరుపతి, కర్నూలు, కడప, అనంతపురానికి ఈ బస్సులు కేటాయించనున్నారు.




కేంద్రం తిరుమల ఘాట్‌లో డీజిల్ బస్సుల స్థానంలో నడిపేందుకు మరో 300 ఎలక్ట్రిక్ బస్సులు కేటాయించింది. ఈ బస్సులకు కేంద్రం టెండర్లు పిలవగా ఈ వారంలో ఓపెన్ చేయనున్నారు. ఏపీఎస్ఆర్టీసీ గ్రాస్ కాస్ట్ కాంట్రాక్ట్ విధానంలో 1,450 విద్యుత్ బస్సులు తీసుకోవాలని ప్లాన్ చేసింది. జులైలో టెండర్లు పిలిచి.. 2027 మార్చి నాటికి కొత్త బస్సులు అందుబాటులోకి వచ్చేలా కసరత్తు చేస్తున్నారు. కేంద్రం పూర్వోదయ పథకం కింద విద్యుత్ బస్సుల్ని రాష్ట్రాలకు మంజూరు చేస్తోంది.. ఏపీకి కూడా వెయ్యి కేటాయించనుంది. అలాగే కేంద్ర ప్రభుత్వ పథకమైన పీఎం ఈ-డ్రైవ్ కింద మరో 2 వేల బస్సుల కోసం ప్రతిపాదించి కేంద్రానికి పంపారు. ఈ విద్యుత్ బస్సులతో పాటుగా మరో 500 సీఎన్‌జీ బస్సుల్ని తీసుకోవాలని ఆర్టీసీ భావిస్తోంది. సీఎన్‌జీ అందుబాటులో ఉండే నగరాలు, పట్టణాల్లో ఈ బస్సుల్ని నడిపేలా ప్లాన్ చేస్తోంది. ఈ బస్సులకు సంబంధించి సీఎన్‌జీ కంపెనీలతో చర్చలు జరుగుతున్నాయి. కొత్తగా రాబోయే బస్సులు ప్రస్తుతం ఉన్న రంగులే ఉంటాయని.. ప్రయాణికులకు గందరగోళం లేకుండా ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెబుతున్నారు. ఏపీ ప్రభుత్వం మహిళల కోసం స్త్రీ శక్తి పథకం పేరుతో ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించేందుకు అవకాశం కల్పిస్తోంది. అలాగే దివ్యాంగులు కూడా ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించేలా దివ్యాంగ శక్తి పేరుతో పథకాన్ని అమలు చేస్తున్నారు. ఈ రెండు పథకాలు అమలుతో ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే వారి సంఖ్య పెరిగింది. అప్పటి నుంచి ఆర్టీసీ బస్సుల సంఖ్య పెంచాలనే డిమాండ్ ఉంది.. ఈ కొత్త బస్సులు అందుబాటులోకి వస్తే ప్రయాణికుల కష్టాలు తీరనున్నాయి. కొత్తగా రాబోతున్న కొన్ని విద్యుత్ బస్సుల్ని విశాఖపట్నం నుంచి కొత్తగా ప్రారంభంకాబోతున్న భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు నడపాలని నిర్ణయించారు.

# వేలేరుపాడులో ఘోర అగ్ని ప్రమాదం - ఇద్దరు మహిళలు సజీవదహనం

**ఏలూరు జిల్లా :** వేలేరుపాడులో సోమవారం అర్ధరాత్రి దాటాక సంభవించిన అగ్నిప్రమాదంలో ఇద్దరు మహిళలు సజీవదహనమయ్యారు. గాఢ నిద్రలో ఉండగా ఇంటికి అగ్ని కీలలు అంటుకోవడంతో ఇంట్లోనే ఉన్న మహిళలు మృత్యువాత పడ్డారు. వేలేరుపాడు గ్రామానికి చెందిన వలగాని సావిత్రి (60) నివసిస్తున్న ఇంటికి సుమారు రాత్రి రెండు గంటల ప్రాంతంలో నిప్పంటుకోగా పక్కనే ఉన్న మరో ఇల్లు కూడా కాలిపోయింది. ఈ ఘటనలో సావిత్రితో పాటు తెలంగాణలోని సూర్యాపేట జిల్లా కాచర్లపాడుకు చెందిన సావిత్రి వదిన పూలమ్మ (65) సైతం అగ్నికి ఆహుతయ్యారు. ఘటనా స్థలానికి కుక్కునూరు సీఐ రమేశ్? బాబు చేరుకుని సంబంధిత వివరా లు సేకరిస్తున్నారు. ప్రమాదవశాత్తు ఇంటికి నిప్పు అంటుకుని మృతి చెందారా? లేకపోతే వేరే ఏమైనా కారణాలు ఉన్నాయా అనే కోణం లో



పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. క్లూస్‌టీంలు సైతం సంబంధిత వివరాలు సేకరించింది. బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే బాలరాజు పరామర్శించి అన్నివిధాలా ఆదుకుంటామని వారికి హామీ ఇచ్చారు. ఈ ఘటనపై విచారణ చేయాలని ఎంపీ మహేశ్ కుమార్ అధికారులను ఆదేశించారు. దీనిని అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. ఘటనపై పలు అనుమానాలు : మహిళల మృతిపై కుటుంబ సభ్యుల్లో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సావిత్రి ఉంటున్న ఇల్లు రేకులతో ఉండగా, చుట్టూ గోడలకు బదులు వెదురు తడికలు కట్టారు. చుట్టూ ఉన్న వెదురు తడికలకు మంటలు అంత తీవ్ర స్థాయిలో అంటుకోవడం, మంటలు చెలరేగే సమయంలో వీరు ప్రతిఘటించే ప్రయత్నం కూడా వ్యక్తమవుతున్నాయి. వేర్వే రు మంచాలపై నిద్రిస్తున్న సావిత్రి, పూ లమ్మ కూడా కదలకుండా అలాగే ఉండిపోయి మృతి చెందడంపై కూడా పలు సందేహాలు వస్తున్నాయి. సావిత్రి గొలుసు దుకాణాన్ని నడుపుతున్న నేపథ్య ంలో ప్రమాదవశాత్తు జరిగిందా లేక మరే కారణాలు ఉన్నాయా అనే అనుమానాలు మరింత ఎక్కువవుతున్నాయి.

# యువత ఓటు హక్కు వినియోగించండి.. ప్రజాప్రతినిధులను ప్రశ్నించండి

**నెల్లూరు, జూన్ :** నేటి విద్యార్థులు వివిధ రంగాల్లో కెరీర్ అవకాశాలపై ఆసక్తి చూపుతున్నప్పటికీ, సైన్యం, రాజకీయాల వంటి ప్రజాసేవా రంగాలపై ఆసక్తి కనపరిచేవారి సంఖ్య తగ్గిపోతోందని నెల్లూరు రూరల్ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వ్యాఖ్యానించారు. (బుధవారం) నెల్లూరు నగరంలోని వోవెల్ జూనియర్ కాలేజీ ఐఐటీ, నీట్ అకాడమీలో జాతీయ స్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థుల అభినందన సభ జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోటంరెడ్డి, విద్యాసంస్థల అధినేత వేణు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోటంరెడ్డి మాట్లాడుతూ.. ప్రజలు ఓటు వేసి ప్రజాప్రతినిధులను ఎన్నుకుంటారని, ఎన్నికల సమయంలో ప్రజల మధ్యకు వెళ్లిన నాయకులు గెలిచిన తర్వాత కూడా అదే విధంగా ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడం ప్రతి ప్రజాప్రతినిధి బాధ్యత అని పేర్కొన్నారు. విద్యార్థులు కేవలం చదువులకే పరిమితం కాకుండా సమాజంలో జరుగుతున్న పరిణామాలను కూడా తెలుసుకోవాలని ఎమ్మెల్యే



కోటంరెడ్డి సూచించారు. సామాజిక, రాజకీయ పరిస్థితులపై అవగాహన పెంచుకోవాలని, ప్రజాప్రతినిధులను ప్రశ్నించే ధైర్యం కలిగి ఉండాలని చెప్పుకొచ్చారు. ఓటు హక్కు వచ్చిన వెంటనే దానిని వినియోగించుకోవాలని, మంచి నాయకులను ఎన్నుకోవడం ద్వారా సమాజాభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. 'మనకెందుకులే' అనే నిర్లక్ష్య ధోరణి సమాజానికి నష్టాన్ని కలిగిస్తుందని, ప్రతి పౌరుడు బాధ్యతతో వ్యవహరించాలని పేర్కొన్నారు. యువత దేశ భవిష్యత్తు అని, విద్యతో పాటు సామాజిక బాధ్యత కూడా అవసరమని తెలిపారు. ఈ విద్యాసంస్థకు చెందిన 22 మంది విద్యార్థులు జాతీయ స్థాయిలో ర్యాంకులు సాధించడం ఎంతో గర్వకారణమని అభినందించారు.

# అమరావతిపై జగన్ విషం చిమ్ముతున్నారు



**అమరావతి, జూన్ 03:** ఏపీ రాజధాని అమరావతి, రాష్ట్ర అభివృద్ధిపై వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విషం చిమ్ముతున్నారని.. బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం ప్రకటన విడుదల చేశారు. జగన్ వైఖరి వల్ల రాష్ట్రానికి పరిశ్రమలు వచ్చే పరిస్థితి లేదని, ఆయన రాష్ట్రాన్ని ఎప్పటికీ అభివృద్ధి చేయనివ్వరని విమర్శించారు. రాజధాని విషయంలో స్థిరత్వం లేకపోవడమే వైసీపీ సిద్ధాంతమని మంత్రి సవిత దుయ్యబట్టారు. "రాజధానిపై రోజుకో మాట, పూటకో ప్రకటన చేయడం జగన్‌కు అలవాటుగా మారింది. గతంలో అసెంబ్లీ సాక్షిగా అమరావతిని రాష్ట్ర రాజధానిగా స్వాగతిస్తున్నామని జగన్ స్వయంగా చెప్పలేదా?" అని మంత్రి సవిత ప్రశ్నించారు. "మాట తప్పను, మడమ తిప్పను అని చెప్పుకొనే జగన్.. అధికారంలోకి రాగానే మూడు రాజధానుల డ్రామా తెరపైకి తెచ్చి ఏ ప్రాంతాన్నీ అభివృద్ధి చేయకుండా వదిలేశారని మండిపడ్డారు.

# ముఖ్యమంత్రి అంటే విజన్ ఉండాలి.. జగన్‌కు లేదు

**అమరావతి, జూన్ 3:** రాజధాని ప్రాంతంలో మంత్రి నారాయణ బుధవారంపర్యటించారు. ఈ సందర్భంగా కొండవీటి వాగు, పాలవాగు ప్రవాహ మార్గాలను, పెనుమాక రిజర్వాయర్‌ను పరిశీలించారు. రాజధాని రోడ్డుల నిర్మాణం జరుగుతున్న ప్రాంతాలలో వాగుల ప్రవాహానికి ఆటంకాలు లేకుండా చూడాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. నిర్మాణం జరుగుతున్న వంతెనల క్రింది భాగంలో మట్టి పూడిక తీతలు త్వరగా తొలగించాలని ఆదేశించారు. అనంతరం మంత్రి ఏబీఎన్-ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ.. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి.. మావిగాన్ వ్యాఖ్యలపై తీవ్ర స్థాయిలో



మండిపడ్డారు. జగన్ మావిగాన్ వ్యాఖ్యల పట్ల చిన్న పిల్లలు కూడా నవ్వుకుంటున్నారన్నారు. జగన్ బాధ్యతారాహిత్యంగా మాట్లాడుతున్నారని వ్యాఖ్యానించారు. తెలంగాణకు వచ్చే ఆదాయం హైదరాబాద్ నుంచి వస్తుందని.. అమరావతి ఆదాయం అన్ని జిల్లాలకు పంచుతారని మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి అంటే విజన్ ఉండాలని.. జగన్‌కు లేదంటూ వ్యాఖ్యానించారు. రైతులను ల్యాండ్ పూలింగ్‌కు రావాలని మరోసారి కోరుతున్నట్లు తెలిపారు. రైతుల దగ్గర బలవంతంగా తీసుకోకూడదనే ఇప్పటి వరకు ల్యాండ్ అక్విజేషన్‌కు వెళ్లలేదన్నారు. 2028 ఆగస్టు నాటికి రాజధాని దాదాపు సిద్ధం అవుతుందని స్పష్టం చేశారు. నేటికి నయా రాయపూర్ నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. జగన్ డేటా తీసుకుని మాట్లాడాలని హితవు పలికారు. అమరావతిలో పనులు వేగంగా జరుగుతున్నాయని మంత్రి తెలిపారు. వర్షాకాలం వచ్చేలోగా ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తున్నామన్నారు. గత వర్షాకాలం పశ్చిమ బైపాస్ కింద వాగులు పూడిపోవడంతో వాటర్ వెనక్కి తన్నిందని.. వెస్టర్న్ బైపాస్ దగ్గర 2 బ్రిడ్జి పనులు జరుగుతుండగా మరో 69 బ్రిడ్జిల నిర్మాణం జరుగుతాయన్నారు. వెస్టర్న్ బైపాస్ వద్ద వెంట్స్‌ను పదిరోజుల్లో క్లియర్ చేస్తామని చెప్పారు. అమరావతి వాటర్ ఫ్లో కోసం నెదర్లాండ్స్ వాళ్లతో మాట్లాడి డిజైన్ చేశామన్నారు. పనులు జరుగుతున్నప్పుడు కొన్ని ఇబ్బందులు ఉంటాయని వెల్లడించారు.

# సమస్యల శాశ్వత పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలి

- సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్







**సైబరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, జూన్ 3 (పీపుల్స్ న్యూస్) :** సమస్యల శాశ్వత పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్ అధికారులను ఆదేశించారు. వర్షాకాలం నేపథ్యంలో రోడ్లపై వరద నీరు నిల్వ ఉండకుండా, ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పరిస్థితులను సమీక్షించారు. ఈ సందర్భంగా సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్, మునిసిపల్ కమిషనర్ సృజనతో కలిసి సైబరాబాద్ పరిధిలోని పలు సమస్యాత్మక ప్రాంతాలను సందర్శించి, వర్షాకాలంలో నీటి నిల్వలు ఏర్పడే ప్రాంతాలను పరిశీలించారు. సంబంధిత ఇంజనీరింగ్ విభాగాల అధికారులతో కలిసి పరిస్థితులను సమీక్షించి అవసరమైన చర్యలపై సూచనలు చేశారు. ఐటీ కారిడార్ పరిధిలోని మల్కం చెరువు -- బయోడైవర్సిటీ జంక్షన్ సమీపంలోని కేర్ హాస్పిటల్ వద్ద భారీ వర్షాల సమయంలో రోడ్లపై వరద నీరు చేరుతున్న ప్రాంతాలను పరిశీలించారు. అదేవిధంగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ రోడ్, కొండాపూర్‌లోని హర్ష టయోటా షోరూం జంక్షన్ తదితర ప్రాంతాల్లో వర్షాకాలంలో నీటి నిల్వలు ఏర్పడుతున్న ప్రాంతాలను గుర్తించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, వర్షాకాలంలో రోడ్లపై నీరు నిల్వ ఉండటం వల్ల ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రజా రవాణా వ్యవస్థ సజావుగా కొనసాగేందుకు మునిసిపల్ అధికారులు, పోలీసులు, ఇంజనీరింగ్ విభాగాలు సమన్వయంతో పనిచేస్తూ సమస్యాత్మక ప్రాంతాలను ముందుగానే గుర్తించి అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ చర్యల ద్వారా వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు తగ్గడంతో పాటు ట్రాఫిక్ అంతరాయాలు నివారించబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ నారాయణ అమిత్, కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్, ఏడీసీపీ హనుమంతరావు అధికారులు పాల్గొన్నారు.

# ఏపీలో మందు బాబులకు శుభవార్త

**అమరావతి, జూన్ 3:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మందుబాబులకు ఆ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ శుభవార్త చెప్పింది. ఏపీ ఎక్సైజ్ శాఖ తీసుకున్న ఈ సరికొత్త నిర్ణయం ఇప్పుడు మద్యం ప్రియుల మధ్య హాట్




టాపిక్‌గా మారింది. రాష్ట్రంలో ఇకపై కొత్త సైజుల్లో అంటే 150ఎత్రీ, 200ఎత్రీ మద్యం సీసాలు కూడా మార్కెట్లోకి అందుబాటులోకి రానున్నాయి. ఇప్పటివరకు ఉన్న నిబంధనల ప్రకారం కాకుండా.. వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా ఈ కొత్త సైజుల్లో మద్యం సీసాలను తయారు చేసేందుకు అనుమతి ఇవ్వాలని పలు ప్రముఖ లిక్కర్ తయారీ కంపెనీలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాయి. కంపెనీల అభ్యర్థనను సానుకూలంగా పరిశీలించిన ఎక్సైజ్ శాఖ, పాత నిబంధనలను సవరిస్తూ తాజాగా అధికారిక ఉత్తర్వులు జారీచేసింది. ఈ నూతన ఉత్తర్వులలో భాగంగా కొత్త పరిమాణాల్లో వచ్చే మద్యం బాటిళ్లకు సంబంధించి ఒక కేస్‌లో (బాక్స్) ఖచ్చితంగా ఎన్ని సీసాలు ఉండాలి అనే ప్యాకింగ్ నిబంధనలను కూడా ఎక్సైజ్ శాఖ స్పష్టంగా ఖరారు చేసింది. అయితే కొత్త సైజుల్లో మద్యం వస్తున్నప్పటికీ ధరల విషయంలో ఎలాంటి అదనపు మార్పులు ఉండబోవని అధికారులు స్పష్టంచేశారు. ప్రస్తుతం మార్కెట్లో అమల్లో ఉన్న ధరల విధానమే ఈ కొత్త పరిమాణంలోని సీసాలకు కూడా వర్తించనుంది.

# మాజీ ఎమ్మెల్సీ కిడ్నాప్- రూ.3 కోట్లకు డీల్- చివరికి ఏమైందంటే?

**కర్ణాటక** :మాజీ ఎమ్మెల్సీ దయానంద రెడ్డిని కిడ్నాప్ ఘటన రాష్ట్రంలో సంచలనం సృష్టించింది. రూ.10 కోట్లకు సుపారీ మాట్లాడుకుని కిడ్నాప్ చేయగా, ప్లాన్ రివర్స్? అయ్యింది. అదే డబ్బులు తానే ఇస్తానని చెప్పి, కిడ్నాపర్లను బురిడీ కొట్టించి తప్పించుకున్నారు. తర్వాత పోలీసులను ఆశ్రయించడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది.అసలేం జరిగిదంటేఅనేకల్ తాలూకాలోని హీలలిగె సమీపంలో దయానంద రెడ్డికి చెందిన గోల్డ్ కాయిన్ క్లబ్ వద్ద ఈ కిడ్నాప్ జరిగింది. సోమవారం అర్ధరాత్రి క్లబ్ నుంచి బయటకు వస్తున్న సమయంలో బైక్‌పై వచ్చిన ఇద్దరు వ్యక్తులు ఆయన కారును అడ్డగించారు. "మీకు గిఫ్ట్ బాక్స్ వచ్చింది" అంటూ ఒక పెట్టె చూపించారు. దానిని తీసుకునేందుకు దయానంద కారు డోర్ తెరిచిన వెంటనే దుండగులు లోపలికి చొరబడి డ్రైవర్‌పై తుపాకీ గురిపెట్టారు. అలాగే తాము చెప్పిన దిశగా వాహనం నడపాలని డ్రైవర్?ను బెదిరించారు.రూ.10 కోట్ల సుపారీఅదే సమయంలో ఎర్ర రంగు కారులో వచ్చిన మరో ఇద్దరు దుండగులు వారిని అనుసరించారు. అనంతరం దయానంద రెడ్డి, ఆయన డ్రైవర్‌ను నిందితులు



అట్టిబెలె కేఎచ్‌బీ లేఔట్ ప్రాంతానికి తీసుకెళ్లారు. అక్కడ తమ ప్రాణాలు తీసేస్తామని బెదిరించినట్లు వారు తెలిపారు. తమకు ఎవరో రూ.10 కోట్ల 'సుపారీ' ఇచ్చారని, అంతే కాకుండా ఆయన్ను హత్య చేయాలని ఆదేశించారని చెప్పినట్లు పోలీసు వర్గాలు వెల్లడించాయి.ఫోన్? నెంబర్ ఇబెదిరించినట్లు వారు తెలిపారు. తమకు ఎవరో చ్చి?ఈ సందర్భంగా దయానంద రెడ్డి ప్రాణభయంతో నిందితులను వేడుకున్నట్లు సమాచారం. "నన్ను చంపొద్దు, మీకు కావాల్సిన డబ్బు నేనే ఇస్తాను" అని చెప్పడంతో కిడ్నాపర్లు రూ.3 కోట్లు డిమాండ్ చేశారు. అయితే వెంటనే అంత మొత్తాన్ని సమకూర్చలేనని, ఉదయం బ్యాంకు తెరిచిన తర్వాత ఇస్తానని ఆయన చెప్పడంతో నిందితులు అంగీకరించారు. అనంతరం తమ మొబైల్ ఫోన్ నంబర్ ఇచ్చి, డబ్బు సిద్ధమైన తర్వాత సంప్రదించాలని సూచించి అక్కడే వదిలి వెళ్లిపోయినట్లు తెలుస్తోంది."రాత్రి 12 గంటల సమయంలో బొమ్మసంద్రలోని గోల్డ్ కాయిన్ క్లబ్ నుంచి బయటకు వచ్చాను. ఇద్దరు వ్యక్తులు బైక్‌పై వచ్చి గిఫ్ట్ బాక్స్ ఉందన్నారు. వెంటనే కారు డోర్ తెరిచి తుపాకీతో బెదిరించారు. తర్వాత ఎర్ర కారు కూడా అక్కడికి వచ్చింది. నన్ను, డ్రైవర్‌ను కలిసి కిడ్నాప్ చేసి కేఎచ్‌బీ లేఔట్‌లోని ఓ ప్రాంతానికి తీసుకెళ్లారు. తెల్లవారుజామున 4.30 గంటల వరకు కారులోనే ఉంచారు.'– దయానంద రెడ్డి, మాజీ ఎమ్మెల్సీరూ.10 కోట్లకు బదులు రూ.3 కోట్లుతమని కిడ్నాప్? చేసిన నిందితులు ట్రేడింగ్‌లో నష్టపోయి అప్పుల్లో కూరుకుపోయారని వారు చెప్పినట్లు దయానంద తెలిపారు. ఆయన గురించి వికీపీడియాలో తెలుసుకుని, ఆయన చాలా ధనవంతుడని భావించి, డబ్బు కోసం లక్ష్యంగా ఎంచుకున్నారని వారు చెప్పారని అన్నారు. రూ.10 కోట్ల సుపారీకి బదులుగా రూ.3 కోట్లు ఇస్తే మిమ్మల్ని వదిలేస్తామని చెప్పారని వెల్లడించారు. దాంతో ప్రాణాల కోసం తాను డబ్బు ఇస్తానని చెప్పడంతో నిందితులు ఆయన్ని విడుదల చేశారని ఆయన తెలిపారు.ముందుగానే నిఘా పెట్టి కిడ్నాప్?అలాగే, నిందితులు దాదాపు 15 రోజుల క్రితమే ఈ ప్రాంతానికి వచ్చి యాదవనహళ్లి సమీపంలో ఓ ఇల్లు అద్దెకు తీసుకుని ధనవంతులను కిడ్నాప్ చేసే పథకం రచించినట్లు ఆయన ఆరోపించారు. తనపై ముందుగానే నిఘా పెట్టి ఈ దాడికి పాల్పడినట్లు తెలిపారు. ఈ ఘటనపై దయానంద రెడ్డి అట్టిబెలె పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

# ఆన్‌లైన్ గేమింగ్ బెట్టింగ్‌లపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు




**ఢిల్లీ, జూన్ 3 :** ఆన్‌లైన్ గేమింగ్ బెట్టింగ్‌లపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. నైపుణ్యంతో కూడిన ఆటలైనా సరే.. డబ్బులు పెట్టి బెట్టింగ్ కాస్తే రాజ్యాంగ రక్షణ ఉండదని న్యాయస్థానం తేల్చిచెప్పింది. ఆన్‌లైన్ బెట్టింగ్‌లను నిషేధిస్తూ తమిళనాడు, కర్ణాటక ప్రభుత్వాలు చేసిన చట్టాలు పూర్తిగా చెల్లుతాయని స్పష్టం చేసింది. ఆన్‌లైన్ జూదాలను నిషేధించే పూర్తి అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకే ఉంటుందని వెల్లడించింది. బెట్టింగ్ వ్యాపారం ఎవరికీ 'మౌలిక హక్కు' కాదని ధర్మాసనం తేల్చిచెప్పింది. దీంతో ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల నిర్వాహకులకు, గేమింగ్ కంపెనీలకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది.ఆన్‌లైన్ రమ్మీ, పోకర్ వంటి యాప్‌లలో డబ్బులు పందెంగా పెట్టడాన్ని సుప్రీంకోర్టు తీవ్రంగా తప్పుపట్టింది. గతంలో రాష్ట్ర ప్రభుత్వాల నిషేధ చట్టాలను కొట్టివేస్తూ మద్రాస్, కర్ణాటక హైకోర్టులు ఇచ్చిన తీర్పు లను సుప్రీంకోర్టు సమర్థించింది. రాజ్యాంగం ప్రకారం బెట్టింగ్, జూదం అంశాలపై చట్టాలు చేసే సర్వాధికారాలు రాష్ట్రాలకే ఉన్నాయని స్పష్టం చేసింది. ఆట ఆడటానికి నైపుణ్యం అవసరమైనప్పటికీ, దానిపై డబ్బుల పందేలు కాస్తే అది జూదం కిందకే వస్తుందని న్యాయస్థానం తీర్పునిచ్చింది.ఆన్‌లైన్ వ్యసనాల వల్ల యువత అప్పుల పాలై, ఆత్మహత్యలు చేసుకుంటున్న సామాజిక పరిస్థితులను సుప్రీంకోర్టు పరిగణనలోకి తీసుకుంది. సమాజ హితం, శాంతిభద్రతల దృష్ట్యా ఆన్‌లైన్ గేమింగ్ ప్లాట్‌ఫారమ్‌లపై నిషేధం విధి ంచడం సరైన దేనని న్యాయస్థానం సమర్థించింది. సుప్రీ ంకోర్టు తాజా తీర్పుతో దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లోనూ ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల నిషేధానికి మార్గం సుగమమైంది. జస్టిస్ జేబీ పార్థీవాలా, జస్టిస్ ఆర్. మహాదేవన్‌లతో ధర్మాసనంచరిత్రాత్మక తీర్పు వెలువడింది.

# సీబీఎస్‌ఈ నూతన చీఫ్‌గా ప్రశాంత్ సీతారామ్ నియామకం





**న్యూఢిల్లీ:**ఆన్-స్క్రీన్ మార్కింగ్ విధానంపై వివాదం నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్() నూతన చీఫ్‌గా సీనియర్ ఐఏఎస్ అధికారి లోఖండే ప్రశాంత్ సీతారామ్‌ను నియమించింది. అలాగే.. ఐఐఎస్ ఆఫీసర్, సీనియర్ బ్యూరోక్రాట్ అయిన వరుణ్ భరద్వాజ్‌కు సీబీఎస్‌ఈ కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించింది. 12వ తరగతి పరీక్షలకు సంబంధించిన డిజిటల్ మూల్యాంకన వ్యవస్థలో అవకతవకలు జరిగాయనే ఆరోపణల నేపథ్యంలో సీబీఎస్‌ఈ ఛైర్మన్ రాహుల్ సింగ్, కార్యదర్శి హిమాన్షు గుప్తాలను జాతీయ విద్యా మండలి నుంచి బదిలీ చేసిన కొన్ని గంటలకే ఈ నియామకాలు జరిగాయి.అరుణాచల్‌ప్రదేశ్, గోవా, మిజోరం, ఇతర కేంద్రపాలిత ప్రాంతాల() కేడర్‌కు చెందిన 2001 బ్యాచ్ ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ అధికారి అయిన సీతారాం, ప్రస్తుతం హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖలో అదనపు కార్యదర్శిగా పనిచేస్తున్నారు. కాగా, 2008 ఇండియన్ ఇన్ఫర్మేషన్ సర్వీస్) బ్యాచ్‌కు చెందిన భరద్వాజ్ ప్రస్తుతం విద్యా మంత్రిత్వ శాఖలో డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు.సీబీఎస్‌ఈ ఓఎస్ఎమ్ వ్యవస్థ సంబంధిత సేవలపై విచారణ జరిపేందుకు ప్రభుత్వం తాజాగా ఓ కమిటీని ఏర్పాటు చేసింది. నేపథ్యంలో సీబీఎస్‌ఈలో వివాదం రాజుకున్న సంగతి తెలిసిందే.

# టీఎంసీలో తిరుగుబాటు.. 59 మంది ఎమ్మెల్యేల సంతకాలతో స్పీకర్‌కు లేఖ


**కోల్‌కతా:** పశ్చిమబెంగాల్‌లోని విపక్ష తృణమూల్ కాంగ్రెస్ (ఎ్టీఉ)లో కీలక పరిణామం చోటుచేసుకుంది. తనకు 59 మంది పార్టీ ఎమ్మెల్యేల మద్దతు ఉందంటూ ఇటీవల పార్టీ నుంచి బహిష్కరణ గురైన ఎమ్మెల్యే రితబ్రత బెనర్జీ క్లెయిమ్ చేసుకున్నారు. తన వర్గం ఎమ్మెల్యేల సంతకాలతో కూడిన లేఖను అసెంబ్లీ స్పీకర్ రతీంద్ర బోస్‌కు బుధవారంనాడు అందజేశారు. అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా రితబ్రత బెనర్జీని, డిప్యూటీ లీడర్లుగా సెయిలీ సాహా, అహ్మద్ ఖాన్ పేర్లను ఈ లేఖలో ప్రతిపాదించారు.దీనికి ముందు టీఎంసీ తిరుగుబాటు ఎమ్మెల్యేలు బస్సులో అసెంబ్లీకి వచ్చారు. ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నందున తమ బలం చాటుకునేందుకు వారంతా కలిసికట్టుగా వచ్చారు. రెబల్ ఎమ్మెల్యేలకు రితబ్రత నాయకత్వం వహిస్తున్నారు. కాగా, లేఖపై సంతకాలు చేసిన ఎమ్మెల్యేలలో రితబ్రత బెనర్జీ (ఉలుబేరియా పూర్బ), సందీపన్ సహా (ఎంటల్లీ), సబీనా యాస్మిన్ (సుజాపూర్), చంద్రనాథ్ సిన్హా (బోల్పూర్), నియామత్ షేక్ (హరిహర్‌పార), సెయిలీ సాహా (కేశ్‌పూర్),



తపస్ మైతీ (దోమ్‌జూర్), అరూప్ రాయ్ (హౌరా మధ్య), ఎండీ గులామ్ రబ్బాని (గోల్పోఖర్), ఉషారాణి మోండల్ (మినాఖాన్), ప్రియాల్ పాల్ (సంక్రయిల్), గుల్షన్ ముల్లిక్ (పాంచ్లా), రతిన్ ఘోష్ (మధ్యంగ్రామ్), సుభాశిష్ దాస్ (మహేష్‌తాల), ముస్తాఫిజుర్ రెహమాన్ (భరత్‌పూర్), అఖ్రుజ్జామన్ (రఘునాథ్‌గంజ్), సమీర్ ముఖర్జీ (రతువా), ప్రసూన్ బెనర్జీ (చంచల్) ఉన్నారు.మరోవైపు, 59 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉందంటూ పార్టీ నుంచి సస్పెండయిన రితబ్రత బెనర్జీ క్లెయిమ్ చేసుకోవడం, సంతకాలతో కూడిన లేఖను స్పీకర్‌కు అందజేయడంపై మమతా బెనర్జీ అధికారింగా ఇంకా స్పందించలేదు. అయితే పార్టీ లెజిస్లేటివ్ విభాగం కీలక నియామకాల వివరాలను టీఎంసీ సీనియర్ నేత కల్యాణ్ బెనర్జీ అసెంబ్లీ స్పీకర్‌కు తెలియజేశారు. శోభన్‌దేవ్ ఛటోపాధ్యాయ్‌ను అసెంబ్లీలో విపక్ష నేతగా, ఆషిమా పాత్ర, నయన బందోపాధ్యాయ్ డిప్యూటీ లీడర్లుగా, చీఫ్ విప్‌గా ఫర్హద్ హకీమ్‌ను పార్టీ నియమించినట్టు తెలియజేశారు.పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన అభియోగంపై ఎమ్మెల్యేలు రితబ్రత బెనర్జీ, సందీపన్ సహాలను పార్టీ నుంచి ఇటీవల టీఎంసీ బహిష్కరించింది. ఈ నేపథ్యంలో తమదే అసలైన టీఎంసీ అంటూ రితబ్రత బెనర్జీ స్పీకర్‌కు లేఖ అందజేయడం సంచలనమవుతోంది. టీఎంసీకి 80 మంది శాసనసభ్యులు ఉండగా వీరిలో మూడింట రెండు వంతుల కంటే ఎక్కువ మంది మద్దతు ఉంటే ఫిరాయింపుల నిరోధక చట్టం ప్రకారం ఆ ఎమ్మెల్యేలపై వేటుపడదు. ఆ ప్రకారం తృణమూల్ కాంగ్రెస్ తిరుగుబాటు వర్గంలో 53 మంది ఎమ్మెల్యేలు తప్పనిసరిగా ఉండాలి. అయితే తనకు 59 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉందని రితబ్రత బెనర్జీ పేర్కొనడం, స్పీకర్‌ను కలిసి లేఖ ఇవ్వడంతో రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది.

# ముగ్గురు ప్రతినిధులను నియమించిన కాక్రోచ్ జనతా పార్టీ

**న్యూఢిల్లీ:** ఆన్‌లైన్‌లో సంచలనం నమోదు చేసిన కాక్రోచ్ జనతా పార్టీకీలక ప్రకటన చేసింది. పార్టీ తరపున ముగ్గురు ప్రతినిధుల పేర్లను వెల్లడించింది. విద్యా వ్యవస్థలో జరిగిన వైఫల్యాలను ప్రశ్నించేందుకు కాక్రోచ్ పార్టీ ఉద్యమిస్తున్న విషయం తెలిసిందే. కాక్రోచ్ పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దిప్కే తన ఎక్స్ అకౌంట్‌లో స్పందిస్తూ.. ఇన్వెస్టిగేట్ జర్నలిస్ట్ సౌరవ్ దాస్ ఈ పార్టీకి ముఖ్య ప్రతినిధిగా వ్యవహరించనున్నట్లు చెప్పారు. ఇక రాజకీయ పరిశోధకుడు, ఫిల్మ్‌మేకర్ విజేత దహియా, మాజీ మేనేజ్మెంట్ కన్సల్టెంట్ అశుతోష్ రాంకా ఆ సంస్థ తరపున ప్రజలతో సంభాషించనున్నారు.భారత్‌లో రాజకీయ ముఖచిత్రాన్ని మార్చాలన్న యోజనలో సీజేపీ ఉందని, ఆ పార్టీకి కొత్త




తరం నేతలు వస్తున్నారని ఎక్స్ అకౌంట్‌లో తెలిపారు. న్యాయపరమైన, చట్టపరమైన, సామాజిక అంశాల్లో జర్నలిస్టు దాస్ ఫోకస్ చేయనున్నారు. 2025 నవంబర్‌లో జరిగిన కాలుష్య వ్యతిరేక ప్రదర్శనకు నాయకత్వం వహించనున్నారు. రాజకీయ విశ్లేషకుడు దహియా.. అనేక యూట్యూబ్ క్రియేటర్ల ప్రొడక్షన్‌లో కీలక పాత్ర పోషించారు. ఐఐటీ కాన్పూర్, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌లో రాంకా చదివారు. పర్యావరణం, విద్య, యువత సంబంధిత అంశాలపై విజయవంతంగా పబ్లిక్ ప్రచారాన్ని ఆయన ఆర్గనైజ్ చేశారు.జూన్ 6వ తేదీన దీప్కే ఇండియా రానున్నారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనమా కోరుతూ సీజేపీ వ్యవస్థాపకుడు డిమాండ్ చేయనున్నారు.

## 6 రూమ్‌లకే పర్మిషన్, కానీ 24 రూమ్‌లకు బుకింగ్.. మృతుల్లో 10 మంది విదేశీయులు



**న్యూఢిల్లీ:** ఢిల్లీలోని మాల్వియా నగర్‌లో ఉన్న బిల్డింగ్‌లో జరిగిన అగ్నిప్రమాదం 21 మంది మృతిచెందారు. ఫ్లోరిష్ స్టే హోటల్‌లో పర్మిషన్ కేవలం ఆరు రూమ్‌లకు మాత్రమే ఉన్నది. కానీ ఆ స్టే ఇన్‌లో 24 రూమ్‌లకు బుకింగ్ అందుబాటులో ఉన్నట్లు తెలుస్తోంది. లైసెన్సు జారీ అంశంలో ఏవైనా ఉల్లంఘనలు జరిగాయా లేదా అన్న కోణంలో విచారణ చేపడుతున్నారు. ఢిల్లీలో ఇటీవల జరిగిన అతిపెద్ద అగ్నిప్రమాద ఘటనగా ఇది నమోదు అయ్యింది.బెడ్ అండ్ బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్ కింద ఆరు రూమ్‌లకు ఢిల్లీ టూరిజం శాఖ పర్మిషన్ ఇచ్చింది. కానీ అక్రమంగా ఆ హోటల్ గదిలో 24 రూమ్‌లను నడుపుతున్నట్లు గుర్తించారు. ఆన్‌లైన్ బుకింగ్‌లో ఆ హోటల్‌కు 24 రూమ్‌లు ఉన్నట్లు రిజర్వేషన్ చూపిస్తున్నది. అయిదు అంతస్తుల ఆ బిల్డింగ్ ప్రమాదంలో 40 మందిని రక్షించారు. ఆ బిల్డింగ్‌లో ఉన్న లెమన్ గ్రీన్ రెస్టారెంట్ నుంచి మంటలు వ్యాపించి ఉంటాయని తొలుత అనుమా నించారు. బీ అండ్ బీ ఈటరీ బిల్డింగ్ నుంచే మంటలు వ్యాప్తి చెందినట్లు అంచనాకు వచ్చారు.

# యూఎస్‌టీఆర్ వివాదాస్పద నిర్ణయం



**న్యూఢిల్లీ:** భారత్, అమెరికా దేశాల మధ్య ప్రతిపాదిత ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై న్యూఢిల్లీలో కీలకమైన ఉన్నత స్థాయి చర్చలు జరుగుతున్న వేళ.. భారత్‌కు అమెరికా ఊహించని షాకిచ్చింది. భారతదేశంలో అన్యాయమైన వాణిజ్య పద్ధతులు కొనసాగుతున్నాయని ఆరోపిస్తూ.. 'యూఎస్ ట్రేడ్ రిప్రజెంటేటివ్ కార్యాలయం భారత్‌ను దోషుల జాబితాలో చేర్చింది. భారత్ నుంచి అమెరికాకు వెళ్లే వివిధ రకాల దిగుమతులపై 10 శాతం నుంచి 12.5 శాతం వరకు అదనపు సుంకాలను విధించాలని ప్రతిపాదించింది.అమెరికా ట్రేడ్ యాక్ట్ 1974 లోని 'సెక్షన్ 301' కింద నిర్వహించిన 60 సుదీర్ఘ దర్యాప్తుల ఫలితాలను యూఎస్‌టీఆర్ అధికారికంగా విడుదల చేసింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న 54 ఆర్థిక వ్యవస్థలలో 'బలవంతపు శ్రమ ద్వారా తయారయ్యే వస్తువుల దిగుమతులను సమర్థవంతంగా నిషేధించడానికి లేదా నిరోధించడానికి తగినంత కఠినమైన చర్యలు లేవని అమెరికా తన నివేదికలో స్పష్టంచేసింది. ఈ 54 దేశాల జాబితాలోనే భారతదేశాన్ని కూడా చేర్చడం అంతర్జాతీయంగా చర్చనీయాంశమైంది.అమెరికా ట్రేడ్ రిప్రజెంటేటివ్ అంబాసిడర్ జామీసన్ గ్రీర్ ఈ విషయంపై మాట్లాడుతూ.. 'మా అత్యంత ముఖ్యమైన వాణిజ్య భాగస్వాములు బలవంతపు శ్రమతో తయారైన వస్తువుల దిగుమతుల సమస్యను పరిష్కరించడంలో విఫలం కావడం అంగీకరించలేనిది. దీనివల్ల అమెరికా కార్మికులు ప్రపంచవ్యాప్తంగా అసమానమైన, అన్యాయమైన వాతావరణంలో పోటీ పడాల్సి వస్తోంది' అని ఆగ్రహం వ్యక్తంచేశారు.

# సెక్షన్ 301' విషయంలో యూఎస్‌తో చర్చలు జరుపుతున్నాం

**అమెరికా** :వెట్టిచాకిరి చేసే కార్మికులు తయారుచేసిన దిగు మతులను నిషేధించడంలో విఫలమైన భారత్ సహా 60 దేశాలపై అదనపు సుంకాలు విధిం చాలని యూఎస్ ట్రేడ్ రిప్రజెంటేటివ్ అమెరికా ప్రభుత్వాన్ని ప్రతిపాదించడంపై ఇండియా స్పందించింది. వెట్టిచాకిరి చేసే కార్మికులు, అదనపు పారిశ్రామిక సామర్థ్యానికి సంబం ధించిన ఆందోళనలపై సెక్షన్ 301 ప్రొసీడింగ్స్ విషయంలో భారత్ అమెరికాతో సంప్రదింపులు జరుపుతోందని పేర్కొంది. అదే సమయంలో వాషింగ్టన్‌తో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాన్ని ఖరారు చేసే దిశగా కృషి చేస్తోందని పేర్కొంది. ఈ మేరకు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ ప్రకటన చేసింది.భారత్‌తో సహా 60 దేశాలపై తీసుకున్న చర్యలకు సంబంధించి యూఎస్ ట్రేడ్ రిప్రజెంటేటివ్ దర్యాప్తును పూర్తి చేసిందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ దర్యాప్తుల అనంతరం 1974 నాటి



యూఎస్ వాణిజ్య చట్టంలోని సెక్షన్ 301 ప్రకారం ఈ 60 దేశాల దిగుమతులపై అదనపు సుంకాలను విధించాలని అమెరికా ప్రభుత్వాన్ని ప్రతిపాదించిందని పేర్కొంది. అయితే ఇప్పటికే సెక్షన్ 232 సుంకాల పరిధిలోకి వచ్చే ఉత్పత్తులతో పాటు, మరికొన్ని ఇతర వర్గాలను ఈ ప్రతిపాదిత చర్యల నుంచి మినహాయించిందని స్పష్టం చేసింది."సెక్షన్ 301 ప్రొసీడింగ్స్‌పై దర్యాప్తు విషయంలో అమెరికాతో భారత్ సంప్ర దింపులు కొనసాగిస్తోంది. ఈ ఏడాది ఫిబ్రవరి 2న ప్రకటించినట్లుగా, ఫిబ్రవరి 7 విడుదల చేసిన ఉమ్మడి ప్రకటనకు అనుగు ణంగా ఒక ఫ్రేమ్‌వర్క్ ఒప్పందాన్ని ఖరారు చేయడానికి కూడా భారత్ సమాంతరంగా అమెరికాతో సంప్రదింపులు జరుపుతోంది. సెక్షన్ 301 కింద యూఎస్ ట్రేడ్ రిప్రజెంటేటివ్ ప్రతిపాదిత టారిఫ్‌లు ఇంకా ఖరారు కాలేదు. ఆయా దేశాలు 2026 జూన్ 22 వరకు తమ ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొనడానికి అభ్యర్థనలను యూఎస్ ట్రేడ్ రిప్రజెంటేటివ్‌కు సమర్పించవచ్చు. లిఖితపూర్వక అభ్యర్థనలను 2026 జులై 6 వరకు సమర్పించవచ్చు. "మూడు నెలల క్రితమే దర్యాప్తు ప్రారంభంవెట్టిచాకిరి చేసే కార్మికులు తయారుచేసిన వస్తువులను దిగుమతి చేయడం, అదనపు పారిశ్రామిక సామర్థ్యానికి సంబంధించిన ఆందోళనలపై ఇండియా సహా 60 దేశాలపై 2026 మార్చి 11, 12 తేదీలలో రెండు వేర్వేరు సెక్షన్ 301 విచారణలను యూఎస్ ట్రేడ్ రిప్రజెంటేటివ్ ప్రారంభించింది. ఈ క్రమంలో జూన్ 2న కీలక నిర్ణయం తీసుకుంది. వెట్టిచాకిరీ కార్మికులు విషయంలో తన దర్యాప్తు వివరాలను విడుదల చేసింది. 60 దేశాలపై అదనపు సుంకాలను విధించాలని అమెరికా ల ప్రతిపాదిస్తూ నిర్ణయం తీసుకొంది. 54 దేశాల పై 12.5శాతం, ఆరు దేశాలపై 10 శాతం సుంకాలను విధించాలని ట్రంప్ సర్కార్‌ను కోరింది. ఈ మేరకు యూఎస్ ట్రేడ్ రిప్రజెంటేటివ్ అంబాసిడర్ జెమీసన్ గ్రీర్ ఓ ప్రకటన చేశారు.

# మమతా కోటకు బీటలు



కాంగ్రెస్‌లో ఉండగా ఫైర్‌బ్రాండ్ పేరు తెచ్చుకుని ప్రజలకు చేరువయ్యేలా ఎత్తులు, జిత్తుల వేసిన మమతా బెనర్జీ ఇప్పుడు దాదాపుగా ఒంటరిగా మారక తప్పడం లేదు. దాదాపు పదిహేనేళ్లు పశ్చిమబెంగాల్‌ను ఏకఛత్రాధిపత్యంగా పాలించిన దీదీ నిరంకుశ పాలనకు తెరతీశారు. బెంగాల్లో అధికారమే లక్ష్యంగా ఆమె చేసిన పనులు దేశ ఐక్యతను దెబ్బతీసే స్థితికి చేరాయి. లక్షల్లో బంగ్లా దేశీయుల చొరబాట్లను ప్రోత్సహించి, ఎన్నికల్లో విజయం సాధిస్తూ వచ్చినా.. పాపం పండింది. ఇప్పుడు ఎక్కడ చూసినా బంగ్లా జీతాయులు బెంగాల్‌ను వీడిపోతున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. సువేందు అధికారి పగ్గాలు చేపట్టగానే తొలుత బంగ్లాదేశాయులను తరిమివేసే కార్యక్రమం చేపట్టారు. దీంతో ఇప్పుడు సరిహద్దుల్లో వారు వేలాదిగా గుమికూడి భారత్‌ను వీడే దృశ్యాలు కనిపిస్తున్నాయి. అధికారంలో ఉండగా నిరంకుశంగా వ్యవహరించారు. ఓ స్త్రీ అధికారంలో ఉంటే ఎంతగానో అభివృద్ధి చెందాలసిన బెంగాల్ అరాచక పాలనకు కేంద్రబిందువుగా మారింది. అత్యాచారాలు, దోపిడీలు, దొంగతనాలు రాజ్యమేలాయి. ఇవన్నీ ఇప్పుడు శాపంగా మారి మమతను వెంటాడుతున్నాయి. బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తృణమూల్ కాంగ్రెస్‌లో చిచ్చు రేపుతోంది. ఫలితాలు వెలువడి నెల రోజులైనా కాకముందే.. అంతర్గత విభేదాలతో పార్టీ సతమత మవుతోంది. అధినాయకురాలు మమతా బెనర్జీకి పార్టీపై ఉన్న పట్టు సడలుతున్న సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. 50 మంది తృణమూల్ ఎమ్మెల్యేలు రహస్య సమావేశాన్ని ఏర్పాటు చేసుకోవడం.. మంగళవారం స్వయంగా దీదీ నిర్వహించిన ధర్నాకు ఆరుగురు ఎమ్మెల్యేలు, ముగ్గురు ఎంపీలే హాజరు కావడం దీనికి బలాన్ని చేకూరుస్తోంది. దాదాపు మూడు దశాబ్దాల క్రితం అవతరించినప్పటి నుంచీ.. తృణమూల్‌లో తలెత్తిన అతిపెద్ద సంక్షోభంగా దీనిని చెప్పవచ్చు. బెంగాల్‌లో ఇటీవలి ఎన్నికల్లో తృణమూల్ తరపున 80 మంది ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యారు. లోక్‌సభ, రాజ్యసభల్లో కలిపి పార్టీకి 40 మందికి పైగా ఎంపీలు ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత తొలిసారిగా మమత కోల్‌కతాలో భాజపా ప్రభుత్వానికి వ్యతిరేకంగా మంగళవారం చేపట్టిన నిరసనకు ఆరుగురు ఎమ్మెల్యేలు, ముగ్గురు ఎంపీలే హాజరవటం అందరినీ ఆశ్చర్యపరిచింది. వీరిలో డెరెక్ ఓబ్రియెన్, కల్యాణ్ బెనర్జీ, శోభన్‌దేబ్ చటోపాధ్యాయ, నైనా బందోపాధ్యాయ వంటి సీనియర్ నేతలే ఉన్నారు. కొత్తగా పార్టీ తరపున ఎన్నికైనవారెవరూ నిరసనకు హాజరవలేదు. మమత అధ్యక్షతన ఇటీవల తృణమూల్ ఎమ్మెల్యేల సమావేశాన్ని ఏర్పాటు చేయగా.. 20 మందే వచ్చారు. దీంతో ఆ సమావేశాన్ని రద్దు చేయాల్సి వచ్చింది. తృణమూల్ తమ శాసనసభా పక్ష నేతగా శోభన్‌దేబ్ ఛటోపాధ్యాయ్‌ని నియమించింది. అయితే ఆ నియామక ఉత్తర్వుల్లో తమ సంతకాలను ఫోర్జరీ చేశారంటూ పార్టీ ఎమ్మెల్యేలు రితబ్రత బెనర్జీ, సందీపన్ సాహా స్పీకరుకు ఫిర్యాదు చేయడం కలకలం సృష్టించింది. ఈ పరిణామంతో రితబ్రత, సందీపన్‌లను తృణమూల్ సస్పెండ్ చేసింది. పార్టీలో తిరుగుబాటు వర్గానికి రితబ్రత నాయకత్వం వహిస్తున్నారు. చీలిక వర్గానికి మెజార్టీ ఉందని అతను ప్రకటించడం మమతా బెనర్జీకి మింగుడుపడని వ్యహారంగా చూడాలి. తృణమూల్ ఎమ్మెల్యేల్లోని ఓ వర్గం తమ శాసనసభా పక్ష నేతగా రితబ్రతను నియమించాలని కోరుకుం టున్నట్లు సమాచారం. పార్టీని చీల్చి, గుర్తును కూడా సొంతం చేసుకునేందుకు దాదాపు 50 మంది ఎమ్మెల్యేలు యత్నిస్తున్నట్లు స్వయంగా తృణమూల్ అధికార ప్రతినిధి రిజుదత్తా పేర్కొన్నారు. ఫిరాయింపుల నిరోధక చట్టం నిబంధనల ప్రకారం.. అనర్హత వేటు పడకుండా ఉండేందుకు చీలిక వర్గానికి మూడింట రెండొంతుల శాసనసభ్యుల మద్దతు అవసరం. అంటే తృణమూల్ తిరుగుబాటు వర్గంలో 53 మంది ఎమ్మెల్యేలు ఉండాలి. ఆ బలం కూడగట్టుకునే ప్రయత్నాల్లో భాగంగానే దాదాపు 50 మంది ఎమ్మెల్యేలు సోమవారం రహస్యంగా సమావేశమయ్యారని సమాచారం. స్వయంగా మమత, ఆమె సన్నిహితుడు కునాల్ ఘోష్ కూడా తృణమూల్‌లో విభేదాలు ఉన్నాయని అంగీకరించారు. పార్టీ నాయకత్వానికి తెలియకుండా రహస్య సమావేశాన్ని ఏర్పాటుచేసి పార్టీలో చీలిక తెచ్చేందుకు రితబ్రత ప్రయత్నిస్తున్నట్లు కునాల్ ఆరోపించారు. వీటిని రితబ్రత ఖండించారు. అయితే టీఎంసీ కనుమరుగయ్యే అవకాశం ఉందని, అది ఇకపై మనుగడ సాధించలేదని ఆయన వ్యాఖ్యానించారు. ఎన్నికల్లో ఓటమి తర్వాత 100 మంది కౌన్సిలర్లు తృణమూల్‌ను వీడారు. ఇప్పటికే పలువురు నేతలు కూడా టీఎంసీ నాయకత్వంపై ముఖ్యంగా మమత మేనల్లుడు అభిషేక్ బెనర్జీపై తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేశారు. ఈ వరుస పరిణామాలు టీఎంసీకి పొంచిఉన్న సంక్షోభానికి సంకేతాలుగా కనిపిస్తున్నాయి. తృణమూల్ రెండుగా చీలనుందని, మహారాష్ట్ర పరిస్థితులే బెంగాల్‌లోనూ రానున్నాయని మంత్రి తపస్ రాయ్ వ్యాఖ్యానించారు. ఎన్నికల్లో భాజపా గెలుపు అనంతరం తమ పార్టీ నేతలు, కార్యకర్తలపై జరుగుతోన్న దాడులకు వ్యతిరేకంగా తృణమూల్ కాంగ్రెస్ అధినేత, మాజీ సీఎం మమతా బెనర్జీ ధర్నా చేపట్టారు. భాజపాకు వ్యతిరేకంగా జీవితాంతం పోరాడుతానని ఆమె శపథం చేశారు. దేశవ్యాప్తంగా భాజపాకు వ్యతిరేకంగా పోరాడుతున్న పార్టీలు ఢిల్లీలో సమావేశమవుతాయి. ఎన్ని బెదిరింపులు వచ్చినా నిరసన కొనసాగుతుందని మమత స్పష్టంచేశారు. అయితే అధజకారంలో ఉండగా అత్తా అల్లుళ్ల ఆగడాలను నేతలతో పాటు ప్రజలు కూడా సమించారు. కానీ పరిస్తితి మారింది. ఇప్పుడు బిజెపి ప్రభుత్వం ఏర్పడడంతో వీరంతా తిరుగుబాటు జెండా ఎగరువేశారు. ఏ జెండాకు ఆగొడుగు పట్టి, నానా యాగీ చేయడం మమతా బెనర్జీ నైజం. మొన్నటి ఎన్నికల్లో అలాగే చేయబోయారు. కానీ బిజెపి పన్నిన ఉచ్చులో పడ్డ మమత గిలగిల కొట్టుకోవడం మినహా చేయగ లింది లేదు. మమతను ప్రజలే ఛీత్కరించుకునే స్థాయికి వచ్చింది.

# చీలిక దిశగా తృణమూల్ కాంగ్రెస్

- మెజార్టీ ఎమ్మెల్యేల తిరుగుబావుటా
- 59 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉంది
- బహిష్కృత ఎమ్మెల్యే రితబ్రత బెనర్జీ వెల్లడి



**కోల్‌కతా,జూన్3:** అంతర్గత విభేదాలతో టీఎంసీ పార్టీ సతమతమవుతోన్న వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. తనకు 59 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉందని తృణమూల్ కాంగ్రెస్ నుంచి బహిష్కరణకు గురైన ఎమ్మెల్యే రితబ్రత బెనర్జీ పేర్కొన్నారు. అసెంబ్లీలో పార్టీకి మొత్తం 80 మంది శాసనసభ్యులు ఉండగా.. వారిలో మూడింట రెండొంతుల కంటే ఎక్కువమంది మద్దతు తమకు ఉందని పేర్కొంటూ స్పీకర్‌కు లేఖ సమర్పించారు. టీఎంసీ తిరుగుబాటు వర్గం ఆయనను కొత్త ప్రతిపక్ష నేతగా ప్రతిపాదిస్తు న్నట్లు తెలుస్తోంది. టీఎంసీ పార్టీని చీల్చి, గుర్తును కూడా సొంతం చేసుకునేందుకు దాదాపు 50 మందికి పైగా ఎమ్మెల్యేలు ప్రయత్నిస్తున్నట్లు స్వయంగా తృణమూల్ అధికార ప్రతినిధి రిజుదత్తా పేర్కొన్న అనంతరం ఈ ఘటన చోటుచేసుకోవడం గమనార్హం. ఫిరాయింపుల నిరోధక చట్టం నిబంధనల ప్రకారం.. అనర్హత వేటు పడకుండా ఉండేందుకు చీలిక వర్గానికి మూడింట రెండొంతుల శాసనసభ్యుల మద్దతు అవసరం. అంటే తృణమూల్ తిరుగుబాటు వర్గంలో 53 మంది ఎమ్మెల్యేలు ఉండాలి. ప్రస్తుతం రెబల్ వర్గానికి అంతకంటే ఎక్కువ (59) మద్దతు ఉండడంతో వారు టీఎంసీ పేరు, చిహ్నాన్ని సొంతం చేసుకునే అవకాశం ఉంది. తృణమూల్ తమ శాసనసభా పక్ష నేతగా ఇటీవల శోభన్‌దేబ్ ఛటోపాధ్యాయ్‌ని నియమించింది. అయితే ఆ నియామక ఉత్తర్వుల్లో తమ సంతకాలను ఫోర్జరీ చేశారంటూ పార్టీ ఎమ్మెల్యేలు రితబ్రత బెనర్జీ, సందీపన్ సాహా స్పీకర్‌కు ఫిర్యాదు చేయడం కలకలం సృష్టించింది. ఈ పరిణామంతో రితబ్రత, సందీపన్‌లను సోమవారం తృణమూల్ సస్పెండ్ చేసింది. నాటి నుంచి పార్టీలో తిరుగుబాటు వర్గానికి రితబ్రత నాయకత్వం వహిస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు టీఎంసీలో కొనసాగుతోన్న గందరగోళం నేపథ్యంలో ఆ పార్టీకి చెందిన 15 మంది ఎంపీలు తనను సంప్రదించారని బెంగాల్ భాజపా నేత దిబ్యేందు అధికారి ప్రకటించారు. అయితే ప్రస్తుతానికి ఎవరినీ పార్టీలోకి తీసుకోకూడదని భాజపా అధిష్ఠానం నుంచి ఆదేశాలు అందాయని తెలిపారు. ఈ విషయంపై పార్టీ అధినేత మాత్రమే నిర్ణయం తీసుకుంటారన్నారు. టీఎంసీ పార్టీలో సంక్షోభం మరింత తీవ్రమయ్యే రోజు దగ్గరలోనే ఉందని.. మమతా బెనర్జీ నేతృత్వంలోని పార్టీ పతనం వైపు పయనిస్తోందని అన్నారు.

## రోడ్ల డ్యామేజీ గుర్తింపును

# డిజిటల్ డ్యాష్ బోర్డు

**రహదారుల నాణ్యత పెంచేలా ఆధునిక టెక్నాలజీ**

**మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి వెల్లడి**



**అమరావతి,జూన్3:** రాష్ట్రంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు. పెండింగ్‌లో ఉన్న రహదారి ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేస్తున్నామన్నారు. రోడ్ల డ్యామేజ్ గుర్తింపునకు డిజిటల్ డ్యాష్‌బోర్డ్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. రహదారుల నాణ్యత పెంచేందుకు ఆధునిక టెక్నాలజీని వినియోగిస్తున్నట్లు తెలిపారు. నాలుగేళ్లు మన్నే రోడ్లు 7–8 ఏళ్లు నిలిచేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. నాణ్యతా ప్రమాణాలతో పాటు కొత్త టెక్నాలజీతో రోడ్లు వేస్తూ మెయింటెనెన్స్ బాధ్యత కూడా కాంట్రాక్టు సంస్థలు తీసుకునేలా చేశామని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి వెల్లడించారు. విశాఖ, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించినట్లు చెప్పారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. రూ.750 కోట్లతో రోడ్ల అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. 13 అసంపూర్ణ వంతెనలను పూర్తిచేసేందుకు ప్రత్యేక నిధులు సిద్ధంగా ఉన్నాయన్నారు. రాష్ట్రంలో పిపిపి మోడల్‌లో భారీ రహదారి ప్రాజెక్టులు అమలు చేస్తున్నామన్నారు. 405 కి.మీ మేర రూ.2506 కోట్లతో పీపీపీ విధానంలో 6 ప్రాజెక్టులు చేపట్టినట్లు చెప్పారు. ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి ఆధునిక ప్రణాళికలు రూపొందించినట్లు మంత్రి వెల్లడించారు. జాతీయ రహదారుల విస్తరణలో ఏపీ.. దేశంలో ముందంజలో ఉందన్నారు. రాష్ట్రంలో వేల కిలోమీటర్ల జాతీయ రహదారుల అభివృద్ధి జరుగుతోందన్నారు. మహారాష్ట్ర, ఉత్తర్‌ప్రదేశ్ తర్వాత అత్యధిక రహదారి పనులు ఏపీలోనే జరుగుతున్నాయని తెలిపారు. రూ.7,784 కోట్లతో కొత్త రహదారి ప్రాజెక్టులు అమలు చేస్తున్నామని.. మరో రూ.30,780 కోట్ల విలువైన ప్రాజెక్టులు ప్రగతిలో ఉన్నాయని అన్నారు. రూ.18 వేల కోట్లతో 79 కొత్త ప్రాజెక్టులకు సిద్ధం అవుతున్నామన్నారు. పెండింగ్ రైల్వే ప్రాజెక్టులపై సీఎం చంద్రబాబు నాయుడు నిరంతరం సమీక్ష చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఏ ప్రాజెక్టు ఆగిపోకుండా చర్యలు తీసుకుంటున్నామని బీసీ జనార్దన్ అన్నారు. కుప్పం, శ్రీకాకుళం, అమరావతి సహా నాలుగు విమానాశ్రయాలు కొత్తగా తీసుకొస్తున్నామని తెలిపారు. పోర్టుల అభివృద్ధితో రాష్ట్రానికి పెట్టుబడులు పెరుగుతున్నాయన్నారు. పరిశ్రమలకు అనుకూల వాతావరణం కల్పిస్తున్నామని చెప్పారు. మౌలిక సదుపాయాల అభివృద్ధితో రాష్ట్ర ప్రగతే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. గత 5 ఏళ్ల విధ్వంస పాలన వల్ల రాష్ట్రంలో రోడ్లు వేసేందుకు కూడా కాంట్రాక్టర్లు ముందుకు రాని పరిస్థితి ఉండేదని వ్యాఖ్యానించారు. పనులు లేక బిల్లులు చెల్లించక కాంట్రాక్టర్లు ఆత్మహత్యలు చేసుకునేలా గత ప్రభుత్వం వ్యవహరించిందని విమర్శించారు. మళ్లీ వస్తే అదే అరాచకం చేస్తామంటూ గొడ్డలి పార్టీ మాట్లాడుతోందని మండిపడ్డారు. గత రెండేళ్లలో రూ.3 వేల కోట్ల నిధులు మంజూరు చేసి అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. పెండింగ్ రహదారుల పనులు ప్రారంభించటంతో పాటు నిరంతరం పర్యవేక్షిస్తున్నామని చెప్పారు. రూ.439 కోట్లతో 400 కిలోమీటర్ల మేర గోదావరి పుష్కర పనులు చేపట్టామన్నారు.

# సవరణ సరే..కానీ..!



దేశానికి ఆదర్శవంతంగా ఉండేలా కార్మికులకు కనీస వేతనాల పెంపుదల చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన ప్రకటన బుట్టదాఖలైంది. అశాస్త్రీయమైన పద్ధతిలో వేతనాల్ని పెంచింది. దీన్ని సవరించాలన్న కార్మిక సంఘాల డిమాండ్ సహేతుకమైనది. దాదాపు పద్నాలుగు సంవత్సరాల తర్వాత కనీస వేతనాలను సర్కార్ సవరిస్తుందంటే కార్మికులు ఎంతగానో ఆశపడ్డారు. తమ కష్టానికి ఫలితం దక్కతుందనుకున్నారు. కానీ, ఈ పెంపు పట్ల తీవ్ర నిరాశలో ఉన్నారు. ఇది రాష్ట్ర అభివృద్ధిలో కీలకమైన కార్మికరంగాన్ని పాలకులు విస్మరించడమే తప్ప వేరే కాదు. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం కార్మికులకు కనీస వేతనాలు పెంచిన విషయం తెలిసిందే. సహజంగానే ఈ నిర్ణయం స్వాగతించ దగినదే. కానీ, ప్రభుత్వం రాష్ట్రాన్ని మూడు జోన్లుగా విభజించి, వేతనా లను నాలుగు కేటగిరీలుగా వర్గీకరించి కనీస వేతనాలను సవరించింది. పెరిగిన కనీస వేతనాలను జూన్ 1 నుంచి అన్ని సంస్థలకు అమలు చేస్తామని ప్రకటించ డంతో పాటు, ఇది అమలు జరిగేలా కార్మిక శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చినట్టు పేర్కొంది. అయితే, ప్రభుత్వం ప్రకటించిన కనీస వేతనాల పెంపు అసంబద్ధంగా, అన్యాయంగా ఉందనేది అర్థమవుతున్నది. 1948 నాటి కనీస వేతనాల చట్టం, కార్మిక సంఘాల డిమాండ్లు, 1991 నాటి సుప్రీంకోర్టు ఆదేశాలు, డాక్టర్ ఆంద్రాయిడ్ ఫార్ములా, రోజురోజుకూ పెరుగుతున్న నిత్యవ సర సరుకుల ధరలను కూడా ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోలేదు. సర్కార్ నిర్ణయంతో కనీస వేతనాల పెంపు వల్ల రాష్ట్రంలోని అన్ని రంగాల్లో పనిచేసే కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు లాభం చేకూరకపోగా తీరం నష్టం చేస్తుందనేది వాస్తవం. కనీస వేతనాల పెంపులో కరువుభత్యం అంశాన్ని స్పష్టంగా ప్రస్తావించలేదు. ప్రస్తుతం మార్కెట్లో నిత్యావసర వస్తువుల ధరలు అమాంతం పెరిగాయి. గ్యాస్ సిలిండర్ నుంచి కూరగాయల వరకు, అద్దె ఇండ్ల నుంచి పిల్లల విద్య వరకు ప్రతిదీ కార్మిక కుటుంబాలపై భారంగా మారింది. ఇలాంటి పరిస్థితుల్లో కేవలం వేతనాల సంఖ్య పెరిగిందని చెప్పడం ద్వారా కార్మికుల జీవితాల్లో సంతోషాన్ని నింపినట్టు కాదు.

## మేలో భారీగా తిరుమల

# లడ్డూ విక్రయాలు

- మొత్తం 1.21 కోట్ల లడ్డూలను విక్రయించినట్లు వెల్లడి


**తిరుమల,జూన్3:**

ఈ ఏడాది మే నెలలో శ్రీవారి లడ్డూ ప్రసాదం విక్రయాలు రికార్డు స్థాయికి చేరుకున్నాయి. భారీగా భక్తులు తరలి ర ఆవడంతో ఆదాయంతో పాటు, లడ్డూ విక్రయాలు కూడా పెరిగాయి. మొత్తం 1.21 కోట్ల లడ్డూలను విక్రయించినట్లు తితిదే వెల్లడించింది. 2024 మే నెలలో 1.01 కోట్లు, 2025 మే నెలలో 1.10 కోట్ల లడ్డూలను విక్రయించగా.. ఈసారి సంఖ్య మరింత పెరిగింది. రోజుకు సగటున 4.08 లక్షల లడ్డూలను తయారు చేసింది. లడ్డూల తయారీకి తితిదే రోజువారీగా 68 టన్నుల ముడి పదార్థాలను వినియోగిస్తోంది. ఇటీవలి కాలంలో శ్రీవారి లడ్డూ ప్రసాదం నాణ్యత, రుచి మరింత మెరుగుపడటంపై భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నాణ్యత, సంప్రదాయం, భక్తి భావనల



సమ్మేళనంగా నిలిచే శ్రీవారి లడ్డూ ప్రసాదం తిరుమల మహత్యాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటి చెబుతోంది.

# శ్రీకృష్ణుడు సంచరించిన పుణ్యక్షేత్రాలు- సప్త మోక్ష ధామాల విశేషాలివే!



మన సంప్రదాయం ప్రకారం దేవాలయ సందర్శన అనేది కేవలం పూజలు, ప్రార్థనలకు మాత్రమే పరిమితం కాదు. ఇది మన సంస్కృతి, ఆధ్యాత్మికత, శాస్త్రీయత మరియు మానసిక ప్రశాంతతకు ప్రతీకగా నిలుస్తుంది. మహాభారతంలో పాండవులు, రామాయణంలో శ్రీరాముడు, పరశురాముడు, బలరాముడు వంటి గొప్ప గొప్ప పురాణ పురుషులు కూడా పవిత్ర క్షేత్రాలను, ఆలయాలను సందర్శించి తీర్థయాత్రల ఆవశ్యకతను మానవాళికి తెలియజేసారు. ఈ క్రమంలో ద్వాపర యుగంలో శ్రీకృష్ణుడు సంచరించిన పుణ్య ప్రదేశాలు సప్త మోక్ష ధామాలుగా విరాజిల్లుతున్నాయి. హిందువుగా పుట్టిన ప్రతి ఒక్కరు శ్రీకృష్ణుడు సంచరించిన ఈ 7 క్షేత్రాలు దర్శించాలని పురాణాలు చెబుతున్నాయి. శ్రీకృష్ణుడు నడయాడిన పుణ్య ప్రదేశాలు నేటి మోక్ష ధామాలుశ్రీకృష్ణుడు తాను జన్మించిన దగ్గర నుంచి అవతార పరిసమాప్తి చెందే వరకు సంచరించిన ప్రదేశాలు నేడు పుణ్య ధామాలుగా విరాజిల్లుతున్నాయి. ఆ వివరాలు చూద్దాం.

**శ్రీకృష్ణ జన్మభూమి, మథుర (ఉత్తరప్రదేశ్)**

శ్రీకృష్ణుడు జన్మించిన పవిత్ర ప్రదేశం మథుర. ఉత్తరప్రదేశ్?లో వెలసి ఉన్న ఈ క్షేత్రం శ్రీకృష్ణుని జన్మస్థలంగా ప్రసిద్ధి చెందింది. యాదవ వంశానికి చెందిన కృష్ణుడు ఇక్కడే కంసుని చెరసాలలో దేవకీ వసుదేవులకు జన్మించాడని పురాణాలు చెబుతున్నాయి. ఇక్కడే శ్రీకృష్ణ జన్మస్థానంగా ప్రసిద్ధి చెందిన చెరసాలను చూడవచ్చు. మథురలో శ్రీ కృష్ణ జన్మభూమి మందిరం, ద్వాకాధీశ్ ఆలయం, బిర్లా మందిర్ దర్శనీయ స్థలాలు.

**ద్వారకాధీష్ ఆలయం, ద్వారక (గుజరాత్)**

శ్రీకృష్ణుడు తన రాజ్యమైన ద్వారకను నిర్మించుకున్న ప్రదేశమే ద్వారకా నగరం. ఇక్కడే ద్వారకాధీశుని ఆలయం వెలసి ఉంది. ఈ మందిరాన్ని 'జగత్ మందిర్' అని కూడా పిలుస్తారు. శ్రీకృష్ణుని మనవడైన 'వజ్రనాభుడు' ఈ ఆలయాన్ని నిర్మించాడని పురాణాలు చెబుతున్నాయి. గోమతి నది ఒడ్డున 5 అంతస్తులు, 72 స్తంభాలతో ఈ ఆలయం విరాజిల్లుతోంది. ద్వారకలో ప్రధాన ఆలయమైన జగత్ మందిరంతో పాటు, సముద్రంలో మునిగిపోయిన పాత ద్వారకను సూచించే 'బేట్ ద్వారక ను కూడా భక్తులు దర్శించుకుంటారు.

**బాంకే బిహారీ ఆలయం, బృందావనం (ఉత్తరప్రదేశ్)**

శ్రీకృష్ణుని బాల్య లీలలకు ప్రసిద్ధి చెందిన బృందావనంలో ఈ బాంకే బిహారీ ఆలయం ఆలయం ఉంది. ఇక్కడ కృష్ణుడని బాలుడిగా, ఠాకూర్ జీగా పూజిస్తారు. ఇక్కడ ఏడాదిలో ఒక్కసారి అక్షయ తృతీయ రోజున మాత్రమే భక్తులు బాలకృష్ణుడి పాదాలను దర్శించుకునే అవకాశం ఉంటుంది. రాధా వల్లభ ఆలయం, నిధివన్ ఇక్కడ దర్శనీయ స్థలాలు.

**గురువాయూర్ శ్రీకృష్ణ ఆలయం (కేరళ)**

గురువాయూర్?ను 'భూలోక వైకుంఠం' అని పిలుస్తారు. ద్వాపర యుగాంతంలో దేవగురువు బృహస్పతి, వాయుదేవుడు కలిసి ఇక్కడ శ్రీకృష్ణుని విగ్రహాన్ని ప్రతిష్ఠించినట్లుగా తెలుస్తోంది. ద్వాపర యుగంలో ఏర్పడిన ప్రళయంలో ద్వారకా నగరం మునిగినప్పుడు శ్రీకృష్ణుడే తన విగ్రహాన్ని తన శిష్యునికి ఇచ్చినట్లుగా తెలుస్తోంది. సముద్ర జలాలపై తేలియాడుతూ వస్తున్న శ్రీకృష్ణుని విగ్రహాన్ని బృహస్పతి, వాయుదేవుడు ప్రతిష్ఠించినందున క్షేత్రానికి గురువాయూర్ అని పేరు వచ్చింది.

**ఉడిపి శ్రీకృష్ణ మఠం (కర్ణాటక)**

ఉడిపి శ్రీ కృష్ణ మఠం ఉడిపిలోని అత్యంత ప్రసిద్ధ పుణ్యక్షేత్రం. 13వ శతాబ్దంలో ద్వైత సిద్ధాంత కర్త అయిన శ్రీ మాధవాచార్యులు దీనిని స్థాపించారు. ఇక్కడ శ్రీకృష్ణుని ఒక చిన్న నవగ్రహ కిటికీ ద్వారా దర్శించుకోవడం ఒక ప్రత్యేక ఆచారం. ఇక్కడే ద్వాపర యుగంలో శ్రీకృష్ణుని విగ్రహాన్ని రుక్మిణి దేవి పూజించిందని నమ్ముతారు.

**పూరీ జగన్నాథ ఆలయం (ఒడిశా)**

శ్రీకృష్ణుడు తన సోదరుడు బలరాముడు, సోదరి సుభద్రలతో కలిసి కొలువైన అతి ప్రాచీనమైన మరియు ప్రసిద్ధ ఆలయం. ఆషాఢమాసంలో ఇక్కడ జరిగే పూరి జగన్నాథ్ రథయాత్ర ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందింది.

**ఇస్కాన్ ఆలయాలు**

ప్రపంచవ్యాప్తంగా శ్రీకృష్ణ భక్తిని వ్యాప్తి చేసిన ఇస్కాన్ సంస్థకు చెందిన ఆలయాలు దేశంలోని అన్ని ప్రధాన నగరాల్లో ఉన్నాయి. ఈ ఆలయాలన్నీ ప్రసిద్ధి చెందిన శ్రీకృష్ణ క్షేత్రాలుగా విరాజిల్లుతున్నాయి. ప్రపంచ ప్రసిద్ధి చెందిన ఇస్కాన్ సంస్థ ద్వారా నిర్మించిన శ్రీకృష్ణుని ఆలయాల్లో విగ్రహాలు పాలరాతితో, జీవకళ ఉట్టిపడేలా ఉండడం విశేషం. శ్రీకృష్ణ మోక్ష ధామాలుగా విరాజిల్లుతున్న ఈ క్షేత్రాల దర్శనం మోక్షకారమని విశ్వాసం. జైశ్రీకృష్ణ!ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసిం

# రెండు చేతులతో దర్శనమిచ్చే అరుదైన వినాయకుడు- కర్పగ వినాయగర్ ఆలయ మహిమలు తెలుసా?

తమిళనాడులో వినాయకుని విశేషంగా ఆరాధిస్తారు. ఇక్కడ గణపతిని 'పిళ్లయార్' అని భక్తిగా పిలుచుకుంటారు. హిందూ సంప్రదాయం ప్రకారం గణపతిని పూజించకుండా ఎలాంటి ముఖ్యమైన పనిని ప్రారంభించరు. శుభకార్యాల్లో, నోములు, వ్రతాలు, యజ్ఞయాగాది వంటి క్రతువుల్లో కూడా తొలి పూజలు గణనాథునికే! దక్షిణ భారతంలో గణపతి ఆలయాలు ఎక్కువగా దర్శనమిస్తాయి. ముఖ్యంగా తమిళనాడులో విశిష్టమైన గణపతి ఆలయాలు ఎన్నో ఉన్నాయి.

**కర్పగ వినాయగర్ ఆలయం**

కర్పగ వినాయగర్ ఆలయం తమిళనాడులోని శివగంగై జిల్లాలో ఉన్న ప్రసిద్ధ గణపతి ఆలయాలలో ఒకటి. ఈ ఆలయం శివగంగై జిల్లాలోని పిళ్ళయ్యార్పట్టి గ్రామంలో వెలసి ఉంది. దాదాపు 7వ శతాబ్దానికి చెందిన ప్రాచీన రాతి గుహ ఆలయంగా కర్పగ వినాయగర్ ఆలయం ప్రసిద్ధి పొందింది. ఈ దేవాలయంలో గణనాథుడు భక్తుల కోరికలను తీర్చే కర్పగ వినాయగర్ స్వామిగా కొలువై ఉన్నాడు.



**ఆలయ చరిత్ర**

సుమారు 12వ శతాబ్దంలో, తొలి పాండ్య రాజులు ఈ ఆలయాన్ని నిర్మించినట్లుగా ఆలయంలోని శాసనాల ద్వారా తెలుస్తోంది. ఈ ఆలయ చరిత్ర చాలా గొప్పది. పాండ్య రాజుల కాలంలో ఈ దేవాలయం అభివృద్ధి చెందిందని శాసనాలు తెలియజేస్తున్నాయి. ఆలయంలో 500 బీసీ నుంచి మధ్యయుగ కాలం వరకు చెందిన అనేక శాసనాలు లభించడం ఆలయ చరిత్రను తెలుపుతున్నాయి. ఇవి దక్షిణ భారత చరిత్ర, కళా సంపద, భక్తి సంప్రదాయాలకు సాక్ష్యాలుగా నిలుస్తున్నాయి.

**స్థల పురాణం**

కర్పగ వినాయగర్ ఆలయం కేవలం పుణ్యక్షేత్రం మాత్రమే కాదు, ఇది తమిళ సంస్కృతి, శిల్పకళ, ఆధ్యాత్మికతకు ప్రతీక. ఆలయంలోని గోపురాలు, శిల్పాలు, మండపాలు ఎంతో అద్భుతంగా ఉంటాయి. ఆలయ స్థల పురాణం ప్రకారం 'కాయముఖ' అనే అసురుడిని సంహరించిన తరువాత, గణేశుడు ఈ ఆలయంలో తన తండ్రి అయిన శివుడి కోసం తపస్సు చేశాడు. అనంతరం శివుడు ప్రత్యక్షమైన గణనాథుని ఇక్కడే వెలిసి ఉండమని ఆదేశించినట్లుగా స్థల పురాణం ద్వారా తెలుస్తోంది. అందుకే ఇక్కడ గణేశుని చేతిలో శివలింగం ఉంటుంది.

**'కర్పగ వినాయగర్ అంటే?**

ఇక్కడ కొలువై ఉన్న వినాయకుడిని 'కర్పగ వినాయగర్' అంటే కల్పవృక్ష వినాయకుడని, 'ఆది వినాయగర్ ' అనే పవిత్ర నామాలతో పిలుస్తారు. తనను నమ్ముకుని వచ్చే భక్తుల కోరికలను ఎలాంటి ఆటంకాలు లేకుండా నెరవేరుస్తారు కాబట్టే ఆయనకు ఆ పేరు వచ్చిందని తెలుస్తోంది.

**రెండు చేతులతో దర్శనమిచ్చే వినాయకుడు**

గర్భాలయంలో వినాయకుడు 6 అడుగుల ఎత్తులో, బండపై కూర్చున్న భంగిమలో గంభీరంగా కొలువై ఉన్నారు. ఈ ఆలయంలోని ప్రధాన విగ్రహం ప్రత్యేకత ఏమిటంటే, వినాయకుడు రెండు చేతులతో మాత్రమే దర్శనమిస్తాడు. సాధారణంగా నాలుగు చేతులతో కనిపించే గణపతి విగ్రహాల కంటే ఇది విభిన్నంగా ఉంటుంది. సుమారు ఆరు అడుగుల ఎత్తుతో ఉన్న ఈ శిలా విగ్రహం గుహలోనే చెక్కబడింది. స్వామి 'వలంపురి' వినాయక రూపంలో, అంటే తొండం కుడివైపుకు తిరిగిన రూపంలో దర్శనమిస్తాడు.

**ఆలయ విశేషాలు**

గర్భాలయంలో వినాయకుని సుందర విగ్రహం రెండు చేతులతో, ఒక చేతిలో శివలింగంతో దర్శనమిస్తుంది. ఆలయానికి ఉత్తరం వైపున ఒక పెద్ద కోనేరు ఉంది. స్వామి దర్శనానికి వచ్చే భక్తులు ముందుగా కోనేటిలో స్నానం ఆచరించి స్వామి దర్శనానికి రావడం పరిపాటి. ఆలయ సంప్రదాయం ప్రకారం, స్వామి దర్శనానికి ఉత్తర ద్వారం నుంచి ప్రవేశించి, తూర్పు దాద్వారా ఆలయం నుంచి బయటకు వెళ్లాలి.

**పూజోత్సవాలు**

కర్పగ వినాయగర్ ఆలయంలో ప్రతిరోజు నిత్యపూజలు ఆగమ శాస్త్రానుసారం జరుగుతాయి. ప్రతి బుధవారం, ఆదివారం స్వామికి ప్రత్యేక పూజలు జరుగుతాయి. ప్రతి మాసంలో వచ్చే శుక్ల చతుర్థి రోజు స్వామికి అభిషేకాలు, విశేష పూజలు జరుగుతాయి. బహుళ చతుర్థి రోజు సంకష్ట గణపతి వ్రతం ఘనం జరుగుతుంది. ఈ సందర్భంగా స్వామి వారిని పల్లకిలో ఉంచి ఆలయ ప్రాకారాల చుట్టూ ఊరేగిస్తారు.

**దర్శన ఫలం**

జాతకంలో కుజ దోషం ఉన్నవారు, వివాహంలో అడ్డంకులు ఎదుర్కొంటున్నవారు, తోబుట్టువులతో వివాదాలు, సమస్యలు ఉన్నవారు ఈ వినాయకుడిని దర్శించుకుని, పూజించడం వలన సమస్యలు తొలగుతాయని విశ్వాసం. అంతేకాదు ఇక్కడి వినాయకుడిని పూజిస్తే శారీరక రుగ్మతలన్నీ నశిస్తాయని, ఆస్తికి సంబంధించిన వివాదాలు తొలగి స్వగృహ యోగం ఏర్పడుతుందని విశ్వాసం.

**ఎలా చేరుకోవాలి?**

తమిళనాడులోని శివగంగై నుంచి కర్పగ వినాయగర్ ఆలయానికి చేరుకోవడానికి మెరుగైన రవాణా సౌకర్యాలున్నాయి.మనంా కర్పగ వినాయగర్ ఆలయాన్ని దర్శించి గణనాథుని అనుగ్రహాన్ని పొందుదాం.

**ఓం శ్రీ గణాధిపతయే నమః**

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

# అందానికి పసుపు ఫేస్ మాస్క్ - ఇలా వాడితే చర్మ సమస్యలూ పోతాయట!



పసుపుని శుభానికి సూచికగా, సంప్రదాయానికి ప్రతీకగా మగువలు వాడుతుంటారు. ఇది చర్మ సంరక్షణకు కూడా మంచిదట. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్?ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. దీనివల్ల చర్మం కాంతివంతంగా ఉండటంతో పాటు మొటిమలు తగ్గుతాయట. ఈ క్రమంలో పసుపు చర్మానికి ఎందుకు మంచిది? ఎలా వాడాలో ఇప్పుడు తెలుసుకుందాం!చర్మానికి ఎందుకు మంచిది? : పసుపులోని యాక్టివ్ కాంపౌండ్ అయిన్ కర్క్యుమిన్?కి యాంటీ ఇన్?ఫ్లమేటరీ, యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు ఎక్కువగా ఉంటాయి. తద్వారా చర్మం కాంతివంతంగా ఉంటుంది. మొటిమలకు కారణమయ్యే క్యూటీ బ్యాక్టీరియమ్ యాక్నేస్?కీ, పిల్లల్లో కనిపించే పుండ్లకు కారణమయ్యే స్ట్రెప్టోకాకస్?కూ వ్యతిరేకంగా పోరాడుతుందని నిపుణులు చెబుతున్నారు. అలాగే, ఇది టైరోసినేస్ అనే ఎంజైమ్?నీ నియంత్రిస్తుందట. తద్వారా, పిగ్మెంటేషన్ సమస్య రాదు. అంతేకాదు, పసుపు చర్మకణాలను రక్షించడం ద్వారా వృద్ధాప్య సంకేతాలను నెమ్మదింపజేస్తుంది. పసుపును సుదీర్ఘ కాలం పాటు రాసుకుంటే, వర్ణద్రవ్య మార్పులు, చర్మ ముడతలు, సూర్యరశ్మి (ఖఎ కిరణాలు) వల్ల చర్మానికి జరిగే తీవ్రమైన నష్టం, సన్ స్పాట్స్ వంటి చర్మ పరిస్థితుల రూపాన్ని కర్కుమిన్ జెల్ మెరుగుపరుస్తుందని పేర్కొంది.ఎండ నుంచి రక్షణ పొందాలంటే - ఎలాంటి రంగు దుస్తులు ధరించాలి?

సహజమైన గ్లో కోసం పసుపు ఫేస్ మాస్క్ :

కావలసిన పదార్థాలు :

**1 టీ స్పూన్ పసుపుపొడి**
**2 టేబుల్ స్పూన్ల పెరుగు**
**1 టీస్పూన్ తేనె**

తయారు చేసే విధానం : వీటన్నింటిని కలిపి మెత్తటి పేస్ట్?లా చేసి, ముఖానికి సమానంగా అప్లై చేసుకోవాలి. ఆ తర్వాత 10 నుంచి 15 నిమిషాల పాటు అలాగే ఉంచి, ఆ పై గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. ఇలా వారానికి 2-3 సార్లు ఉపయోగిస్తే మంచి ఫలితం ఉంటుందంటున్నారు నిపుణులు.

మృదువైన చర్మం కోసం పసపు స్క్రబ్ : సహజమైన స్క్రబ్ తయారీ కోసం పసుపు పొడి, శనగపిండి, పాలతో కలపండి. దీనిని ముఖంపై 2-3 నిమిషాల పాటు వృత్తాకారంలో మెల్లగా మసాజ్ చేసి, ఆపై గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోండి. ఇది చర్మ మృత కణాలను తొలగించడానికి, చర్మ ఛాయను మెరుగుపరచడానికి సహాయపడుతుంది .తీసుకోవాల్సిన జాగ్రత్తలు :పసుపును ముఖానికి అప్లై చేసుకోవడానికి ముందు ప్యాచ్ టెస్ట్ చేసుకోవడం మర్చిపోవద్దు.సున్నితమైన చర్మం ఉన్నవారు, పసుపును కలబంద లేదా పెరుగు వంటి చర్మానికి ఉపశమనం కలిగించే పదార్థాలతో కలిపి వాడండి.పసుపును దేనితోనూ కలపకుండా నేరుగా చర్మానికి రాయకండి. ఎందుకంటే, ఇది చర్మాన్ని పొడిగా మార్చేస్తుందట : ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. కానీ, వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# "షుగర్, బీపీ" కంట్రోల్లో ఉండాలా? - నిపుణులు ఏం చెప్తున్నారంటే!

సంపూర్ణ ఆరోగ్యం సొంతమవ్వాలంటే ఆహారంతో పాటు వ్యాయామమూ అవసరమే. శారీరక శ్రమ దీర్ఘకాలిక వ్యాధులను దూరంగా ఉంచడంలో సహాయపడుతుంది. కొన్ని సాధారణ వ్యాయామాలు రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను నియంత్రణలో ఉంచడానికి, రక్త ప్రసరణను మెరుగుపరచడానికి, గుండెను బలోపేతం చేయడానికి సహాయపడతాయి. ఈ క్రమంలో ఆరోగ్యంగా ఉండటానికి చాలామంది ఒకే రకమైన వ్యాయామంపై దృష్టి పెట్టితే సరిపోతుందని భావిస్తారు. కానీ, ఏరోబిక్, స్ట్రెంత్, బ్యాలెన్స్ శిక్షణ కలయిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందని పలు అధ్యయనాల్లో వెల్లడైంది. మరి, అదెలాగో ఇప్పుడు తెలుసుకుందాం!బ్రిస్క్ వాకింగ్ : చాలామంది నడక వల్ల కలిగే ప్రయోజనాలను తక్కువగా అంచనా వేస్తారు. కానీ, రోజుకు కనీసం 30 నిమిషాల పాటు వేగంగా నడవడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయంటున్నారు నిపుణులు. ఇలా నడిస్తే బీపీ అదుపులో ఉండటంతో పాటు చెడు కొలెస్ట్రాల్ తగ్గిపోతుందని చెబుతున్నారు. అలాగే, ఇన్సులిన్ నిరోధకతను తగ్గిస్తుందట. రోజు గంటసేపు నడవడం వల్ల డయాబెటిస్ వచ్చే ప్రమాదం తగ్గడమే కాకుండా, శరీరంలోని బెల్లీ ఫ్యాట్ తగ్గించుకోవడానికి కూడా సహాయపడుతుంది. ఈ క్రమంలో భోజనం చేసిన తర్వాత 10 నిమిషాలు పాటు నడవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు స్థిరంగా ఉండటానికి తోడ్పడుతుంది. ఇది హృదయ స్పందన రేటును పెంచుతుందని, రక్త సరఫరాను మెరుగుపరుస్తుందని, రక్తపోటును తగ్గిస్తుందని పేర్కొంది.మీకు నిత్యం 'అజీర్తిగా' అనిపిస్తోందా? - అయితే మీలో 'ఆ సమస్య' ఉండొచ్చట!స్ట్రెంత్ ట్రైనింగ్ : చాలామంది స్ట్రెంత్ ట్రైనింగ్ అంటే కేవలం కండరాలను, బలాన్ని పెంచుకోవడానికి బరువులు ఎత్తడం మాత్రమే అనిపిస్తుంది. కానీ, ఇది రక్తప్రవాహంలో చేరే గ్లూకోజ్?ను శరీరం సమర్థవంతంగా ఉపయోగించుకోవడానికి సహాయపడుతుందని నిపుణులు చెబుతున్నారు. తద్వారా రక్తంలో అధిక చక్కెర స్థాయిలు వల్ల



గుండెపై పడే ఒత్తిడి తగ్గుతుందని వివరిస్తున్నారు. ఈ క్రమంలో టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారిలో క్రమం తప్పకుండా చేసే స్ట్రెంత్ ట్రైనింగ్ వల్ల ా1జ స్థాయిలు మెరుగుపడతాయని, చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. ఇది బరువు తగ్గడానికి కూడా ఎంతో ప్రభావవంతంగా పనిచేస్తుంది.యోగా : యోగ వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ఇది తక్కువ తీవ్రత కలిగిన శారీరక కదలికలు, ధ్యానం, శ్వాస నియంత్రణను సమన్వయం చేస్తుంది. తద్వారా మనసుకి, శరీరానికి మధ్య అనుసంధానాన్ని మెరుగుపరుస్తుంది. క్రమం తప్పకుండా యోగా సాధన చేయడం వల్ల ఒత్తిడి తగ్గుతుంది. రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. ముఖ్యంగా, బీపీ మందులు వాడే వారికి ఇది ఎంతో సహాయపడుతుంది.హై-ఇంటెన్సిటీ ఇంటర్వెల్ ట్రైనింగ్ : ఇందులో కొద్దిసేపు అత్యంత తీవ్రమైన వ్యాయామాలు, ఆ తర్వాత ఎక్కువసేపు తక్కువ తీవ్రత కలిగిన ఎక్సర్?సైజ్?లను మార్చి మార్చి చేస్తారు. ఇలా చేయడం వల్ల మధుమేహం వచ్చే ప్రమాదం 40 శాతం తగ్గుతుందని చెబుతారు. ఈ క్రమంలో మధుమేహం ఉన్నవారిలో ఈ రకమైన శిక్షణ వల్ల మంచి ఫలితం ఉంటుందంటున్నారు నిపుణులు. ఇది గుండె ఆరోగ్యానికి కూడా గణనీయమైన ప్రయోజనాలను చేకూరుస్తుందని చెబుతున్నారు. అలాగే, రక్తనాళాల పనితీరును మెరుగుపరుస్తుంది. వచ్చే ప్రమాదం చాలా తక్కువగా ఉంటుంది.నీటి వ్యాయామాలు : నీటిలో చేసే వ్యాయామాలు కేవలం వినోదం లేదా విశ్రాంతి కోసం మాత్రమే కాదు. అవి మొత్తం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయంటున్నారు. ఎలాగంటే, 45 నిమిషాల పాటు ఈత కొట్టడం వల్ల రక్తంలో గ్లూకోజ్ స్థాయి, రక్తపోటును తగ్గించుకోవచ్చు. మధుమేహం ఉన్నవారికి లేదా మధుమేహం వచ్చే ప్రమాదం ఉన్నవారికి, ఇది కొలెస్ట్రాల్ స్థాయిలను మెరుగుపరుస్తుందని, కేలరీలను కరిగిస్తుందని, ఒత్తిడి స్థాయిలను తగ్గిస్తుందని పేర్కొంది.: ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

## 12వ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ప్రథమ బహుమతి..



**మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ :**12వ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా నిన్న మందమర్రి ఏరియాలో సింగరేణి సంస్థ నిర్వహించిన వేడుక లలో భాగంగా రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆరోగ్య అవగాహన స్టాల్‌కు ప్రథమ బహుమతి లభించింది.అదేవిధంగా, సమాజంలో ఆరోగ్య చైతన్యం సామాజిక బాధ్యతను పెంపొందించే లక్ష్యంతో హాస్పిటల్ సిబ్బంది ప్రదర్శించిన స్కిట్ ప్రేక్షకులను ఆకట్టుకొని ప్రశంసలు అందుకుంది. ఈ విజయం ఏరియా హాస్పిటల్ సిబ్బంది సమిష్టి కృషి, అంకితభావానికి నిదర్శనంగా డివై సీఎం ఓ (అడ్మిన్) మధు కుమార్ పేర్కొన్నారు.

ఈ సందర్భంగా హాస్పిటల్ వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, పారామెడికల్ సిబ్బంది ఇతర ఉద్యోగులను వారు అభినందించారు. భవిష్యత్తులో కూడా ప్రజారోగ్య పరిరక్షణతో పాటు సామాజిక అవగాహన కార్యక్రమాలలో ఇదే ఉత్సాహంతో పాల్గొని సంస్థకు మరింత మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.అదేవిధంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవ సందర్భంగా చీఫ్ మెడికల్ ఆఫీసర్ కొత్తగూడెం వారిచే ప్రశంసా పత్రాన్ని పొందిన మ్యాట్రన్ విజయలక్ష్మిని, సిహెచ్ సుశీలని ప్రత్యేకంగా అభినందించారు.

## సింగరేణి ఎస్టీపీపీ ఏజీఎం (ఈ డ ఎం) గా వి.వి. సుధాకర్ రెడ్డి బాధ్యతల స్వీకరణ



**జైపూర్ జూన్ 03:**సింగరేణి ఈడఎం విభాగంలో ఇటీవల జరిగిన బదిలీలలో భాగంగా, రామగుండం-3 ఏరియా ఇంజనీర్‌గా పనిచేసిన వి.వి. సుధాకర్ రెడ్డి సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రానికి (ఎస్టీపిపి) బదిలీ అయ్యారు.ఈరోజు ఆయన జీఎం కార్యాలయంలో ఏజీఎం (ఈడఎం) గా అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా జీఎం (పీసీఎస్‌డఓ అండ్ ఎం) ఎం.మదన్‌మోహన్, ఏజీఎం (పీసీఎస్) సూర్యనారాయణ రాజులు నూతన ఏజీఎంకు పూల మొక్కను అందజేసి,శాలువాతో సన్మానించి కార్యాలయంలోనికి ఆహ్వానించారు.అనంతరం వివిధ విభాగాల అధికారులు,జీఎం కార్యాలయ సిబ్బంది, ఉద్యోగులు సుధాకర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు..ఈ కార్యక్రమంలో డిజీఎం(యాష్) స్వామి రాజు, డిజీఎం (ఎఫ్ జీ డీ) మహేందర్, ఎస్వో టు ఈడీ వెంకటయ్య, ఎస్ఈ (సివిల్) బి. రాము, ఎస్ఈ (సేఫ్టీ) పులి సురేష్, ఈఈ (ఈడఎం) విష్ణు వర్ధన్ రెడ్డి, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ ఠాకూర్ మోహన్ సింగ్, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ అనంత రత్నాకర్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ ప్రాంతాలలో 59 సీసీ కెమెరాలు



**మంచిర్యాల జిల్లా:** రామకృష్ణాపూర్ న్యూస్, తెలంగాణ మంచిర్యాల జిల్లా కేంద్రంలో గల రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ ప్రాంతాలలో 59 సీసీ కెమెరాలు పకడ్బందీగా ఏర్పాటు చేసినట్లు బెల్లంపల్లి ఏసిపి వి.కిరణ్ కుమార్ తెలిపారు.ఆ క్రమంలో చూస్తే..ఆర్కేపి పట్టణ పోలీస్ స్టేషన్లో బుధవారం ఆయన మాట్లాడారు.రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా,మంచిర్యాల డిసిపి ఏ.భాస్కర్ యొక్క పోలీసు ఉన్నత అధికారుల ఆదేశాలు మేరకు క్యాతనపల్లి మున్సిపాలిటీ అలాగే పట్టణ పోలీస్ స్టేషన్ కో-ఆర్డినేషన్ తోనే సంబంధిత సీసీ కెమెరాలు పట్టణ పరిధిలోని ముఖ్యమైన చౌరస్తాలలో నెలకొల్పినట్లు పేర్కొన్నారు.దాంతో పట్టణ ప్రజలకు రక్షణతో పాటు ఇంకా చాలా విషయాలపై పోలీసుల నిఘా ఎల్లవేళలా ఉంటుందని ఆయన గుర్తు చేశారు.ప్రధానంగా మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎస్ రమేష్,పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జె.శ్రీధర్ ఆధ్వర్యంలో ఆ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు ప్రకటించారు.ఆ నేపథ్యంలోనే పట్టణ ప్రజలకు నిరంతరం పోలీసుల సేవతోపాటు సీసీ కెమెరాల ద్వారా ఎప్పటికప్పుడు పోలీసులు పర్యవేక్షణ చేస్తారని తెలిపారు.

## సింగరేణిలో పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం

**జైపూర్, జూన్ 3:** సింగరేణిలో పెండింగ్‌లో ఉన్న కార్మిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో బుధవారం ఇందారం ఓపెన్‌కాస్ట్ గని (ఐకేఓసీ)లో కార్మికులు బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మెడికల్ బోర్డు కోసం ఏడాదికిపైగా ఎదురుచూస్తున్న రెండు వేల మందికి పైగా కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న 370 మంది వారసులకు ఉద్యోగ నియామక పత్రాలు వెంటనే అందజేయాలని, విజిలెన్స్ కేసులు, మారుపేర్ల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో కార్మిక సంఘాలు, ప్రభుత్వ ప్రతినిధులు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు.

సింగరేణి యాజమాన్యం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని గనులు, విభాగాల్లో ఆందోళనలు చేపట్టినట్లు తెలిపారు. టీబీజీకేఎస్ అధ్యక్షుడు కొప్పుల ఈశ్వర్, రాష్ట్ర అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి, చీఫ్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ, ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామ్మూర్తి, శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షుడు బండి రమేష్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ నిరసనలో డిప్యూటీ ప్రధాన కార్యదర్శి జహిద్ పాషా, సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ అన్వేష్ రెడ్డి, బ్రాంచ్ సెక్రటరీ గొర్ల సంతోష్, ఫిట్ సెక్రటరీలు గడ్డం మల్లన్న, దర్ని దేవేందర్, నాయకులు రామారావు, ఆకుల సతీష్, నరసింహారావు, సంపత్, రాజ్‌కుమార్, రాజేందర్, సర్వన్, అరుణ్, జిట్టా వేణుగోపాల్, కిషన్, శ్రీధర్, సతీష్, సురేష్, కోమల్ రెడ్డి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

**- రైతులకు ఇబ్బందులు లేకుండా చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం: జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**జైపూర్, జూన్ 3:** రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. బుధవారం జైపూర్ మండలంలోని ఓం రైస్ మిల్, బెజ్జాల గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రం, అన్నపూర్ణ రైస్ మిల్, కిష్టాపూర్ గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రం, సుముఖ గోదాంలను మండల తహసీల్దార్ వనజా రెడ్డితో కలిసి సందర్శించి కొనుగోలు, రవాణా, నిల్వ ప్రక్రియలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా నిబంధనలకు అనుగుణంగా నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా నగదు జమ చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ఈ ఏడాది సుమారు 1.60 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసే అవకాశం ఉందని పేర్కొన్నారు. రైతులు తీసుకొచ్చిన ధాన్యం కేంద్రాల్లో ఎక్కువ కాలం నిల్వ ఉండకుండా వేగంగా రైస్ మిల్లులకు తరలించి, అక్కడ కూడా వెంటనే దిగుమతి ప్రక్రియ చేపట్టాలని అధికారులకు సూచించారు. ధాన్యం లోడింగ్, అన్‌లోడింగ్ పనుల్లో హమాలీల కొరత తలెత్తకుండా స్థానికంగా కార్మికులను వినియోగిస్తూ ఎగుమతి, దిగుమతి పనులను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, చివరి గింజ వరకు కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అకాల వర్షాల నేపథ్యంలో రైతులు నష్టపోకుండా కొనుగోలు చేసిన ధాన్యాన్ని సురక్షితంగా నిల్వ చేయడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఇందుకోసం పెద్దపల్లి, కరీంనగర్ ప్రాంతాల్లో అదనపు గోదాములను కూడా అందుబాటులోకి తీసుకువచ్చినట్లు వెల్లడించారు. ధాన్యం తరలింపులో వేగం పెంచేందుకు ఈసారి ట్రాక్టర్లను కూడా వినియోగించుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందని చెప్పారు. అలాగే ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో దాదాపు 10 వేల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న పంట కొనుగోలుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నుంచి రైస్ మిల్లులకు తరలించిన ధాన్యాన్ని నిర్దేశిత కాలవ్యవధిలో దిగుమతి చేసి, ప్రభుత్వ నిర్దేశించిన సీఎంఆర్ (కస్టమ్ మిల్ల్ రైస్) లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయాలని రైస్ మిల్లర్లకు సూచించారు. కొనుగోలు ప్రక్రియలో వ్యవసాయ, పౌర సరఫరాల శాఖ, రెవెన్యూ అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ తనిఖీల్లో సంబంధిత శాఖల అధికారులు, కొనుగోలు కేంద్రాల సిబ్బంది, రైస్ మిల్లుల నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు..

# పోస్టాఫీస్ నెలకు రూ. 10 వేల చొప్పున జమ చేస్తే ఐదేళ్లలో దేంట్లో ఎక్కువ వస్తుంది

మనం పెట్టుబడులు పెట్టేందుకు చాలానే ఆప్షన్లు ఉంటాయన్న సంగతి తెలిసిందే. అయితే చాలా వరకు సురక్షిత పెట్టుబడి పథకాల కోసం చూస్తుంటారు. అంటే పెద్దగా రిస్క్ కోరుకోరు. ముఖ్యంగా సీనియర్ సిటిజెన్లు రిస్క్‌కు దూరంగా ఉంటారు. అయితే నిర్దిష్ట పెట్టుబడిపై నిర్దిష్ట వడ్డీ రేట్ల ప్రకారం రాబడి అందించే.. పోస్టాఫీస్ ఆర్‌డీ వర్సెస్ ఎస్బీఐ ఆర్‌డీ దేంట్లో ఐదేళ్లకు రాబడి అధికంగా ఉంటుందో మనం ఇప్పుడు చూద్దాం.స్టాక్ మార్కెట్, మ్యూచువల్ ఫండ్స్ వంటివి రిస్క్‌తో కూడుకున్న పెట్టుబడి పథకాలు అని చెప్పొచ్చు. ఇక్కడ విపరీతమైన రిస్క్ ఉంటుంది. కచ్చితంగా ఆర్థిక నిపుణుల సలహాతోనే ఇందులో ఇన్వెస్ట్ చేయడం మంచిది. ఇంకా దీర్ఘకాలంలోనే ఇక్కడ అధిక రాబడి వస్తుంటుంది. స్టాక్ మార్కెట్లకు ప్రత్యామ్నాయంగా మ్యూచువల్ ఫండ్స్ కాంపౌండింగ్ ఇంట్రెస్ట్ బెనిఫిట్ కారణంగా దీర్ఘకాలంలో అధిక రాబడి ఇస్తుంటాయి. ఇక కొందరు మాత్రం పెట్టుబడుల విషయంలో రిస్క్ కోరుకోరు. నిర్దిష్ట పెట్టుబడులపై.. నిర్దిష్ట కాల పరిమితికి స్థిరంగా రిటర్న్స్ వస్తే చాలనుకునేవారు ఉంటారు. ఇందుకోసం కూడా చాలానే పెట్టుబడి ఆప్షన్లు ఉన్నాయి. వీటిల్లో బ్యాంక్ ఫిక్స్‌డ్ డిపాజిట్లు, ఇతర పోస్టాఫీస్ పథకాలు, ఆర్బీఐ సేవింగ్స్ బాండ్లు సహా రికరింగ్ డిపాజిట్ స్కీమ్స్ కూడా ఉంటాయి.

ఈ రికరింగ్ డిపాజిట్ స్కీమ్ అంటే.. ఫిక్స్‌డ్ డిపాజిట్‌కు కాస్త భిన్నంగా ఉంటుంది. ఫిక్స్‌డ్ డిపాజిట్ అంటే ఒకేసారి పెద్ద మొత్తాన్ని డిపాజిట్ చేసి.. కాల పరిమితి ముగిశాక వెనక్కి తీసుకుంటాం. అదే రికరింగ్ డిపాజిట్ అంటే నిర్దిష్ట కాల పరిమితికి ప్రతి నెలా సిప్ మాదిరిగా ఇన్వెస్ట్ చేస్తూ పోవాలి. ఇక్కడ కూడా నిర్దిష్ట వడ్డీ రేట్ల ప్రకారం రాబడి వస్తుంటుంది.



ఇప్పుడు మనం పోస్టాఫీస్ రికరింగ్ డిపాజిట్ వర్సెస్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్‌డీ.. దేంట్లో ఐదేళ్ల కాలానికి వడ్డీ రేట్లు ఎలా ఉన్నాయి.. రాబడి ఎంతొస్తుంది.. ఏది బెస్ట్ అనేది చూద్దాం.స్టాక్ మార్కెట్, మ్యూచువల్ ఫండ్స్ మాదిరిగా ఇక్కడ రికరింగ్ డిపాజిట్‌లో ఎలాంటి రిస్క్ ఉండదు. మార్కెట్ ఫ్లక్చువేషన్స్‌తో కూడా ఇక్కడ ఎలాంటి సంబంధం లేకుండా కచ్చితమైన రాబడి ఇస్తాయి. అయితే ఇక్కడ చాలా బ్యాంకుల్లో రికరింగ్ డిపాజిట్ ఆప్షన్ ఉంటుంది. అదే విధంగా పోస్టాఫీసుల్లోనూ ఆర్‌డీ ఉంటుంది. పోస్టాఫీసులో మాత్రం ఐదేళ్ల కాల పరిమితికి మాత్రమే ఉంది.పోస్టాఫీసుల్లో ఐదేళ్ల పరిమితికి మాత్రమే ఆర్‌డీ ఆప్షన్ ఉంటే.. అదే బ్యాంకుల్లో వేర్వేరు కాల పరిమితులకు వేర్వేరు వడ్డీ రేట్లు ఉంటాయి. ఇంకా ఇక్కడ సీనియర్ సిటిజెన్లకు సాధారణ ప్రజలతో పోలిస్తే దాదాపు 50 బేసిస్ పాయింట్ల వరకు అధిక రాబడి వస్తుందని చెప్పొచ్చు. ఇప్పుడు పోస్టాఫీస్ స్కీంతో పోల్చుకోవాలి గనుక.. ఐదేళ్ల ఆర్‌డీ గురించి చూద్దాం.

ఇప్పుడు పోస్టాఫీస్ ఐదేళ్ల రికరింగ్ డిపాజిట్, ఎస్బీఐలో ఐదేళ్ల వ్యవధికి ఆర్‌డీ.. దేంట్లో అధిక రాబడి వస్తుందో తెలుసుకోవాలంటే.. ఫిక్స్‌డ్ మంత్లీ ఇన్వెస్ట్‌మెంట్‌పై రాబడి ఎలా ఉంటుందో తెలుసుకోవాల్సి ఉంటుంది. అందుకే మనం నెలనెలా రూ. 10 వేలు జమ చేస్తే.. ఐదేళ్లకు ఎంత రిటర్న్ వస్తాయో ఇప్పుడు తెలుసుకుందాం. ఇక్కడ వడ్డీ రేట్లు రెండింట్లో వేర్వేరుగా ఉంటాయని తెలుసుకోవాలి.ఐదేళ్ల టెన్యూర్ పోస్టాఫీస్ ఆర్‌డీ స్కీంలో వడ్డీ రేటు వార్షిక ప్రాతిపదికన 6.7 శాతంగా ఉంది. ఇక్కడ నెలకు రూ. 10 వేల చొప్పున ఐదేళ్ల పాటు జమ చేసినట్లయితే మొత్తం పెట్టుబడి రూ. 6 లక్షలు అవుతుంది. ఇక్కడ వడ్డీ రూపంలో ఐదేళ్లకు రూ. 1,13,659 వస్తుంది. మొత్తం మెచ్యూరిటీ అమౌంట్ రూ. 7,13,659 అవుతుందన్నమాట.ఇదే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో రికరింగ్ డిపాజిట్ చూస్తే.. ఐదేళ్ల వ్యవధికి వడ్డీ రేటు వార్షిక ప్రాతిపదికన ప్రస్తుతం 6.05 శాతంగానే ఉంది. ఇక్కడ రూ. 10 వేల చొప్పున నెల నెలా జమ చేసినట్లయితే ఐదేళ్లకు పెట్టుబడి అదే రూ. 6 లక్షలపై.. వడ్డీ రూపంలో రూ. 1,01,557 వస్తుంది. ఇక్కడ మెచ్యూరిటీకి మొత్తం రూ. 7,01,557 వస్తుంది.పైన లెక్కల్ని గమనిస్తే.. దేంట్లో అధిక రాబడి వచ్చిందో మనం ఇప్పుడు తెలుసుకోవచ్చు. పోస్టాఫీస్ ఆర్‌డీలో చూస్తే మెచ్యూరిటీకి రూ. 7.14 లక్షలు వచ్చాయి. అదే ఎస్బీఐ రికరింగ్ డిపాజిట్‌లో ఐదేళ్ల పరిమితికి చేతికి రూ. 7.02 లక్షల వరకే వచ్చింది. కాబట్టి.. ఇక్కడ ఎస్బీఐ స్కీమ్ కంటే పోస్టాఫీస్ పథకంలోనే రూ. 12,244 వడ్డీ ఎక్కువ వచ్చిందని గమనించొచ్చు.

# సుకన్య సమృద్ధి మెచ్యూరిటీ ఎంత? ఐదేళ్ల వయసులో ఖాతా తెరిస్తే ఎప్పటివరకు కట్టాలి? డబ్బులెప్పుడు వస్తాయి?

ఆడపిల్లల కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన గొప్ప పథకం సుకన్య సమృద్ధి యోజన గురించి తెలిసే ఉంటుంది. పోస్టాఫీస్ పథకాల్లో అత్యంత ఆదరణ పొందిన వాటిల్లో ఇదొకటి. అయితే ఇక్కడ స్కీమ్ మెచ్యూరిటీ గురించి చాలా మందికి అవగాహన ఉండదు. చాలా మంది అమ్మాయి వయసు 21 ఏళ్లకు రాగానే.. మెచ్యూరిటీ ముగుస్తుందని అనుకుంటారు. కానీ అసలు లెక్క మాత్రం వేరే ఉంటుంది. దీని గురించి తెలుసుకుందాం.మనం ఇన్వెస్ట్ చేసేందుకు చాలానే స్కీమ్స్ ఉన్నాయి. అయితే ఎక్కడ చూసినా.. ఎన్నేళ్లు ఇన్వెస్ట్ చేయాలి.. ఎంత పెట్టుబడి పెట్టాలనే దాని గురించే ఆలోచిస్తాం. పోస్టాఫీస్ పథకాలు/చిన్న మొత్తాల పొదుపు పథకాల్లో ఆడపిల్లల కోసం అందుబాటులో ఉన్న గొప్ప పథకాల్లో సుకన్య సమృద్ధి యోజన గురించి మనం ప్రధానంగా తెలుసుకోవాలి. ఇక్కడ మెచ్యూరిటీ గురించే చాలా మందికి ఒక సందేహం ఉంటుంది. మెచ్యూరిటీ కాల పరిమితి 21 ఏళ్లు కాగా.. ఇది పాప వయసు అనుకొని పొరబడుతుంటారు. అంటే పాప వయసు 21 ఏళ్లు వస్తే.. మెచ్యూరిటీ తీరుతుందని అనుకుంటారు. కానీ అలా ఉండదు. అసలు ఇదెలా చూస్తారో చూద్దాం.అమ్మాయి వయసుతో సంబంధం లేకుండా.. ఇక్కడ కాల పరిమితి 21 ఏళ్లుగా ఉంటుంది. అంటే.. పాప పుట్టినప్పుడే అంటే ఏడాదిలోపే చేరితే.. ఇక్కడి నుంచి 21 ఏళ్లకు అంటే.. పాపకు 21 ఏళ్లు వచ్చే సరికి.. మెచ్యూరిటీ తీరుతుంది. అదే.. పాపకు ఐదేళ్ల వయసులో చేరితే.. అక్కడి నుంచి 21 ఏళ్లకు చూస్తారు. అంటే.. పాపకు 26 ఏళ్లు వచ్చాక.. మెచ్యూరిటీ ముగుస్తుందన్నమాట. అదే పదేళ్ల వయసులో చేరితే.. మీ పాపకు.. 31 ఏళ్లు వచ్చాకే ఖాతా మెచ్యూర్ అవుతుంది. ఇక్కడ పాపకు 25 ఏళ్లు వచ్చే వరకు డబ్బులు కడుతుండాలి. ఈ స్కీమ్ గురించి పూర్తి వివరాల్ని మనం తెలుసుకుందాం.ఉదాహరణకు ఇప్పుడు 2026లో మీ పాప అప్పుడే పుట్టినప్పుడు (ఏడాదిలోపు) సుకన్య సమృద్ధి ఖాతా ఓపెన్ చట్టసినట్లయితే.. ఇక్కడి నుంచి



21 ఏళ్లకు అంటే 2047లో మెచ్యూర్ అవుతుందని చెప్పొచ్చు. ఇక్కడ వరుసగా 15 ఏళ్లు డబ్బులు జమ చేయాల్సి ఉంటుంది. మిగతా ఆరేళ్లు డబ్బు కట్టనక్కర్లేదు. కానీ దానికి కూడా మీ పెట్టుబడిపై వడ్డీ జమవుతుంటుంది.అదే మీ పాపకు ఐదేళ్ల వయసు ఉన్నప్పుడు సుకన్య సమృద్ధి ఖాతా తెరిస్తే.. అక్కడి నుంచి వరుసగా 15 ఏళ్లు కట్టాలి. అప్పుడు మీ పాపకు 20 ఏళు వచ్చే సరికి డబ్బులు కట్టాల్సి ఉంటుంది. మరో ఆరేళ్లు అలా ఉంచాలి. అంటే మీ పాపకు 26 ఏళ్ల వయసు వస్తే.. అప్పుడు అకౌంట్ మెచ్యూర్ అవుతుంది.

అయితే ఇక్కడ పాపకు 26 ఏళ్లు వచ్చే వరకు డబ్బులు తీసుకోలేమా అన్న ప్రశ్న తలెత్తొచ్చు. అయితే దానికి కొన్ని మినహాయింపులు ఉంటాయి. అమ్మాయికి 18 ఏళ్లు నిండినా లేదా పదో తరగతి పూర్తయినా.. పైచదువుల కోసం మొత్తం బ్యాలెన్స్ నుంచి 50 శాతం వరకు డబ్బులు విత్‌డ్రా చేసుకోవచ్చు. లేదా 18 ఏళ్లు నిండి అమ్మాయి పెళ్లి చేసుకుంటే కూడా.. అప్పుడు అకౌంట్ క్లోజ్ చేసి అప్పటివరకు బ్యాలెన్స్ డబ్బులు తీసుకోవచ్చు.ఇది కేవలం ఆడపిల్లల కోసమే అందుబాటులో ఉన్న స్కీమ్.వడ్డీ రేటు ప్రస్తుతం వార్షిక ప్రాతిపదికన 8.20 శాతంగా ఉంది.పాపకు పదేళ్లలోపు వయసులో ఉన్నప్పుడే చేరాలి.

వరుసగా 15 ఏళ్లు డబ్బులు కట్టాలి. మెచ్యూరిటీ కాల పరిమితి 21 ఏళ్లు.ఆర్థిక సంవత్సరంలో కనీసం రూ. 250 నుంచి పెట్టుబడి పెట్టొచ్చు. గరిష్ఠంగా రూ. 1.50 లక్షల వరకు జమ చేయొచ్చు. ?ఇక సుకన్య సమృద్ధి యోజన పథకంలో ఉన్న మరో అతిపెద్ద బెనిఫిట్.. ట్రిపుల్ టాక్స్ బెనిఫిట్స్ అని చెప్పొచ్చు. అంటే ఇక్కడ మీరు చేసే పెట్టుబడులపై/డిపాజిట్లు, వచ్చే వడ్డీ రాబడిపై.. మెచ్యూరిటీ రిటర్న్స్‌పై టాక్స్ ఉండదు. ఆర్థిక సంవత్సరంలో రూ. 1.50 లక్షల వరకు టాక్స్ మినహాయింపు పొందొచ్చన్నమాట. ఈ కారణంతో కూడా చాలా మంది పన్ను ఆదా చేసుకునేందుకు ఇన్వెస్ట్ చేస్తుంటారు. అయితే ఇది పాత పన్ను విధానంలోనే కుదురుతుంది.ఇక్కడ పెట్టుబడి ఏటా ఒకేసారి జమ చేయొచ్చు లేదా గరిష్ఠంగా 12 ఇన్‌స్టాల్‌మెంట్ల వరకు జమ చేయొచ్చు. గరిష్ఠ పెట్టుబడి పరిమితి ఏడాదిలో రూ. 1.50 లక్షలు దాటొద్దు. ఇక ఇక్కడ ప్రస్తుత వడ్డీ రేటు ప్రకారం.. నెలకు రూ. 5 వేలు లేదా ఏటా రూ. 60 వేలు జమ చేస్తే.. మెచ్యూరిటీకి రూ. 27.71 లక్షలు వస్తాయి. ఇక్కడ పెట్టుబడి రూ. 9 లక్షలుగా ఉంటుంది.అదే నెలకు రూ. 10 వేలతో చూసినట్లయితే.. ఏటా రూ. 1.20 లక్షలవుతుంది. ఈ పెట్టుబడిపై వరుసగా 15 ఏళ్లు ఇన్వెస్ట్ చేస్తే మీ పెట్టుబడి మొత్తం రూ. 18 లక్షలవుతుంది. ఇక్కడ వడ్డీ రూపంలో రూ. 37.42 లక్షలు వస్తుంది. మొత్తం చేతికి రూ. 55.42 లక్షలు వస్తాయి. అదే గరిష్ఠ పెట్టుబడి అయిన రూ. 1.50 లక్షలు జమ చేస్తే మెచ్యూరిటీకి రూ. 69.27 లక్షలు వస్తాయి. ఇక్కడ పెట్టుబడి రూ. 22.50 లక్షలుగానే ఉంటుంది.

# పైకి ఫిట్ - లోపల ఫ్యాట్, యువతలో పెరుగుతున్న మెటబాలిక్ ముప్పు!

భారతదేశంలో జీవనశైలికి సంబంధించిన వ్యాధుల ముప్పు పెరుగుతుంది. డయాబెటిస్, బీపీ, గుండె జబ్బులు, ఊబకాయం వంటి లైఫ్‌స్టైల్ వ్యాధులు పెద్ద సమస్యగా మారాయి. ఒకప్పుడు వృద్ధాప్యంలో కనిపించే ఈ సమస్యలు ఇప్పుడు చిన్న వయసులోనే వస్తున్నాయి. ఇటీవలి నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే గణాంకాలు కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి.

కొన్నేళ్ల క్రితం వరకు డయాబెటిస్ , బీపీ (రక్తపోటు), గుండె జబ్బులు అంటే కేవలం వయసు పైబడిన వారికి వచ్చేవి అనుకునేవాళ్లం. కానీ ఇప్పుడు భారతదేశంలోని వైద్యులు ఒక ఆందోళనకరమైన మార్పును గమనిస్తున్నారు. 20, 30, 40 ఏళ్ల వయసున్న యువకుల్లోనే ఇలాంటి జీవక్రియ సంబంధిత వ్యాధులు ఎక్కువగా కనిపిస్తున్నాయి.ఇటీవలి నేషనల్ ఫ్యామిలీ



హెల్త్ సర్వే గణాంకాలు కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. భారతదేశం ఒక పెద్ద హెల్త్ క్రైసిస్ (ఆరోగ్య సంక్షోభం) వైపు దూసుకుపోతోంది. దీని గురించి డాక్టర్ శ్రీనివాస చారి (గ్లెనెగల్స్ అవేర్ హాస్పిటల్, ఎల్బీ నగర్, హైదరాబాద్) మరింత సమాచారం అందించారు. ఆ పూర్తి వివరాలేంటో ఇప్పుడు చుద్దాం.15 నుంచి 49 ఏళ్ల వయసున్న భారతీయ మహిళల్లో దాదాపు 30.7% మంది, పురుషుల్లో 27.3% మంది అధిక బరువుతో బాధపడుతున్నారు. ఐదేళ్ల క్రితంతో పోలిస్తే ఇది 7% పెరిగింది.షుగర్ వ్యాధి దాదాపు 18% మంది మహిళలు, 21% మంది పురుషులు అధిక రక్త చక్కెర (బ్లడ్ షుగర్) లేదా డయాబెటిస్‌తో బాధపడుతున్నారు. ఇది కేవలం నంబర్లు మాత్రమే కాదు, కోట్ల మంది యువత భవిష్యత్తులో గుండె జబ్బులు, కిడ్నీ సమస్యలు, ఫ్యాటీ లివర్, సంతానలేమి వంటి దీర్ఘకాలిక రోగాల బారిన పడే అవకాశం ఉందని హెచ్చరిస్తోంది.

## విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలి...బిజెపి పార్టీ డిమాండ్

- కాంగ్రెస్ కి ఓటు వేసిన పాపానికి ప్రజలు చీకట్లో బతకాల్సిన పరిస్థితి ఏర్పడింది
- దమ్మపేట విద్యుత్ శాఖలో సిబ్బందిని పెంచాలి



**దమ్మపేట, జూన్ 3:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేటలో విద్యుత్ శాఖ కార్యాలయంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో మెమో రాండం ఇవ్వడం జరిగినది,నియోజకవర్గం బిజెపి నాయకులు తంబళ్ల రవి మాట్లాడుతూ నిరంతర విద్యుత్తు అంతరాయం వల్ల సామాన్య ప్రజలకి,వ్యాపారస్తులకి,చంటి పిల్లలకు,వృద్ధులకు తీవ్ర ఇబ్బందిగా ఉన్నదని,కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓటు వేసి గెలిపించుకున్నందుకు ప్రజలు ఇ రోజు చీకట్లో బతకాల్సిన పరిస్థితి ఏర్పడిందని,రోజుకి చాలాసార్లు కరెంటు తీస్తున్నారు,కరెంటు పోతే ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితి ఏర్పడిందని,వర్షాకాలం రాకముందే కరెంట్ కోతలతో ప్రజలను ఇంత ఇబ్బంది పెడుతున్నారు...ప్రస్తుతం కరెంట్ విషయంలో ప్రజలలో గందరగోళం నెలకొంది,వెంటనే పై స్థాయి అధికారులు స్పందించి విద్యుత్ సిబ్బంది కొరత లేకుండా చూడాలని,కరెంటు అంతరాయం లేకుండా చేయాలని,ప్రజలను ఇబ్బంది పెట్టాలని చూస్తే ఊరూకునేది లేదు పార్టీ ఆధ్వర్యంలో కరెంట్ ఆఫీస్ ముట్టడిస్తామని హెచ్చరించడం జరిగినది,ఈ కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గం నాయకులు తంబళ్ల రవి,సీనియర్ నాయకులు ఉడతనేనీ విశ్వేశ్వర రావు ,దారా మధుసూదన్ రావు ,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేద ప్రజలకు అండ కొత్వాల

### సి ఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీలో పాల్గొన్న కొత్వాల



**పాల్వంచ, జూన్ 3:**కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేద ప్రజలకు అండ లభిస్తుందని, పేద ప్రజల సమస్యలు పరిష్కారమవుతాయని పాల్వంచ సొసైటీ అధ్యక్షులు, రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. కొత్తగూడెం విద్యానగర్ లోని రాష్ట్ర రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో 3.80 లక్షల రూపాయలతో 11 మంది లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం రిలీఫ్ ఫండ్) చెక్కులను కొత్వాల తోపాటు డిప్యూటీ మేయర్ లలితా కుమారి లు కలిసి పంపిణి చేశారు.
ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అండగా నిలిచేది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. అనేక సంక్షేమ పథకాలు చేపట్టే కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు మద్దతు తెలపాలని కొత్వాలకోరారు. చెక్కులు మంజూరు చేయించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత కుమారి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్, పాల్వంచ కాంగ్రెస్ నాయకులు యర్రంశెట్టి ముత్తయ్య, కోండం వెంకన్న గౌడ్, వై వెంకటేశ్వర్లు, కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

## టి యు సి ఐ యూనియన్ వినతి మేరకు ఇల్లందు పారిశుద్ధ్య కార్మికుల బదిలీలను నిలుపుచేసిన కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలియజేసిన యూనియన్ నాయకులు



**ఇల్లందు న్యూస్ :-**తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్,
టియుసిఐ అనుబంధం ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఎల్లన్న విజ్ఞాన భవనంలో మున్సిపల్ పర్మినెంట్ కార్మికుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి, పాల్గొని మాట్లాడుతూ ఇల్లందు మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు ఇటీవల కొత్తగూడెం పాల్వంచకు బదిలీ చేశారు. దీంతో ఇబ్బంది పడుతున్న కార్మికుల పరిస్థితిని గమనించిన యూనియన్,పారిశుద్ధ కార్మికుల విన్నపం మేరకు టి యు సి ఐ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ను కలిసి ఇల్లందు పారిశుద్ధ కార్మికుల బదిలీకి సంబంధించిన పరిస్థితిని వారి ఆరోగ్య ఇతర సమస్యల విషయంలో విజ్ఞప్తి చేయడం వలన కలెక్టర్ సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ వారి బదిలీలను నిలుపుదల చేసినారని కార్మికుల బదిలీ విషయంలో చేసిన విజ్ఞప్తి మేరకు సహకరించిన జిల్లా కలెక్టర్ టి యు సి ఐ యూనియన్ తరపున కార్మికుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో రాణి, రమణ,యశోద, అరుణ, కోటీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో ఎక్కువగా అమ్ముడవుతున్న కారు ఇదే.. టాప్-10 లో మారుతీ నుంచే ఆరు.. మే లిస్ట్ ఇదిగో!



భారత్‌లో కార్ల కొనుగోలుదారుల సంఖ్య పెరుగుతూనే ఉంది. ఇటీవల మే నెలకు సంబంధించి కార్ల విక్రయాల్లోనూ దిగ్గజ తయారీ కంపెనీలు సరికొత్త చరిత్ర సృష్టించాయి. మారుతీ సుజుకీ కూడా ఒక నెలలో అత్యధిక సేల్స్ జరిపింది. ఇక ఇప్పుడు దేశంలో ఎక్కువగా అమ్ముడవుతున్న కారు ఏదో తెలుసా? టాప్-10 లో మారుతీ నుంచే ఏకంగా 6 మోడల్స్ ఉండటం విశేషం. టాటా మోటార్స్ నుంచి 2 ఉన్నాయి. ఇవి చూద్దాం . దేశంలో ఒక పక్కన ాఖు కార్ల హవా నడుస్తుంటే.. సెడాన్ మోడల్స్ కూడా గట్టి పోటీని ఇస్తున్నాయి. ఇప్పుడు మే నెలలో కార్ సేల్స్ డేటా చూస్తే అది అర్థమవుతోంది. కొంత కాలంగా భారతదేశంలో కార్ల విక్రయాలు భారీగా పెరుగుతున్న సంగతి తెలిసిందే. కార్ల తయారీ కంపెనీలు ఎప్పటికప్పుడు డేటా విడుదల చేస్తూనే ఉన్నాయి. ఇటీవల మారుతీ సుజుకీ కూడా సరికొత్త చరిత్ర సృష్టించిన సంగతి తెలిసిందే.

## ఇల్లందులో ఘనంగా మాజీ మంత్రివర్యులు టైగర్ తన్నీరు హరీష్ రావు జన్మదిన వేడుకలు

**ఇల్లందు న్యూస్,:-**ఇల్లందు మాజీ శాసన సభ్యురాలు బాణోత్ హరిప్రియ నాయక్ సూచన మేరకు ఇల్లందు నియోజకవర్గ భారత రాష్ట్ర సమితి కార్యాలయంలో సిద్దిపేట ఎమ్మెల్యే మాజీ మంత్రివర్యులు టైగర్ తన్నీరు హరీష్ రావు పుట్టినరోజు వేడుకలను ఇల్లందు బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బి ఆర్ఎస్ పార్టీ శ్రేణులు బుధవారం ఘనంగా నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు సిలివేరి సత్యనారాయణ,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉద్యమ సీనియర్ నాయకులు లకావత్ దేవీలాల్ నాయక్ మాజీ కౌన్సిలర్ జె.కె. శ్రీను, తెలంగాణ ఉద్యమ నాయకులు హరిగోపాల్ శర్మ ,ఇల్లందు మండల మాజీ వైస్ ఎంపీపీ దాస్యం ప్రమోద్ కుమార్, భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యకర్తలు యువజన విభాగ నాయకులతోకలిసి భారత రాష్ట్ర సమితి ఇల్లందు నియోజకవర్గ కార్యాలయం నందు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేస్తూ టైగర్ హరీష్ రావు ఆ భగవంతుడు పరిపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించి భారత రాష్ట్ర సమితికి వారు భవిష్యత్తులో విశిష్ట సేవలు అందించి మరిన్ని పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఇల్లందు పట్టణ నాయకులు పాబోలు కిరణ్, రాయల శ్రీనివాస్, వాసు ధనాల, కామిశెట్టి



సైదులు, ఇల్లందు మండల నాయకులు మూడు హనుమాన్, బింగి వెంకన్న, ఇల్లందు పట్టణ యువజన నాయకులు గిన్నారపు రాజేష్,సత్తాల హరికృష్ణ,కాసాని హరి ప్రసాద్ యాదవ్,నీలం రాజశేఖర్,షేక్ చాంద్ పాషా,మీర్జా బేగ్, బిపిన్ నాయక్ ,గండమల్ల రామకృష్ణ, వార రమేష్, ఎల్.రాంబాబు, విజయ్, తోట.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## రైతాంగ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏ ఐ యు కె ఎస్ ఆధ్వర్యంలో తాసిల్దార్ కు వినతిపత్రం అందజేత




**ఇల్లందు న్యూస్ :-**వ్యవసాయ కూలీలు, రైతాంగం ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారం కోరుతూ ఏఐయుకేఎస్ (అఖిల భారత ఐక్య రైతు సంఘం) ఇల్లందు మండల కమిటీ ఆధ్వర్యంలో ఇల్లందు మండల తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఏఐయూకేఎస్ జిల్లా అధ్యక్షులు బుర్ర వెంకన్న మాట్లాడుతూ రైతులకు అన్యాయంగా విధించిన రుణాలు, వడ్డీలు రద్దు చేయాలనీ, సబ్సిడీపై రైతాంగానికి వ్యవసాయ పనిముట్లు అందజేయాలని, సీజన్ సమీపిస్తున్నందున అవసరమైన ఎరువులు, నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉంచాలని, నకిలీ విత్తనాలు నియంత్రించాలని కోరారు.
పంటలకు చట్టబద్ధమైన కనీస మద్దతు ధర (మీస్రా) అమలు చేయాలనీ, రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలనీ,పంట నష్టపోయిన రైతులకు తగిన పరిహారం చెల్లించాలనీ, రైతు, వ్యవసాయ కూలీల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలనీ కోరారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఏఐయుకేఎస్ మండల కమిటీ నాయకులు బానోత్ వీరన్న, ఇర్ప వెంకన్న, చిత్తులూరి బాలస్వామి, మోడెం రాంబాబు, బండి నారాయణ, వజ్జా వీరభద్రం, శ్రీరామ్ సంపత్, భూక్య శీను తదితరులు పాల్గొన్నారు.

## బావ్ సింగ్ ఆధ్వర్యంలో ఘనంగా మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు జన్మదిన వేడుకలు

**ఇల్లందు న్యూస్ :-** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు బి ఆర్ ఎస్ పార్టీ తెలంగాణ ఉద్యమ నాయకులు మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ అజ్మీర బావ్ సింగ్ నాయక్ ఆధ్వర్యంలో మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ జన్మదిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం జిల్లా మాజీ బిఆర్ఎస్ పార్టీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్ హాజరైనారు. సింగరేణి జిఎం ఆఫీస్ దగ్గర శ్రీ సువర్చల సమేత ఆంజనేయ ఆలయంలో మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు పేరట ప్రత్యేకమైన పూజలు నిర్వహించారు.అదేవిధంగా ఇల్లందు పట్టణం జగదాంబ సెంటర్ తల్లి తెలంగాణ విగ్రహం దగ్గర బర్డే కేక్ కట్ చేసి మాజీ మంత్రివర్యులకు జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో ఉండాలని భగవంతున్ని ప్రార్థించారు.
ఈ యొక్క కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ నాయకులు ఎస్ రంగనాథ్, అడ్వకేట్ సువర్ణపాక సత్యనారాయణ, మాజీ మండల అధ్యక్షులు శీలం రమేష్, మాజీ బిఆర్ఎస్ పార్టీ టౌన్ వైస్ ప్రెసిడెంట్ అబ్దుల్ నబీ, ఎస్.కె ఘాజి, మాజీ మండల అధ్యక్షులు దేరంగుల పోశం, మూలగుండ్ల ఉపేందర్ రావు,లలిత్ కుమార్



పాసి,అజ్మీర రాంబాబు గుగులోత్ సోమన్న, అజ్మీర రామదాసు, రమేష్, సునీల్, శ్రీకాంత్, భూక్యా రాంజీ, తాండ్ర నాగరాజు, సదరం మహేష్, చిన్నారి బోడ రమేష్ ,బానోతు జోగ్య, ఫైనాన్స్ ఇమ్రాన్, పరికపల్లి రవి గౌడ్, రాచపల్లి శ్రీను, వస్రం గోల్డ్ ఇమ్రాన్, టీజీపీకే జాఫర్, పోతిరెడ్డి సారంగపాణి, రామ్ లాల్ పాసి, అజ్మీర కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మీ బ్యాంక్ అకౌంట్ నుంచి ఏటా ఎంత డబ్బులు విత్‌డ్రా చేస్తున్నారు? లిమిట్ దాటితే అంతే.. ఐటీ శాఖ రూల్స్ ఇవే..!

మన దేశంలో నిర్దిష్ట ఆదాయపు పన్ను వ్యవస్థ అమల్లో ఉంది. ఏటా నిర్దిష్ట ఆదాయ పరిమితి దాటితే టాక్స్ శ్లాబుల ఆధారంగా పన్ను చెల్లించాల్సి ఉంటుంది. కొందరు మాత్రం టాక్స్ ఎగ్గొట్టేందుకు కొత్త వ్యూహాలు రచిస్తుంటారు. కానీ కొన్ని సార్లు ఐటీ శాఖకు చిక్కుతారు. ఇక్కడ క్యాష్ డిపాజిట్, విత్‌డ్రా అన్నీ ఐటీ శాఖ దగ్గర వివరాలు ఉంటాయి. అధిక విలువ లావాదేవీల విషయంలో జాగ్రత్తగా ఉండాలి.మనలో చాలా మందికి ఒకటికి మించి బ్యాంక్ ఖాతాలు ఉంటాయని చెప్పొచ్చు. ఉద్యోగాలు చేసే వారికి జాబ్ మారుతున్న కొద్దీ చాలా వరకు అకౌంట్ మారుతుంటుంది. అయితే ఇక్కడే లావాదేవీల విషయంలో జాగ్రత్తగా ఉండాలి. మన దేశంలో నిర్దిష్ట ఆదాయ పరిమితి దాటితే.. ఆదాయపు పన్ను చట్టంలోని పన్ను విధానాల ప్రకారం.. టాక్స్ శ్లాబుల్ని బట్టి టాక్స్ చెల్లించాల్సి ఉంటుంది. కానీ కొందరు పరిమితికి మించి సంపాదించినా.. ఐటీ శాఖకు చిక్కకుండా ఉండేందుకు మోసాలు చేసి.. పన్ను ఎగవేతకు పాల్పడుతుంటారు. కానీ ఐటీ శాఖ కొంత కాలంగా అప్రమత్తమైంది. అన్నీ జాగ్రత్తగా గమనిస్తోంది. అత్యాధునిక సాంకేతికత వాడుతూ.. టాక్స్ ఎగ్గొట్టేవారిని గుర్తిస్తోంది. ఈ క్రమంలోనే నోటీసులు పంపడం, జరిమానాలు విధించడం వంటివి చేస్తోంది.ఇదే సమయంలో మన బ్యాంక్ అకౌంట్‌లో ఒక పరిమితి దాటిన ట్రాన్సాక్షన్స్ గురించి కూడా బ్యాంకులు ఐటీ శాఖకు నివేదిస్తుంటాయి. ఇలాంటి సందర్భాల్లో ఐటీ శాఖకు చిక్కే అవకాశం ఉంటుంది. చాలా మంది తమ బ్యాంక్ అకౌంట్‌లో ఉన్న డబ్బు తమదే కాబట్టి.. ఎప్పుడైనా ఎంతైనా తీసుకోవచ్చని భావిస్తుంటారు. కొందరికి తక్కువ ఆదాయం ఉన్నా.. కొన్ని కారణాల వల్ల ఎక్కువ మొత్తంలో లావాదేవీలు నిర్వహించాల్సిన పరిస్థితులు రావొచ్చు. ఇల్లు లేదా కారు కొనుగోలు.. పిల్లల పెళ్లి లేదా పిల్లల్ని విదేశాలకు పంపించడం ఇలాంటి సందర్భాల్లో పెద్ద మొత్తంలో డబ్బులు మెయింటెయిన్ చేయొచ్చు. అప్పుడే జాగ్రత్తగా ఉండాలి. వాస్తవానికి బ్యాంక్ అకౌంట్ నుంచి ఎంతైనా తీసుకోవచ్చు కానీ ఒక పరిమితి దాటితే మాత్రం ఐటీ శాఖ నిఘాలోకి రావొచ్చు.మీ బ్యాంక్ ఖాతా నుంచి ఏడాదిలో రూ. 10 లక్షల వరకు లేదా



అంతకుమించి విత్‌డ్రా చేయడంపై ఎలాంటి నిషేధం లేదు. కానీ ఇలాంటి హై వాల్యూ ట్రాన్సాక్షన్స్ (అధిక విలువ లావాదేవీలు) ఐటీ శాఖ పర్యవేక్షణలోకి వెళ్తాయి. ఇక్కడ ఆ డబ్బుకు సంబంధించిన మూలాలు సరిగా ఉండాలి. అప్పుడు మాత్రమే ఇబ్బందులు ఉండవు. దీని గురించి తెలుసుకుందాం.సాధారణంగా బ్యాంక్ అకౌంట్ నుంచి డబ్బులు తీసుకోవడం అనేది నేరుగా మీ ఆదాయంగా పరిగణించరు. కానీ ఆ డబ్బు చట్టబద్ధమైన ఆదాయ వనరుల నుంచే వచ్చిందని ఐటీ శాఖకు నిరూపించాల్సిన పరిస్థితులు తలెత్తొచ్చు. ఇక్కడ నిరూపించగలిగితే సాధారణంగా పన్ను సమస్యలు తలెత్తవు. అయినప్పటికీ.. ఇలాంటి పెద్ద మొత్తాల నగదు లావాదేవీల్ని బ్యాంకులు.. ఆదాయపు పన్ను శాఖకు కచ్చితంగా రిపోర్ట్ చేయాల్సి ఉంటుంది.పొదుపు ఖాతాలో ఒక ఆర్థిక సంవత్సరంలో మొత్తం నగదు లావాదేవీల విలువ రూ. 10 లక్షలు దాటితే.. లేకపోతే కరెంట్ అకౌంట్‌లో రూ. 50 లక్షల వరకు విత్‌డ్రా పరిమితి దాటితే.. బ్యాంకులు వీటిని స్టేట్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ ట్రాన్సాక్షన్స్ ద్వారా ఐటీ శాఖకు నివేదిస్తాయి. దీంట్లో అకౌంట్ హోల్డర్ పేరు, పాన్ లేదా ఆధార్ వివరాలు సహా, విత్‌డ్రా మొత్తం ఇలా అన్ని వివరాలు ఉంటాయి.అయితే ఈ వివరాలు బ్యాంకులు.. ఐటీ శాఖకు చేరినంత మాత్రాన.. ఆదాయపు పన్ను శాఖ విచారణ మొదల ుపెడుతుందని కాదు కానీ రిస్క్‌లో ఉన్నట్లు తెలుసుకోవాలి.

# నేనో కెప్ట్ బాయ్‌ఫ్రెండ్‌ని: లలిత్ మోదీ



సుస్మితా సేన్‌పై చాలా కాలంగా వస్తున్న రూమర్స్‌కి లలిత్ మోదీ ఎట్టకేలకు చెక్ పెట్టాడు. 2022లో సుస్మితా సేన్ - లలిత్ మోదీ రిలేషన్‌లో ఉన్నారు. అయితే, కేవలం డబ్బు కోసమే సుస్మితా సేన్ లలిత్ మోదీతో రిలేషన్‌లో ఉందని విమర్శలు వచ్చాయి. వాటన్నింటికీ చెక్ పెడుతూ సుస్మితా సేన్‌కు డబ్బు అవసరం లేదని, తాను చాలా సంపన్నురాలని మోదీ అన్నాడు. నిజం చెప్పాలంటే బయటకు వెళ్లినప్పుడు తానే ఖర్చు పెడుతుందని బయటపెట్టాడు. సంచలనాలతో ఎప్పుడూ వార్తల్లో నిలిచే ఐపీఎల్ మాజీ ఛైర్మన్ లలిత్ మోదీ మరోసారి నెట్టింట హాట్ టాపిక్ అయ్యాడు. ఈ సారి తన మాజీ ప్రేయసి సుస్మితా సేన్ గురించి విషయాలను బయటపెట్టి అందరికీ షాక్ ఇచ్చాడు. లలిత్ మోదీ - సుస్మితా సేన్ రిలేషన్‌లో ఉన్నప్పుడు నెట్టింట ఎన్నో రూమర్స్ వచ్చాయి. ముఖ్యంగా సుస్మితా సేన్ డైమండ్ క్వీన్, గోల్డ్ డిగ్గర్ అంటూ కామెంట్స్ చేశారు. వాటన్నింటిని ఖండిస్తూ లలిత్ మోదీ చేసిన ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. సుస్మితా సేన్ - లలిత్ మోదీ సన్నిహితంగా ఉన్న ఫొటోలు 2022 జూలైలో నెట్టింట వైరల్ అయ్యాయి. అప్పట్లో తామిద్దరం ప్రేమలో ఉన్నామని లలిత్ మోదీనే ప్రకటించడంతో అందరూ సుస్మితా సేన్‌పై గోల్డ్ డిగ్గర్ అంటూ విమర్శలు చేశారు. అప్పట్లో వచ్చిన విమర్శలను లలిత్ మోదీ ఇప్పుడు ఖండించాడు. సుస్మితా ఎవరి దగ్గర నుంచి ఏదీ స్వీకరించే వ్యక్తి కాదని, ఇద్దరూ కలిసి బయటకు వెళ్లినప్పుడు తానే ఖర్చు పెట్టేదంటూ హ్యూమన్స్ ఆఫ్ బాంబేకి ఇచ్చిన ఇంటర్వ్యూలో బయటపెట్టాడు. "సుస్మితా సేన్ అందమైన మహిళే కాదు.. చాలా సంపన్నురాలు కూడా. ప్రపంచంలో నాకు తెలిసిన వారిలో అత్యధిక వజ్రాలు కలిగిన వ్యక్తి కూడా ఆమె అయ్యుంటుంది అనుకుంటున్నాను. అవన్నీ ఆమె సంపాదించుకున్నవే. ఆమెకు డైమండ్ స్టోర్లు కూడా ఉన్నాయి. మేమిద్దరం కలిసి బయటకు వెళ్లినప్పుడు ఒక్కసారి కూడా నేను ఖర్చు పెట్టాల్సిన అవసరం రాలేదు. ప్రతీదానికీ ఆమే ఖర్చు పెడుతుంది. నిజానికి నేనే కెప్ట్ బాయ్‌ఫ్రెండ్‌లా ఉండేవాడిని. ఎవరైనా ఆమెను గోల్డ్ డిగ్గర్ అంటుంటే అది పూర్తిగా అవాస్తవం. నిజానికి నేను ఆమె విషయంలో డైమండ్ డిగ్గర్‌ని ఎందుకంటే ఆమె నిజంగానే ఒక డైమండ్ లాంటి వ్యక్తి. డబ్బు కోసం ఆమె నాతో రిలేషన్‌లో లేదు. ఆమెకు కావాలంటే ప్రపంచంలో ఎవ్వరినైనా ఎంచుకునే స్థోమత ఉంది. ఆర్థికంగా చాలా బలమైన మహిళ.. ఎవరి నుంచి ఏదీ స్వీకరించేది కాదు" అని అసలు నిజాన్ని లలిత్ మోదీ బయటపెట్టాడు. లలిత్ మోదీ 2022లో సుస్మితాను తన బెటర్ హాఫ్‌గా పేర్కొనడంతో ఇద్దరూ పెళ్లి చేసుకుంటారని అందరూ అనుకున్నారు. కానీ కేవలం డేటింగ్ మాత్రమే చేస్తున్నామని అప్పట్లో ఆయన స్పష్టం చేశాడు. సుస్మితా సేన్‌తో బ్రేకప్ తర్వాత లలిత్ మోదీ ఇప్పుడు లెబనాన్‌కు చెందిన రీమా బౌరీతో రిలేషన్‌లో ఉన్నాడు. 2025 ప్రేమికుల దినోత్సవం రోజున వీరిద్దరి రిలేషన్‌ను బయటపెట్టారు.


# వైభవ్ సూర్యవంశీ రెమ్యునరేషన్ డబుల్



ఇండియా క్రికెట్ లో సరికొత్త సెన్సేషన్ గా మారిన 15 ఏళ్ల వండర్ కిడ్ వైభవ్ సూర్యవంశీ క్రేజ్ ఇప్పుడు అమాంతం పెరిగిపోయింది. ఐపీఎల్ 2026 సీజన్ లో రాజస్థాన్ రాయల్స్ తరఫున ఆడి 237.30 ఊహించని స్ట్రైక్ రేట్ తో 776 రన్స్ బాదిన ఈ బిహార్ బ్యాటర్ మార్కెట్ ను షేక్ చేస్తున్నాడు. టోర్నమెంట్ లో ఆరెంజ్ క్యాప్ తో పాటు మోస్ట్ వాల్యుబుల్ ప్లేయర్ అవార్డును కూడా సొంతం చేసుకున్నాడు. ఈ సంచలన పర్ఫార్మెన్స్ తర్వాత మైదానం వెలుపల కూడా అతడి డిమాండ్ డబుల్ అయింది. ప్రస్తుతం రాజస్థాన్ రాయల్స్ తో రూ. 1.10 కోట్ల యాన్యువల్ కాంట్రాక్ట్ లో ఉన్న వైభవ్, బ్రాండ్ ఎండార్స్‌మెంట్ల రూపంలో అంతకు మించి సంపాదిస్తున్నాడు. ఆటోమొబైల్, మీడియా వర్గాల సమాచారం ప్రకారం ఐపీఎల్ స్టార్ట్ అవ్వడానికి ముందు వైభవ్ ఒక్కో బ్రాండ్ డీల్ కోసం దాదాపు రూ. 1 కోటి వరకు ఛార్జ్ చేసేవాడు. అయితే సీజన్ ముగిసేసరికి అతడి ఎండార్స్‌మెంట్ ఫీజ్ ఏకంగా డబుల్ అయింది. ప్రస్తుతం అతడు ఒక్కో కొత్త డీల్ కోసం రూ. 1.5 కోట్ల నుంచి రూ. 2 కోట్ల వరకు డిమాండ్ చేస్తున్నట్లు ఇండస్ట్రీ ఎక్స్ పర్ట్ ఒకరు ఎన్డీటీవీకి స్పష్టం చేశాడు. ఇప్పటికే కాంప్లాన్, రెడ్ బుల్ లాంటి పెద్ద బ్రాండ్లకు అంబాసిడర్ గా మారిన వైభవ్ తో కొలాబరేట్ అవ్వడానికి మరికొన్ని కంపెనీలు లైన్ లో ఉన్నాయి. చిన్న ఏజ్ లోనే వస్తున్న ఈ సడన్ పాపులారిటీ, బిజినెస్ డీల్స్ ను వైభవ్ సూర్యవంశీ పేరెంట్స్ జాగ్రత్తగా హ్యాండిల్ చేస్తున్నారు. అతడి ఐపీఎల్ ఫ్రాంచైజీ రాజస్థాన్ రాయల్స్ కూడా ఈ విషయంలో ఈ వండర్ కిడ్ మేనేజ్‌మెంట్ టీమ్ కు పూర్తి సపోర్ట్ అందిస్తోంది. ఐపీఎల్ లో సృష్టించిన రికార్డుల కారణంగానే బ్రాండ్లు అతడి వెనుక పరుగులు పెడుతున్నాయని ఎక్స్ పర్ట్స్ చెబుతున్నారు. ఒకవేళ భవిష్యత్తులో వైభవ్ ఐపీఎల్ మెగా వేలంలోకి వస్తే ఏకంగా రూ. 30 కోట్ల వరకు బిడ్ దక్కించుకునే ఛాన్స్ ఉందని కొందరు అంచనా వేస్తున్నారు. కేవలం 15 ఏళ్ల వయసులోనే వైభవ్ సాధించిన అచీవ్‌మెంట్స్ చూసి మాజీ క్రికెటర్లు, లెజెండ్స్ అతడిని సచిన్ టెండూల్కర్, విరాట్ కోహ్లీ, సునీల్ గవాస్కర్ లాంటి గ్రేట్ ప్లేయర్లతో పోలుస్తున్నారు. టాలెంట్ పరంగా అతడి హిట్టింగ్ కెపాసిటీ అద్భుతంగా ఉన్నప్పటికీ, కెరీర్ ఇప్పుడిప్పుడే స్టార్ట్ అవుతుండటంతో వచ్చే అవకాశాలను జాగ్రత్తగా వాడుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఐపీఎల్ తెచ్చిన ఈ స్టార్ డమ్ తో ఇండియా క్రికెట్ లో అతడి బ్రాండ్ వాల్యూ సరికొత్త రికార్డులను క్రియేట్ చేయడం ఖాయంగా కనిపిస్తోంది.

# ఒక్క తప్పిదమే పంజాబ్ కింగ్స్ పతనాన్ని శాసించింది

- రెడిట్‌లో వెల్లడించిన సచిన్ టెండూల్కర్



ఐపీఎల్ 2026 సీజన్‌లో పంజాబ్ కింగ్స్ ప్రయాణం విచిత్రంగా ముగిసింది. టోర్నీ ఫస్టాఫ్‌లో 7 మ్యాచ్‌లకు 6 గెలిచిన పంజాబ్ కింగ్స్.. మరో మ్యాచ్ రద్దవ్వడంతో 13 పాయింట్స్‌తో అగ్రస్థానంలో నిలిచింది. ఐపీఎల్ చరిత్రలోనే తొలి 7 మ్యాచ్‌ల్లో ఓటమెరుగని జట్టుగా సరికొత్త రికార్డ్‌ను లిఖించింది. కానీ తర్వాతి 7 మ్యాచ్‌ల్లో వరుసగా 6 మ్యాచ్‌లు ఓడి ప్లే ఆఫ్స్ చేరకుండానే ఇంటిదారి పట్టింది. పంజాబ్ కింగ్స్ వైఫల్యానికి గల కారణాన్ని క్రికెట్ గాడ్ సచిన్ టెండూల్కర్ రెడిట్‌లో వెల్లడించాడు. ఫస్టాఫ్ టోర్నీలో పంజాబ్ ప్రక్రియను నమ్ముకుంటే.. సెకండాఫ్‌లో ఫలితాలపై ఎక్కువ ఫోకస్ పెట్టి మూల్యం చెల్లించుకుందన్నాడు. 'పంజాబ్ కింగ్స్ ఈ టోర్నీకి మంచి ఊపును తీసుకొచ్చింది. వారి క్రికెట్ సానుకూలంగా.. ధైర్యంగా.. ఆట స్వరూపాన్నే మార్చేసేలా సాగింది. సుదీర్ఘమైన టోర్నీల్లో మూమెంటమ్ అనేది చాలా కీలక పాత్ర పోషిస్తుంది. వేగంగా సాగే టోర్నీలో అంతా ప్రక్రియపైనే ఆధారపడి ఉంటుంది తప్ప ఫలితాలకు ఎక్కువగా కట్టుబడిపోకూడదు. పంజాబ్ జట్టు ఫస్టాఫ్‌లో ప్రక్రియపై ఎక్కువ దృష్టి పెట్టగా.. సెకండాఫ్‌లో ఫలితాలపై ఎక్కువ ఫోకస్ పెట్టింది.'అని సచిన్ పేర్కొన్నాడు. గుజరాత్ టైటాన్స్ చాలా నిలకడగా రాణించిందని సచిన్ కొనియాడాడు. 'గుజరాత్ టైటాన్స్ విషయానికి వస్తే.. ఈ సీజన్ మొత్తం ఒకే తరహాలో ప్రదర్శన కనబర్చింది. ఐపీఎల్‌లో ఎప్పుడూ ఏం జరుగుతుందో చెప్పలేం. కానీ గుజరాత్ ఫలితాలు అటు ఇటుగా మారినా.. ఆ జట్టు తమ ఆటతీరును మాత్రం మార్చుకోలేదు. ఫలితాలతో సంబంధం లేకుండా చాలా నిలకడగా రాణించారు. సుదీర్ఘ టోర్నీలో అప్పుడప్పుడు మెరుపు ప్రదర్శనలు చేయడం లేదా ఏదో ఒక మ్యాచ్‌లో ఒంటరి పోరాటంతో గెలవడం కంటే.. ఇలాంటి అనిశ్చితిని నియంత్రించే సామర్థ్యమే చాలా విలువైనదిగా నిలుస్తుంది. ఈ సీజన్‌లోనూ పాయింట్స్ టేబుల్‌లో జట్లు మారాయి. ఫస్టాప్ సమయంలో ఉన్నపాయింట్స్ టేబుల్.. టోర్నీ ముగిసే సరికి వేరుగా కనిపించింది. టోర్నీ సాగుతున్న కొద్దీ జట్లు తమ ఆటను మెరుగుపర్చుకున్నాయి.'అని సచిన్ టెండూల్కర్ చెప్పుకొచ్చాడు.

# వచ్చే ఏడాది మార్చి 15 నుంచే ఐపీఎల్

వచ్చే ఏడాది నుంచి ఐపీఎల్ షెడ్యూల్ మారనుందా మార్చి 15 నుంచే టోర్నీ మొదలుకానుందా మ్యాచ్‌ల సంఖ్య కూడా భారీగా పెరగనుందా మీడియాలో వస్తున్న ఈ వార్తలపై బీసీసీఐ బోర్డు కార్యదర్శి దేవజిత్ సైకియా తాజాగా క్లారిటీ ఇచ్చారు. ప్రస్తుతానికి ఐపీఎల్ విండో మార్పు గురించి పెద్దగా ఆలోచించడం లేదని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం బీసీసీఐ ఐపీఎల్ మ్యాచ్‌లకు, ప్రేక్షకులకు ఇబ్బంది కలిగిస్తున్న వాతావరణ సవాళ్లను ఎదుర్కోవడంపై మాత్రమే దృష్టి పెట్టిందని స్పష్టం చేశారు. తీవ్రమైన ఎండలు, వర్షాల వల్ల మ్యాచ్‌లకు అంతరాయం కలగకుండా వచ్చే సీజన్ నుంచి టోర్నమెంట్‌ను రెండు వారాల ముందే ప్రారంభించే అవకాశం ఉందని తెలిపారు. ఈ ఏడాది (2026) ఐపీఎల్ మార్చి 28న ప్రారంభం కాగా, కొన్ని మ్యాచ్‌లపై వర్షం ప్రభావం పడింది. ముఖ్యంగా కోల్‌కతా నైట్ రైడర్స్ వర్సెస్ పంజాబ్ కింగ్స్ మధ్య జరగాల్సిన ఒక మ్యాచ్ ఫలితం తేలకుండానే వర్షార్పణం అయ్యింది. మరోవైపు వేసవి ఎండల తీవ్రత వల్ల మైదానంలోని ఆటగాళ్లు, స్టేడియంలోని ప్రేక్షకులు చాలా ఇబ్బందులు పడ్డారు. టోర్నమెంట్ జరిగే సమయంలో ఇలా వేసవి ఉష్ణోగ్రతలు విపరీతంగా పెరిగిపోవడంపై బీసీసీఐ ఆందోళన చెందుతోంది. ఓ ప్రముఖ మీడియాతో బీసీసీఐ బోర్డు మెంబర్ దేవజిత్ సైకియా మాట్లాడుతూ, ఐపీఎల్ మ్యాచ్‌ల సంఖ్యను 74 నుంచి 94కు పెంచుతారనే ప్రచారాన్ని కొట్టిపారేశారు. "బీసీసీఐ ఈ అంశాన్ని అంత సీరియస్‌గా తీసుకోవడం లేదు. ఎందుకంటే, గతంలో లాగానే ఈ ఏడాది కూడా ఐపీఎల్ రెండు నెలల కంటే ఎక్కువ కాలం సాగింది. ఇంకా కచ్చితంగా చెప్పాలంటే, ఈ ఏడాది 2 నెలల 2 రోజులపాటు టోర్నమెంట్ జరిగింది. అయితే ప్రస్తుతం బీసీసీఐ బోర్డు మ్యాచ్‌ల సంఖ్య కంటే, వాతావరణ పరిస్థితులపైనే ప్రధానంగా దృష్టి సారించింది" అని దేవజిత్ సైకియా పేర్కొన్నారు. 'గతేడాది ఐపీఎల్ ప్రారంభమైన తర్వాత, మధ్యలో ఒక వారం పాటు టోర్నమింట్‌ను నిలిపివేశారు. దీనితో లీగ్ కొద్దిగా పొడిగించబడింది.

# శుభ్‌మన్ గిల్ బెస్ట్ కెప్టెన్

- అశ్విన్ బెస్ట్ టీమ్ అనౌన్స్ మెంట్



ఐపీఎల్ 2026 సీజన్ ముగిసిన తర్వాత క్రికెట్ లవర్స్ ను ఆకట్టుకునేలా మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ ఒక క్రేజీ అనౌన్స్ మెంట్ చేశాడు. తన యూట్యూబ్ ఛానెల్ లో ఈ సీజన్ కు సంబంధించిన బెస్ట్ ప్లేయింగ్ 12 టీమ్ ను సెలెక్ట్ చేశాడు. ఈ లిస్టులో ఎవరూ ఊహించని విధంగా గుజరాత్ టైటాన్స్ (+u) కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ను తన టీమ్ కు కెప్టెన్ గా అనౌన్స్ చేశాడు. ఈ సీజన్ మోస్ట్ వాల్యుబుల్ ప్లేయర్ అవార్డు విన్నర్, 15 ఏళ్ల వండర్ కిడ్ వైభవ్ సూర్యవంశీని ఫస్ట్ ఓపెనర్ గా ఎంచుకున్నాడు. వైభవ్ ఈ టోర్నమెంట్ లో 16 మ్యాచుల్లో 237 కి పైగా స్ట్రైక్ రేట్ తో 776 రన్స్ చేసి హయ్యెస్ట్ రన్ స్కోరర్ గా నిలిచాడు. అశ్విన్ టీమ్ లో సెకండ్ ఓపెనర్ గా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ నిలిచాడు. గిల్ ఈ సీజన్ లో 46 యావరేజ్, 163.02 స్ట్రైక్ రేట్ తో 732 రన్స్ స్కోర్ చేశాడు. ఇక ఈ సీజన్ ఫైనల్ మ్యాచ్ లో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ గా నిలిచిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (=జదీ) లెజెండ్ విరాట్ కోహ్లీని నంబర్ 3 పొజిషన్ కు పరిమితం చేశాడు. కోహ్లీ ఈ టోర్నీ అంతటా ఓపెనర్ గా ఆడినప్పటికీ అశ్విన్ మాత్రం అతడిని వన్ డౌన్ లో బ్యాటింగ్ కు దించాడు. విరాట్ కోహ్లీ ఈ సీజన్ లో 56.25 అద్భుతమైన యావరేజ్ తో 675 రన్స్ చేసి తన క్లాస్ పర్ఫార్మెన్స్ ను చూపించాడు. నంబర్ 4 ప్లేస్ లో సన్‌రైజర్స్ హైదరాబాద్ (హ=ఎ) స్టార్ బ్యాటర్ హెన్రిచ్ క్లాసెన్ ను సెలెక్ట్ చేశాడు. క్లాసెన్ ఈ సీజన్ లో 48 యావరేజ్ తో 624 రన్స్ చేశాడు. నంబర్ 5 లో ఆర్‌సీబీ కెప్టెన్ రజత్ పాటిదార్ ను ఎంచుకున్నాడు. పాటిదార్ 192.69 స్ట్రైక్ రేట్ తో 500 కి పైగా రన్స్ తో విధ్వంసం సృష్టించాడు. నంబర్ 6 ను ఎస్‌ఆర్‌హెచ్ ఆల్ రౌండర్ నితీష్ కుమార్ రెడ్డిని కేటాయించాడు. నితీష్ 14 మ్యాచుల్లో 300 రన్స్ తో పాటు 8 వికెట్లు తీసి టీమ్ కు మంచి బ్యాలెన్స్ ఇచ్చాడు.

# భారత్, న్యూజిలాండ్ సిరీస్ షెడ్యూల్ ప్రకటన

- కివీస్ గడ్డపై ఆరేళ్ల తర్వాత టీమ్ఇండియా టెస్టు సిరీస్
- రోహిత్, విరాట్‌కు కీలకం కానున్న న్యూజిలాండ్ పర్యటన
- న్యూజిలాండ్‌తో 12 మ్యాచ్‌లు ఆడనున్న భారత్
- ఐదు వన్డేలు, ఐదు టీ20లతో పాటు రెండు టెస్టులు
- అక్టోబర్ నుంచి డిసెంబర్ వరకూ జరగనున్న సిరీస్

టీమిండియా కోసం న్యూజిలాండ్ ఓ భారీ సిరీస్‌ను ప్లాన్ చేసింది. భారత్ - న్యూజిలాండ్ దేశాల మధ్య క్రీడా సంబంధాలు ప్రారంభమై 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కివీస్ ఈ టూర్ ప్లాన్ చేసింది. న్యూజిలాండ్ గడ్డపై 40 రోజుల పాటు క్రికెట్ అభిమానులకు ఓ పెద్ద పండగే అని చెప్పొచ్చు. ఐదు వన్డేలు, ఐదు టీ20లతో పాటు రెండు టెస్టులతో కలిపి మొత్తం 12 మ్యాచ్‌లు జరగనున్నాయి. భారత్ - న్యూజిలాండ్ మధ్య క్రీడా సంబంధాలు ప్రారంభమై వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా టీమిండియా కోసం కివీస్ ఓ మెగా టూర్ ప్లాన్ చేసింది. ఏకంగా 40 రోజుల పాటు క్రికెట్ ఫ్యాన్స్‌ను అలరించేలా టెస్టు, టీ 20, వన్డేలతో ఓ మెగా సిరీస్‌నే సిద్ధం చేసింది. అక్టోబర్ 22 నుంచి డిసెంబర్ 1వ తేదీ వరకు న్యూజిలాండ్‌లో భారత జట్టు పర్యటించనుంది. ఈ టూర్‌లో ఐదు టీ20లు, రెండు టెస్టులతో పాటు ఐదు వన్డేల సిరీస్ కూడా ఉండటం విశేషం. న్యూజిలాండ్ ఇప్పటి వరకు ఆతిథ్యం ఇచ్చిన అతిపెద్ద ద్వైపాక్షిక సిరీస్‌లో టీమిండియా పర్యటన ఒకటిగా నిలవనుంది. అలాగే ఒకే పర్యటనలో ఓ విదేశీ జట్టుతో న్యూజిలాండ్ ఆడనున్న అత్యధిక మ్యాచ్‌ల సిరీస్ కూడా ఇదే కావడం విశేషం. భారత్ - న్యూజిలాండ్ మధ్య క్రీడా సంబంధాలు ప్రారంభమై వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ సిరీస్ నిర్వహించనున్నారు. భారత్ - న్యూజిలాండ్ మధ్య ఈ సిరీస్ అక్టోబర్ 22 నుంచి ప్రారంభం కానుంది. క్రైస్ట్ చర్చ్ వేదికగా అక్టోబర్ 22న తొలి టీ20 మ్యాచ్‌తో ఈ సిరీస్ ప్రారంభమవుతుంది. ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ అనంతరం నవంబర్ 4 నుంచి ఆక్లాండ్‌లోని ఈడెన్ పార్క్ వేదికగా వన్డే సిరీస్ స్టార్ట్ అవుతుంది. ఆ తర్వాత నవంబర్ 19 నుంచి రెండు టెస్టు మ్యాచ్‌లు ఆడనున్నారు. నవంబర్ 19 నుంచి 23 వరకు వెల్లింగ్టన్‌లోని బేసిన్ రిజర్వ్‌లో తొలి టెస్టు, నవంబర్ 27 నుంచి డిసెంబర్ 1 వరకు క్రైస్ట్‌చర్చ్‌లోని హాగ్లీ ఓవల్‌లో రెండో టెస్టు నిర్వహిస్తారు. భారత్ చివరిసారిగా 2019 - 20 సీజన్‌లో టెస్టు సిరీస్ కోసం న్యూజిలాండ్‌కు వెళ్లింది. ఆ తర్వాత మళ్లీ న్యూజిలాండ్ రెండుసార్లు భారత్‌లో పర్యటించింది.



ముఖ్యంగా 2024-25లో 3- 0తో క్లీన్ స్వీప్ చేసింది. రోహిత్, కోహ్లి టెస్టు రిటైర్మెంట్‌కు బీజం పడింది కూడా ఈ సిరీస్ నుంచే! అయితే కివీస్ గడ్డపై ఆరేళ్ల తర్వాత టీమ్ఇండియా టెస్టు సిరీస్ ఆడనుంది. 2019లో న్యూజిలాండ్‌లో భారత్ చివరిసారిగా టెస్టు మ్యాచ్ ఆడింది. ఇక 2022 తర్వాత ఆ దేశంలో భారత్ ఆడుతున్న తొలి వైట్ బాల్ సిరీస్ కూడా ఇదే కావడం విశేషం. 2022 నవంబర్‌లో కివీస్‌లో టీమ్ఇండియా వన్డే సిరీస్ ఆడింది. ఆ తర్వాత మళ్లీ ఈ పర్యటనతోనే కివీస్ గడ్డపై టీమ్ఇండియా ఆడనుంది. మరోవైపు స్టార్లు రోహిత్, విరాట్‌కు తమ కెరీర్‌లో ఇదే ఆఖరి న్యూజిలాండ్ పర్యటన అయ్యే అవకాశం ఉంది. టీ20, టెస్టులకు గుడ్‌బై చెప్పేసిన ఈ స్టార్లు వన్డే ఫార్మాట్‌లోనే ఆడుతున్నారు. వచ్చే ఏడాది వన్డే వరల్డ్‌కప్‌లో ఆడడమే లక్ష్యంగా పెట్టుకున్న ఈ ఇద్దరికి తమతమ కెరీర్‌లో మరోసారి న్యూజిలాండ్‌లో ఆడే అవకాశం రాకపోవచ్చు!మరో మూడు రోజుల్లో టీమ్ఇండియా ఇంటర్నేషనల్ క్రికెట్‌లో మళ్లీ సందడి చేయనుంది. భారత్ పర్యటనకు అఫ్గానిస్థాన్ రానుంది. ఈ టూర్‌లో ఏకైక టెస్టు మ్యాచ్, మూడు వన్డేలు ఆడనుంది. జూన్ 06న టెస్టు ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్‌కు ముల్లాన్‌పూర్ వేదిక కానుంది. ఆ తర్వాత జూన్ 13న ధర్మశాల వేదికగా తొలి వన్డే జరగనుంది. జూన్ 17న రెండో, 20న మూడో వన్డేలో అఫ్గాన్- భారత్ ఢీ కొట్టనున్నాయి. న్యూజిలాండ్‌లో భారత పర్యటన పూర్తి షెడ్యూల్‌టీ20 సిరీస్‌మొదటి టీ20 - అక్టోబర్ 22, క్రైస్ట్ చర్చ్. రెండో టీ20 - అక్టోబర్ 24, క్రైస్ట్‌చర్చ్. మూడో టీ20 - అక్టోబర్ 27, వెల్లింగ్టన్. నాలుగో టీ20 - అక్టోబర్ 30, ఆక్లాండ్. ఐదో టీ20 - నవంబర్ 1, హామిల్టన్. వన్డే సిరీస్:మొదటి వన్డే - నవం బర్ 4, ఆక్లాండ్. రెండో వన్డే - నవంబర్ 7, వెల్లింగ్టన్. మూడో వన్డే - నవంబర్ 10, హామిల్టన్. నాలుగో వన్డే - నవంబర్ 13, మౌం ట్ మాంగనుయ్, ఐదో వన్డే - నవంబర్ 15, మౌంట్ మాం గనుయ్. టెస్టు సిరీస్:మొదటి టెస్టు - నవంబర్ 19-23, వెల్లిం గ్టన్. రెండో టెస్టు - నవంబర్ 27 - డిసెంబర్ 1, క్రైస్ట్ చర్చ్.

# రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ డ్యాన్స్ మాస్టర్ పండు



ప్రముఖ డ్యాన్స్ మాస్టర్ పండు (జి.షణ్ముఖ) రోడ్డు ప్రమాదానికి గురైన వార్త బుల్లితెర వర్గాల్లో తీవ్ర కలకలం రేపింది. విశాఖపట్నం జిల్లా ఆనందపురం వద్ద నిన్న అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో అతడి కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. తాజాగా అతడి ఆరోగ్య పరిస్థితిపై విశాఖలోని మెడికవర్ ఆసుపత్రి వైద్యులు మీడియాకు ఒక అధికారిక ప్రకటన విడుదల చేశారు.

ఈ ప్రమాదంలో పండు రెండు కాళ్లకు చాలా తీవ్రమైన గాయాలు అయ్యాయని వైద్యులు వెల్లడించారు. ప్రస్తుతం అతడికి ఆసుపత్రిలో అత్యవసర చికిత్స అందిస్తున్నామని, అన్ని రకాల వైద్య పరీక్షలు పూర్తి చేసిన అనంతరం అతడి కాళ్లకు శస్త్రచికిత్స చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఆపరేషన్ అనంతరం పండు కనీసం ఆరు నెలల పాటు పూర్తి విశ్రాంతి తీసుకుంటేనే మళ్లీ కోలుకుని, సాధారణ స్థితికి వచ్చే అవకాశం ఉందని వైద్యులు స్పష్టం చేశారు. మరోవైపు, ఈ ప్రమాదం ఎలా జరిగిందనే అంశంపై ఆనందపురం పోలీసులు ఆసుపత్రికి చేరుకుని కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించారు. పండు త్వరగా కోలుకోవాలని అతడి అభిమానులు, బుల్లితెర ప్రముఖులు ఆకాంక్షిస్తున్నారు

# రణ్‌వీర్ సింగ్ వివాదం.. వెనక్కి తగ్గిన ఫిల్మ్ ఫెడరేషన్



బాలీవుడ్ నటుడు రణ్‌వీర్ సింగ్‌కు, ఫెడరేషన్ ఆఫ్ వెస్ట్రన్ ఇండియా సినీ ఎంప్లాయిస్ (ఎఫ్‌డబ్ల్యూఐసీఈ)కు మధ్య నడుస్తున్న వివాదం కీలక మలుపు తిరిగింది. రణ్‌వీర్‌పై జారీ చేసిన సహాయ నిరాకరణ ఉత్తర్వులను ఉపసంహరించుకుంటున్నట్లు ఎఫ్‌డబ్ల్యూఐసీఈ నేడు అధికారికంగా ప్రకటించింది. సినీ అండ్ టీవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ (సీఐఎన్‌టీఏఏ), ఇండియన్ మోషన్ పిక్చర్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ (ఐఎంపీపీఏ) చేసిన విజ్ఞప్తి మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఫెడరేషన్ అధ్యక్షుడు బీఎన్ తివారీ తెలిపారు. ఈ ప్రకటనకు ఒకరోజు ముందే రణ్‌వీర్ సింగ్.. ఫెడరేషన్‌కు లీగల్ నోటీసు పంపడం గమనార్హం.

ముంబైలో జరిగిన మీడియా సమావేశంలో ఎఫ్‌డబ్ల్యూఐసీఈ చీఫ్ అడ్వైజర్ అశోక్ పండిట్ మాట్లాడుతూ.. రణ్‌వీర్ పంపిన లీగల్ నోటీసు తమకు అందిందని, దానికి తమ న్యాయ బృందం సమాధానం ఇస్తుందని స్పష్టం చేశారు. “ఈ వివాదానికి సామరస్యపూర్వక పరిష్కారం కనుగొనేందుకు రణ్‌వీర్‌ను చర్చలకు ఆహ్వానిస్తున్నాం. ఆయన స్టార్‌డమ్‌ను మేం గౌరవిస్తాం. ఎవరినీ నిషేధించే అధికారం మాకు లేదు. రణ్‌వీర్ నుంచి సానుకూల స్పందన వస్తుందని ఆశిస్తున్నాం“ అని ఆయన అన్నారు.

### వివాదం నేపథ్యమిదే!

ఫర్హాన్ అక్తర్ దర్శకత్వంలో తెరకెక్కాల్సిన ‘డాన్ 3‘ సినిమా నుంచి రణ్‌వీర్ సింగ్ చివరి నిమిషంలో తప్పుకోవడమే ఈ వివాదానికి అసలు కారణం. గత ఏడాది డిసెంబర్‌లో ‘ధురంధర్‘ సినిమా విడుదలైన తర్వాత ఆయన ఈ ప్రాజెక్ట్ నుంచి వైదొలిగారు. దీంతో మే 25న ఎఫ్‌డబ్ల్యూఐసీఈ ఆయనపై సహాయ నిరాకరణ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ చర్యను పలువురు సినీ ప్రముఖులు తప్పుబట్టారు.

ఈ నేపథ్యంలో ప్రొడ్యూసర్స్ గిల్డ్ ఆఫ్ ఇండియా కూడా తీవ్రంగా స్పందించింది. నటీనటులు, టెక్నీషియన్లు చివరి నిమిషంలో ప్రాజెక్టుల నుంచి తప్పుకుంటున్న ఘటనలు పెరుగుతున్నాయని, దీనివల్ల నిర్మాతలకు తీవ్ర ఆర్థిక నష్టం వాటిల్లుతోందని ఆందోళన వ్యక్తం చేసింది. ‘డాన్ 3‘తో ఎక్సెల్ ఎంటర్‌టైన్‌మెంట్, ‘దృశ్యం 3‘ నుంచి అక్షయ్ ఖన్నా వైదొలగడంతో పనోరమా స్టూడియోస్ నష్టపోయిన విషయాన్ని ప్రస్తావించింది. ఇలాంటి చర్యలు పరిశ్రమలో నమ్మకాన్ని, వృత్తి నైపుణ్యాన్ని దెబ్బతీస్తాయని హెచ్చరించింది.


మరోవైపు ఎఫ్‌డబ్ల్యూఐసీఈ చర్యను సవాలు చేస్తూ ప్రముఖ నిర్మాత, ఐఎంపీపీఏ మాజీ అధ్యక్షుడు టీపీ అగర్వాల్ కోర్టును ఆశ్రయించారు. ఏ వ్యక్తిని లేదా సంస్థను బహిష్కరించే అధికారం ఏ ట్రేడ్ బాడీకి లేదని ఆయన తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ పిటిషన్‌పై కూడా తమ న్యాయ బృందం స్పందిస్తుందని అశోక్ పండిట్ తెలిపారు. మొత్తంగా, సహాయ నిరాకరణ ఉత్తర్వులు వెనక్కి తీసుకున్నప్పటికీ, ఈ వివాదం చుట్టూ న్యాయపరమైన, పరిశ్రమపరమైన చర్చలు కొనసాగుతున్నాయి.

# ఇకపై ప్రేక్షకులను మోసం చేయలేం..

## వాళ్లు చాలా అప్‌డేట్ అయ్యారు: పూజా హెగ్డే



స్టార్ హీరోయిన్ పూజా హెగ్డే థియేట్రికల్ సినిమా ప్రస్తుత పరిస్థితిపై చేసిన కొన్ని ముక్కుసూటి వ్యాఖ్యలు ఇప్పుడు సినీ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పూజ మాట్లాడుతూ... ప్రస్తుత కాలంలో ప్రేక్షకులు ఎంతగానో అప్‌డేట్ అయ్యారని, సినిమా ఎంపికలో ఎంతో నిశితంగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. థియేటర్లలో సినిమా చూసేటప్పుడు అది నిజంగా ఎంటర్‌టైన్ చేస్తుందా లేదా అనేది మొదటి కొన్ని నిమిషాల్లోనే ప్రేక్షకులు జడ్జ్ చేయగలరని ఆమె అభిప్రాయపడ్డారు.“ఇకపై మనం నకిలీ ఎంటర్‌టైన్‌మెంట్‌తో ప్రేక్షకులను మోసం చేయలేం. థియేటర్లలో ఏ సినిమా చూడాలో ఎంచుకునే విషయంలో వారు చాలా జాగ్రత్తగా ఉంటున్నారు. ఒక సినిమా వారి హృదయానికి కనెక్ట్ అవుతుందా? లేదా? అనేది ప్రేక్షకులు చాలా త్వరగా గ్రహిస్తున్నారు“ అని పూజా హెగ్డే స్పష్టం చేశారు. కమర్షియల్ సినిమాల్లో నటించేటప్పుడు గ్లామర్, ఎమోషన్, కామెడీ, డ్యాన్స్, నటన.. ఇలా అన్నింటినీ ఒకేసారి పర్ఫెక్ట్‌గా డెలివరీ చేయడం నటీనటులకు ఒక పెద్ద సవాల్ అని ఆమె పేర్కొన్నారు. దీనికి తోడు ఓటీటీ, రీల్స్ వంటి షార్ట్-ఫార్మ్ కంటెంట్ నుండి వస్తున్న గట్టి పోటీ కారణంగా థియేట్రికల్ రిలీజ్ అనేది మేకర్స్‌కు ఒక నిజమైన పరీక్షగా మారిందని ఆమె విశ్లేషించారు.అయితే ఈ సవాళ్లు ఎన్ని ఉన్నప్పటికీ, బిగ్ స్క్రీన్ ఎక్స్‌పీరియన్స్‌పై పూజ పూర్తి ఆశాభావం వ్యక్తం చేశారు. థియేటర్లలో అందరితో కలిసి నవ్వుతూ, చప్పట్లు కొడుతూ, డ్యాన్స్ చేస్తూ సినిమా చూడటంలో ఉండే ఆనందమే వేరని.. ఆ సామూహిక అనుభూతిని ఓటీటీలో ఒంటరిగా చూస్తూ ఎప్పటికీ పొందలేమని ఆమె చెప్పుకొచ్చారు. ప్రస్తుతం తెలుగు, తమిళం, హిందీ పరిశ్రమల్లో వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్న పూజా హెగ్డే.. త్వరలోనే ‘హై జవానీ తో ఇష్క్ హోనా హై‘ అనే చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు.




## ‘పెద్ది‘ కోసం పవన్ స్పెషల్ వీడియో!

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, దర్శకుడు బుచ్చిబాబు సాన తెరకెక్కించిన ‘పెద్ది‘ సినిమాపై అంచనాలు పెరుగుతున్న వేళ.. జనసేన అధినేత, చెర్రీ బాబాయ్ పవన్ కల్యాణ్ ఆ చిత్రానికి తన మద్దతు తెలిపారు. ‘పెద్ది‘ టీమ్‌కు శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన విడుదల చేసిన ఓ ప్రత్యేక వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో అభిమానుల్లో ఉత్సాహాన్ని నింపుతోంది.పవన్ కల్యాణ్ క్రియేటివ్ వర్క్స్ ‘ఎక్స్‘ ఖాతా ద్వారా విడుదలైన ఈ వీడియోలో రామ్ చరణ్ సినీ ప్రయాణంలోని పలు ముఖ్యమైన సన్నివేశాలను పొందుపరిచారు. రామ్ చరణ్ అనే పేరులోనే శ్రీరామభక్తుడైన హనుమంతుడి లక్షణాలు ఉన్నాయని, ఆయన భక్తి, శక్తి, సమర్పణ భావాలకు ప్రతీక అని పేర్కొన్నారు. ఈ పోలిక అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటోంది.భారీ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాగా రూపొందుతున్న ‘పెద్ది‘ చిత్రం రేపు ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొని ఉండగా, పవన్ స్వయంగా వీడియో విడుదల చేయడం ఆ అంచనాలను మరింత పెంచింది. ‘పెద్ది‘ సినిమా మార్గంలో ఎలాంటి అడ్డంకులు ఎదురవకుండా ఆంజనేయస్వామి ఆశీస్సులు ఉండాలని, ఈ చిత్రం ఘన విజయం సాధించి ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులను అలరించాలని పవన్ కల్యాణ్ తన వీడియోలో ఆకాంక్షించారు. ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

# ‘స్పిరిట్‘ సెట్స్ నుంచి ప్రభాస్ ఫొటో షేర్ చేసిన స్టైలిస్ట్..

## ఇంటర్నెట్‌లో రచ్చ!

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న తాజా చిత్రం ‘స్పిరిట్‘ సెట్స్ నుంచి ఆయన కొత్త లుక్‌కు సంబంధించిన ఓ ఫొటో ఇంటర్నెట్‌లో వైరల్ అవుతోంది. సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాపై అంచనాలు భారీగా ఉండగా, ఈ ఫొటో వాటిని మరింత పెంచింది.వివరాల్లోకి వెళితే, ‘స్పిరిట్‘ చిత్ర బృందంలోని హెయిర్‌స్టైలిస్ట్ ఒకరు తన ఇన్‌స్టాగ్రామ్‌లో ప్రభాస్ ఫొటోను షేర్ చేశారు. ఇందులో ప్రభాస్ ఎంతో స్టైలిష్‌గా బ్లాక్ డ్రెస్‌లో కనిపించారు. అయితే, పోస్ట్ చేసిన కొద్దిసేపటికే ఆ ఫొటోను డిలీట్ చేశారు. కానీ అప్పటికే ఆ ఫొటో స్క్రీన్‌షాట్లు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

నిజానికి ఈ ఫొటో మే 26న తీసిందని తెలిసినప్పటికీ, ప్రస్తుతం ట్రెండింగ్‌లో ఉంది. ఈ కొత్త లుక్‌పై ఫ్యాన్స్ నుంచి భారీ స్పందన వస్తోంది. తమ హీరోను కొత్త అవతార్‌లో చూసి మురిసిపోతూ, వెంటనే సినిమా నుంచి అధికారిక ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నారు.ప్రస్తుతం ‘స్పిరిట్‘ సినిమా షూటింగ్ హైదరాబాద్‌లోని విమల్ థియేటర్, బాలానగర్, హైటెక్ సిటీ వంటి ప్రాంతాల్లో శరవేగంగా జరుగుతోంది. ఈ యాక్షన్ డ్రామాలో ప్రభాస్ సరసన తృప్తి డిమ్రి హీరోయిన్‌గా నటిస్తుండగా, వివేక్ ఒబెరాయ్ ప్రధాన విలన్‌గా కనిపించనున్నారు. టి-సిరీస్, భద్రకాళి పిక్చర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని 2027 మార్చి 5న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.




# ఇరుముడి తాజా గ్లింప్స్ విడుదల




మాస్ మహారాజా రవితేజ, డైరెక్టర్ శివ నిర్వాణ కాంబినేషన్‌లో మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న చిత్రం ’ఇరుముడి’. ఈ సినిమాకు సంబంధించిన ఫస్ట్ గ్లింప్స్ వీడియో ’ది హార్ట్ ఆఫ్ ఇరుముడి’ని చిత్రబృందం తాజాగా విడుదల చేసింది. ఈ గ్లింప్స్ చూస్తుంటే.. తండ్రీకూతుళ్ల మధ్య ఉండే బలమైన ఎమోషనల్ బాండింగ్ చుట్టూ కథ ఉండబోతున్నట్లు తెలుస్తుంది. తాగుడికి బానిసైన తండ్రి ఆ వ్యసనానికి దూరమవ్వడం కోసం అయ్యప్ప మాలా వేసిన అనంతరం జరిగిన సంఘటనలు ఏంటి అనేది ఈ సినిమా కథ. అయ్యప్ప స్వామి భక్తి, అయ్యప్ప మాల నేపథ్యంతో పాటు హై-వోల్టేజ్ యాక్షన్ సీక్వెన్స్‌లు, ఆధ్యాత్మికత, ఫ్యామిలీ ఎమోషన్స్ సమానంగా ఉండేలా రవితేజను ఒక సరికొత్త రిఫ్రెషింగ్ అవతార్‌లో చూపించబోతున్నాడు శివ నిర్వాణ. ఈ చిత్రంలో ప్రియా భవానీ శంకర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, రవితేజ కుమార్తెగా బేబీ నక్షత్ర, ఇతర కీలక పాత్రల్లో సాయికుమార్, అజయ్ ఘోష్, రమేష్ ఇందిరా, స్వాసిక నటిస్తున్నారు. జి.వి. ప్రకాష్ కుమార్ అద్భుతమైన సంగీతాన్ని అందిస్తున్న ఈ చిత్రానికి విష్ణు శర్మ సినిమాటోగ్రాఫర్‌గా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం చివరి దశ షూటింగ్‌తో పాటు పోస్ట్ ప్రొడక్షన్ పనులను కూడా వేగంగా జరుపుకుంటున్న ఈ చిత్రాన్ని జులై లేదా ఆగస్టు 2026లో భారీ స్థాయిలో విడుదల చేయడానికి చిత్రబృందం ప్లాన్ చేస్తోంది.

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com